ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 280, పేజీలు : 16 వెల : 6.50

విద్యుత్‌షాక్‌తో ఏనుగు మృతి 3లో

50 వేల మందికి నాలుగే టాయిలెట్లు
గాజాలో దీనస్థితి 5లో

# ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

## ● ఆహారశుద్ధి రంగంలో ప్రత్యేక కృషి ● జిల్లాకు ఓ ఆహార కేంద్రం ● మిల్లెట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారశుద్ధి రంగంలో మేక్‌ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కన్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలసాగులో రైతులకుఅన్నివిధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఉద్యాన పంటల ఉత్పత్తులకు పెట్టుబడికి తగిన గిట్టుబాటు ధరను కల్పిస్తామన్నారు. ప్రత్యామ్నయ పంటల సాగులో భాగంగా ఉద్యాన పంటలు,చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యాన రైతు ఆయా తరుణాల్లో సైతం ఆర్థికంగా పరిపుష్టంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆహారశుద్ధి రంగంలో తమ ప్రభుత్వం ఇప్పటికే పలు అడుగులు ముందుకు వేసిందని, పెద్దపెద్ద సంస్థలు ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. ఈ రంగంలోను రూ.వందల కోట్లుపెట్టుబడులు వస్తున్నాయన్నారు.

జిల్లాకో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను టార్గెట్‌గా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారు.మొత్తం 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి రావాల్సి వుందన్నారు. చిరుధాన్యాల విషయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. మిల్లెట్ బోర్డు ఏర్పాటు దిశలో చర్యలు ముందుకు సాగుతున్నాయన్నారు. రైతులను ఉద్యానపంటల సాగుదసలో ప్రోత్సహించేందుకు అన్నిరకాలుగా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని అత్యంత కీలక ఆర్థికవనరుగా గుర్తించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. వ్యవసాయరంగంలో కౌలు,చిన్న,సన్నకారు రైతాంగానికి భాగస్వామ్యాన్ని అందిస్తున్నామన్నారు.వారికి రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామన్నారు.అన్ని రకాల రాయితీలను వారి అందిస్తోన్నట్లు వివరించారు. ఆహారశుద్ధి రంగంలో కొత్త విధానం అమలు ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టామన్నారు.

రైతు ఆధారిత విధానంగానే దీనికి ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు సిఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యానపంట సాగు, వాణిజ్యపంటల సాగును మార్కెట్ స్థితి గతులకు అనుగుణంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు వీలుగా నూతన ఆహారశుద్ధి విధానం అమల్లోకి వచ్చినందున రైతు భరోసా కేంద్రాలు ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలుగా మారనున్నట్లు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి, ఆహార న్యాణ్యతా పరీక్షకేంద్రాలు, విత్తన నిర్వాహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ప్రాసెసింగ్ రంగంలో మామిడి, అరటితో, చీనీ, బత్తాయిలతో పాటుగా టమోటోను ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన రంగంలో అన్ని ఉత్పత్తులను ప్రాసెసింగ్ రంగంలోకి తీసుకుని రావడం వలన ≫2

## 'నాట్ బిఫోర్ మి' విచారణ నుంచి తప్పుకొన్న జడ్జి
### ఎంపి రఘురామ పిటిషన్

**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణులు చేస్తూ వైకాంగ్రెస్ పార్టీ రెబెల్ ఎంపి కనుమూరి రామకృష్ణంరాజు దాఖలు చేసిన ప్రజావ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సిఎం జగన్.ఆయన బంధుగణం, వివిధ కంపెనీలకు రూ.కోట్లులో అనుచిత లబ్ధి చేకూరులా వైకాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, రూపొందించిన పాలసీలపై సిబిఐ దర్యాప్తు కోరుతూ రఘురామ పిల్ వేసారు.

దీనిపై " నాట్ బీఫోర్‌మీ" అంటూ విచారణ నుంచి జస్టిస్ రఘునందనరావు తప్పుకున్నారు.ఈ పరిస్థితుల నడుమ రఘురామ పిల్ విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించారు. నర్సాపురం నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా లోక్‌సభ సభ్యునిగా గెలిచిన రఘురామ కృష్ణరాజు మూడేళ్లకుపైగా తన పార్టీపై ధ్వజమెత్తున్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పలు పిటిషన్లు వేసారు. తాజాగా ఆయన ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలుచేస్తూ పిటిషన్‌ను వేసారు.ఈ ≫2



బుధవారం 96వ పడిలోకి ప్రవేశించిన బిజెపి అగ్రనేత అద్వానీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

## అద్వానీకి 96 వసంతాలు

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ అగ్ర నేత, మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వాని (ఎల్‌కే అద్వాని) 96 వ సంవత్సరంలో అడుగుపెట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌నాథ్‌సింగ్ ఢిల్లీలోని అద్వానీ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పలువురు కేంద్రమంత్రులు, పార్టీ సీనియర్‌నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు చెప్పి ఆశీస్సులు అందుకున్నారు. 1927 నవంబరు 8న ఆయన జన్మించారు. బిజేపి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. 2 లోక్‌సభస్థానాలున్న బిజేపిని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడంలో అద్వానీదే కీలక పాత్రగా చెప్పవచ్చు.

## ఐఆర్‌ఆర్ కేసుపై ఎసిబి కోర్టులో విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాల చేసారన్న అభియోగాలపై చంద్రబాబుపై నమోదైన కేసులో విజయవాడ ఎసిబి కోర్టులో బుధవారం విచారణ జరిగింది.ఈ విచారణను ఈ నెల 29వ తేదికి వాయిదావేసింది.ఐఆర్‌ఆర్ కేసులో మాజీ మంత్రి పి,నారాయణ అక్రమాలకు పాల్పడ్డారని నేటి విచారణ సందర్భంగా సిఐడి పిటిషన్ వేసింది. ఐఆర్‌ఆర్ కేసు విచారణను ఎసిబి కోర్టు వాయిదా వేసింది.ఇక చంద్రబాబు స్కిల్ స్కామ్‌పై క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే సుప్రీం కోర్టు తీర్పు రిజర్వు చేసింది.ఈ తీర్పు నేడు వెలువడుతుందని చంద్రబాబు న్యాయవాదులు భావించారు. అయితే తీర్పు వెలువడ లేదు. మరో పక్క ఈ నెల 9న చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ విచారణ జరుగుతుంది. సుప్రీం కోర్టు చంద్రబాబు కేసుల విషయంలో వెలువరించే నిర్ణయాన్ని అనుసరించి కొన్నికేసుల్లో పిటి వారెంట్లుపై ఎసిబి కోర్టు విచారించే అవకాశం ఉంది.

## ఆస్తుల కేసులో సిఎం జగన్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు
### హరిరామజోగయ్య పిల్ విచారణ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** ఆస్తుల కేసులో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి.. తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలు వాయిదావేసింది. 2024లో ఎపి శాసనసభ ఎన్నికలు జరిగేలోగా జగన్‌పై నమోదైన కేసులను తేల్చాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ మాజీ ఎంపి, కాపు సంక్షేమ సంఘం నేత హరిరామ జోగయ్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రావణ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. పిటి షనర్ తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం ప్రజాప్రయోజన వ్యాజ్యంగా విచారించేందుకు అంగీకరించింది. పిల్‌గా నమోదు చేసి నంబరింగ్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. జగన్‌తో పాటు సిబిఐని కూడా ప్రతివాదిగా చేర్చాలని ధర్మాసనం నోటీసులు జారీ ≫2

కోటంకలో పరువు హత్య 2లో

## వారికి సామాజిక న్యాయం తెలుసా?



### బస్సు యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్నదొర
### వైఎస్సార్సీ, టిడిపి పాలనల మధ్యగల తేడాను ప్రజలు గమనించాలి : మంత్రి

**మెంటాడ (విజయనగరం జిల్లా), నవంబరు 8, ప్రభాతవార్త:** సామాజిక స్పృహ. సామాజిక న్యాయం అంటే ఏంటో టిడిపి నాయకులకి, జనసేన నాయకులకి తెలియదని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర విమర్శించారు. ఈ కారణంగానే టిడిపి నాయకులు, జనసేన నాయకులు వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర గురించి అవహేళనగా మాట్లాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. అంతకు ముందు మెంటాడ మండలం పోరాం గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాజన్నదొర మాట్లాడుతూ టిడిపి పాలనకు, వైఎస్సార్సీ పాలనకు మధ్య ఉన్న తేడాని గమనించాలని ప్రజలకు సూచించారు. అంబేడ్కర్, జ్యోతిబా పూలే, జగ్జీవన్ రామ్, అల్లూరి సీతా రామరాజు, కొమురం భీం గురించి టిడిపి నాయకులు, జనసేన నాయకులకు తెలియదని ఆక్షేపించారు. వీళ్లందరి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా సిఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోని భగవద్గీత, బైబిల్,ఖురాన్ లాగా భావించబట్టే జగన్ హామీలన్నింటినీ నెరవేరుస్తున్నారని రాజన్నదొర స్పష్టం చేశారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఒక్క హామీని కూడా టిడిపి నెరవేర్చలేదని అపహాస్యం చేశారు. గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలకే దిక్కులేదంటే తగుదునమ్మా అంటూ ఇప్పుడు మళ్లీ టిడిపి కొత్త హామీలతో జనంలోకి వస్తోందని ఎద్దేవా చేశారు.

వైఎస్సార్సీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర విజయవంతంగా కొనసాగుతోందన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు చేపట్టిన ఈ యాత్రకి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ఉత్తరాంధ్రా ప్రాంతానికి చెందిన వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చెయ్యాలనేదే సిఎం జగన్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఒక గిరిజనుడికి ఉప ముఖ్యమంత్రి పదవి లభించిందని, వెనుకబడిన వర్గాలకు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులయ్యారని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఉదహరించారు. విశాఖలో రాజధాని ఏర్పాటు, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ≫2

## ● ఇసుక కేసు
### చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ
# 22కు వాయిదా



**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత ఇసుక విధానం ముసుగులో అవినీతికిపాల్పడ్డారని, రాష్ట్ర ఖజానాకకు భారీగా నష్టం తెచ్చారంటూ సిఐడి విపక్షనేత నమోదు చేసిన కేసులో చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఈ నెల 22వ తేదికి వాయిదా వేసారు. ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సిఐడిని ఆదేశించింది.రాజకీయ కార్యకలాపాలకు తనను దూరంగా ఉంచాలని, న్యాయ విచారణ ప్రక్రియలో మునిగిపోయేలా చేయాలని, ఇతరత్రా తనను మానసికంగా వేధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో ఆరోపించారు.తనను ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ ఉద్దేశమని చంద్రబాబు తన పిటిషన్‌లో కోర్డుకకు వివరించారు. వైకాంగ్రెస్‌పార్టీ పాలనలో ఇసుక అక్రమాలు,అవినీతిపై తాను,ఇతర ప్రతిపక్షాలు కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామన్నారు. తమ నోళ్ల మూయించాలనే తమపై కేసు పెట్టారని తెలిపారు.ప్రభుత్వం ప్రతీకారానికి పాల్పడుతుందన్నారు.ఈ అంశాన్ని విచారిస్తామని, సిఐడి కౌంటరు దాఖలుచేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే చంద్రబాబుకు అనారోగ్య కారాణాలతో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్‌లభించింది. నిన్న హైదారాబాద్‌లో ఆయనకు కంటి శస్త్ర చికిత్స జరిగింది.

**ఫైబర్‌నెట్ స్కామ్ కేసు సుప్రీంకోర్టులో విచారణ**

సిఐడి చంద్రబాబును నిందితునిగాపేర్కొంటూ కేసు నమోదు చేసింది..ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు తన లాయర్ల ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈకేసు విచారణను గతంలో సుప్రీంకోర్టు ఈ నెల 9కి వాయిదా వేసింది. గురువారం ఈ కేసు విచారణ జరుగాల్సి వుంది.ఈ కేసు కన్నా ముందు చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో సహా వివిధ కేసుల్లో తనను అక్రమంగా చేర్చారంటూ సుప్రీం కోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయస్థానం తీర్పును ప్రకటించే అవకాశం ఉంది.

## 'దిశ' యాప్ పేరుతో ఏదో దందా?
### పురుషుల మొబైల్స్‌లోకి ఎలా వెళ్తోంది?
### టిడిపి కార్యకర్తలపై 60 వేల తప్పుడు కేసులు
### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనాసుర పాలనలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆవేదన వ్యక్తం చేవారు.. తెచ్చిన దిశా చట్టానికి దిక్కూమొక్కూ లేదన్నారు. మహిళల భద్రత అంటూ సర్కారు తెచ్చిన దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోందని పేర్కొన్నారు మహిళలు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన దిశ యాప్ పురుషుల మొబైల్‌లో బలవంతంగా డౌన్‌లోడ్ చేయించటం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఇదే విషయాన్ని ప్రశ్నించిన అనకాపల్లి జిల్లా రేగుపాలెంకు చెందిన సైనికుడు సయ్యద్ ఆలీముల్లాపై పోలీసులు గూండాల్లా దాడి చేయటం దారుణమని పేర్కొన్నారు. దేశభద్రత కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టే సైనికుడు, ఎపికి వస్తే ఆయన ప్రాణాలకు రక్షణలేని దుస్థితి నెలకొందని లోకేష్ వ్యాఖ్యానించారు.

**సైకో కళ్లల్లో ఆనందం కోసమే తప్పుడు కేసులు:**

తప్పుడు కేసులు బనాయించటంలో కొంతమంది పోలీసులు గిన్నిస్‌బుక్‌లో స్థానం కోసం పోటీ పడుతున్నట్టుగా కన్పిస్తోందని లోకేష్‌పేర్కొన్నారు. రొంపిచర్లకుచెందిన నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డిని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల కేసు విచారణకంటూ తీసుకెళ్లి అక్రమ మద్యం కేసులో ఇరికించారని ఆరోపించారు.

గత నాలుగున్నరేళ్లుగా టిడిపి కార్యకర్తలు, నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా 60వేల తప్పుడు కేసులు బనాయించారని దుయ్యబట్టారు. సైకో సిఎం కళ్లల్లో ఆనందం కోసం న్యాయదేవత కళ్లకు గంతలుకట్టి టిడిపి కేడర్‌ను ఇబ్బందుల పాల్జేస్తున్న కొంతమంది పోలీసులు త్వరలో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.

## బస్సు దుర్ఘటన కేసు
# డ్రైవర్, డిపోమేనేజర్ సస్పెన్షన్
### మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వోద్యోగాలివ్వడానికి హామీ



**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ఇటీవల జరిగిన ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించనున్నారు. ప్రభుత్వం ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయించింది. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను అందిస్తున్నారు. సిఎం ఆదేశాలకు అనుగుణంగానే మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ వెన్నెల శ్రీను ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపారు. ప్రమాద ఘటనలో మృతురాలు మోతాని కుమారి కుమారుడు కిశోర్‌బాబుకు అతని అర్హతలను అనుసరించి క్లాస్-4 ఉద్యోమివ్వాలని ప్రతిపాదించారు.చనిపోయిన మరో చిన్నారి చెర్రీ తండ్రి ఎలిషాను ప్రభుత్వ డ్రైవర్‌గా మార్చాలని తహసీల్దార్ ప్రతిపాదన చేసారు.


ఎలిషా ప్రస్తుతం రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వర రావువద్ద ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆర్టీసీలోనే అవుట్ సోర్సింగ్ ≫2

## నేటినుంచి 'వై ఆంధ్రా నీడ్స్ జగన్' కార్యక్రమం
### గణనీయంగా పెరిగిన తలసరి ఆదాయం: సజ్జల

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.ఈ విషయంలో గత ప్రభుత్వ హయంలో 17వ స్థానంలో ఉంటే, సిఎం జగన్ పాలనలో 9వ స్థానంలో ఉన్నామన్నారు.కరోనా కారణంగా రెండేళ్లు ఆర్థిక సంక్షోభం ఏర్పడినా లక్ష్యాలకు అనుగుణంగా పని చేసామన్నారు.ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ఆపలేదన్నారు.ఏపీలో ఈ నెల 9 నుంచి "వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం ప్రారంభమవుతుంది. సిఎం జగన్ పాలనలో జరిగిన సంక్షేమం.అభివృద్ధిని ప్రజలకు ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ యంత్రాంగం ప్రజల ముందు ఉంచుతుంది.సచివాలయాల ద్వారా జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుపెడతారు.ఇది కదా అభివృద్ధి అంటే అని అధికార యంత్రాంగం ప్రజలకు నేరుగా వివరిస్తుంది.ఈ సందర్భంగా బుధ వారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగున్నర ≫2

09-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 7:03 AM Page 1





బుధవారం డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌లో ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్‌సింగ్, సిఎం పుష్కర్ సింగ్‌తో రాష్ట్రపతి ముర్ము

## ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

≫ రైతు సాగుపై మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు. దీనితో పాటు ఆర్థికంగా పరిపుష్టం కాగలమనే నమ్మకం, గ్యారెంటీని కలుగుతుందన్నారు. రైతుకు ఆ దిశలో భరోసాను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.వ్యవసాయరంగాన్ని మనం ప్రధాన ఆర్థికవనరుగా భావిస్తున్న దశలో రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు, ఇతరంశాల పైన ఆయన అధికారులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.ఆయా పథకాలను అమలు చేసే క్రమంలో అనుసరించాల్సిన విధానాలపై పలు మార్గదర్శకాలు, సూచనలు చేసారు.రైతులకు అవసరమై పనిముట్లను రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు.రైతుల అవసరాలకు అనుగుణంగా ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. తమ ప్రభుత్వం ఆహారశుద్దిరంగంలో తీసుకుని వస్తున్న విధానాల వలన టమోటా సహా ఆయా పండ్లతోటలకు నష్టాలు లేని పరిస్దితులు ఏర్పడనున్నాయన్నారు.

రైతులు మార్కెట్ అటుపోటులను తట్టుకునే దిశలో చర్యలు చేపట్టామన్నారు.ఇందుకు సంబంధించి తాము అమలులోకి తెచ్చిన పాలసీకి మంచి స్పందన లభిస్తుందన్నారు. చిరుధాన్యాలకు మార్కెటింగ్‌ను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్ద ద్వారా చిరుధాన్యాలను అందించే దిశలో చర్యలు తీసుకున్నామన్నారు.



ఆగ్రాలోని తాజ్‌మహల్ వద్ద యమున ఒడ్డున పేరుకుపోయిన చెత్తా చెదారం. అదే వాయు కాలుష్యానికి కారణం

# రాష్ట్రంలో ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతరు

**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలను కలెక్టర్లు, కిందిస్థాయి అధికారులు ఖాతరుచేయటం లేదని, ప్రతిపక్షాలు, ప్రజల విజ్ఞప్తులను కూడ బుట్టదాఖలు చేస్తున్నారని టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతోపాటుపార్టీ శ్రేణులు బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికార పార్టీ అండతో తప్పులు చేస్తున్న క్రిందిస్థాయి ప్రభుత్వ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. చాలా చోట్ల జిల్లా కలెక్టర్లు, ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలను అమలు చేయటం లేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ఆదేశాలు ఇచ్చారు. ఎన్ని అమలయ్యాయి.. తప్పుచేసిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై దృష్టిపెట్టి కఠినంగా వ్యవహరించాలని రాష్ట్రఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ఈబృందంలో టిడిపి నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎ షరీఫ్, వర్ల రామయ్య, పరుచూరి అశోక్‌బాబు, పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.. ప్రజలు వైఎస్సార్సీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పసిగట్టిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఓటర్ల జాబితాలో అవకతవకలకు తెరలేపిందని, దొంగ ఓట్లుసృష్టించటం, అర్హుల ఓట్లు తొలగించటం అనే తంతుని నిరంతరం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా దొంగఓట్ల కోసమే జగన్‌రెడినడ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు కన్పిస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ఉపాధ్యాయులు, కొందరు ప్రభుత్వాధికారులు ఎన్నికల వ్యవస్థలో కీలకంగా పనిచేసేవారన్నారు. కానీ జగన్‌రెడ్డి ఒక దుర్బుద్ధితో వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ఆ వ్యవస్థలు ఎన్నికల ప్రక్రియలో వేలు పెట్టటం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం రివాజుగా మారిందన్నారు. ఈ మాట ఏం అనటం లేదని, అన్ని పార్టీలు, ప్రజలే అంటున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మీడియాలో వచ్చే కథనాలు కూడ ప్రజల అభిప్రాయాన్ని ధృవీకరిస్తున్నాయని తెలిపారు.

**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చెట్టుకి ఓటుహక్కు కల్పించారు:**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఒక చెట్టుని ఓటర్ల జాబితాలో ఓటు హక్కు ఉన్న వ్యక్తిగా ఈ ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. ఒక్కో వ్యక్తికి మూడు, నాలుగుచోట్ల దొంగఓట్లు కల్పించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సాధారణ వ్యక్తులకు కాదు, ఏకంగా ప్రభుత్వ పెద్దలు, మంత్రులుగా ఉన్నవారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు. అనిల్‌కుమార్ ఎవరో ఈ ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా? అనిప్రశ్నించారు. ఇలాంటి అనైతిక పద్ధతుల్లో మరీ ముఖ్యంగా కేవలం దొంగ ఓట్లతోనే వచ్చేఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## ప్రజల విజ్ఞప్తులు బుట్టదాఖలు

### దొంగ ఓట్లు, అర్హుల పేర్లు తొలగింపుపైనే ప్రభుత్వం దృష్టి

### ఎన్నికల కమిషన్‌ను కలసిన అనంతరం మీడియాతో అచ్చెన్నాయుడు

**ప్రతిపక్షాల విజ్ఞప్తులు, ఎన్నికల సంఘం ఆదేశాలను జిల్లా కలెక్టర్లు, అధికారులు బుట్టదాఖలు:**

ఎప్పటికపుడు ఎన్నికల ప్రక్రియలోజరిగే తప్పులు, ఓటర్ల జాబితాకు సంబంధించిన తప్పుల్ని స్థానికంగా ఉండే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్తున్నామని, వారు స్పందించకపోతే ఎపుడూ వీలైతే అపుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలుస్తున్నామని తెలిపారు. కానీ పైస్థాయి నుంచి వచ్చే ఆదేశాలను జిల్లా కలెక్టర్లు బుట్టదాఖలు చేస్తున్నారని తెలిపారు. దొంగ ఓట్లు, అర్హులైన ఓట్లు తీసేసిన దానికి సంబంధించి ఆధారాలతోసహా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తున్నా వారుస్పందించటం లేదన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో**

ఓట్ల సమస్యలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే.వాటిని పరిష్కరించకుండా మరలా కొత్త ఫామ్6, ఫామ్7, ఫామ్ 8 ఇతర ఇవరాలు అడగటం సరికాదన్నారు. కొత్త ఓటర్ల చేర్పులు, చనిపోయినవారి ఓట్లు తొలగించటం అదేవిధంగా ఓటర్ల జాబితాను సరి చేయటం అనేది ఎన్నికల ప్రక్రియలో చాలా కీలకమని అన్నారు.. గతంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ చేసినపుడు పైన చెప్పిన మూడు



అంశాలకు సంబంధించి అధికారులు, బిఎల్వోలు ఓటర్ల నుంచి సమాచారం సేకరించేవారన్నారు. కానీ గత నెలలో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన డ్రాఫ్ట్‌ఓటర్ లిస్ట్ చూశాక ఆ సమాచారంపై క్షేత్ర స్థాయి సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోలేదని అర్థమైందన్నారు.. ఫామ్6,ఫామ్7,ఫామ్8 వివరాలు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో కన్పిస్తున్నాయి గానీ, ఓటర్ల జాబితా సవరణలో వాటికి సంబంధించిన మార్పులు,చేర్పులు కన్పించటం లేదన్నారు.. 2లక్షల 9వేల ఫామ్6 దరఖాస్తు చేస్తే, ఆ వివరాలు ఎన్నికల కమిషనప్ వెబ్‌సైట్‌లో నమోదయ్యాయని అన్నారు.కానీ క్షేత్రస్థాయిలో వాటికి సంబంధించిన ఓటర్ల చేర్పుల ప్రక్రియ జరగలేదన్నారు. అలాగే ఫామ్ 7 దరఖాస్తులు 5.58 లక్షలు ఇచ్చామని, ఓటర్ల జాబితాలో సవరణలుసూచిస్తే, ఫామ్ 8 దరఖాస్తులు 7.18 లక్షల వరకు ఎన్నికల కమిషన్‌కు అందించామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 214123
2nd Prize Rs.7000/- 89539
3rd Prize Rs.3500/-
08468 18397 39857 43346 46344
55185 65550 76102 85834 93130
4th Prize Rs.200/-
0207 0592 2000 2275 4361 4372 5342
6121 8330 9315
5th Prize Rs.100/-
0273 0510 2860 5576 5691 6023 7705
7992 9036 9609
6th Prize Rs.50/-
0052 1311 3011 4775 6055 7341 8571
0090 1447 3042 4920 6186 7589 8624
0093 1570 3324 5035 6382 7609 8689
0185 1662 3395 5051 6662 7642 8868
0199 1714 3541 5296 6690 7724 8946
0530 1716 3748 5363 6749 7733 9127
0556 1976 3967 5379 6752 7746 9456
0682 2041 4050 5488 6766 7767 9470
0685 2109 4114 5519 6831 7847 9737
0722 2144 4145 5528 6880 7850 9797
0790 2145 4149 5800 7148 7938
0844 2287 4170 5809 7209 7946
1127 2380 4485 5900 7248 8009
1159 2406 4592 5928 7275 8235
1212 2641 4683 5990 7312 8461

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 126709
2nd Prize Rs.7000/- 35733
3rd Prize Rs.3500/-
02652 06692 10367 21197 41215
44352 50696 56958 58768 63530
4th Prize Rs.200/-
1185 1423 2347 3036 3460 4331 5342
5486 9234 9458
5th Prize Rs.100/-
3216 3367 4756 5206 5650 6496 7135
8714 9556 9805
6th Prize Rs.50/-
0038 1206 2648 4874 6762 7744 8991
0200 1459 2826 4955 6821 7820 9119
0273 1547 2947 5215 6837 8006 9171
0308 1671 2997 5251 6948 8021 9518
0314 1690 3106 5280 7067 8027 9536
0685 1792 3189 5382 7108 8044 9645
0743 1913 3439 5402 7334 8147 9769
0808 1975 3913 5424 7403 8333 9784
0894 2091 4041 5646 7457 8378 9915
0921 2158 4089 5709 7600 8408 9992
0923 2205 4376 5776 7603 8510
0947 2217 4404 5867 7605 8633
1109 2228 4463 6216 7622 8696
1125 2484 4510 6491 7680 8801
1129 2613 4710 6536 7730 8837

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 325978
2nd Prize Rs.7000/- 56528
3rd Prize Rs.3500/-
00948 01462 06504 23251 29970
31317 41508 59685 86221 87795
4th Prize Rs.200/-
1925 2641 4485 5171 5265 5648 8411
8766 8824 9276
5th Prize Rs.100/-
1618 1945 2502 5103 6853 7600 8565
8951 9231 9941
6th Prize Rs.50/-
0006 1735 3183 4909 6365 7877 8888
0012 1752 3394 5121 6402 7887 8972
0076 1787 3405 5153 6522 7929 8993
0119 1821 3457 5175 6549 8053 9026
0267 1879 3535 5312 6567 8081 9056
0303 1960 4122 5342 6709 8095 9223
0344 2116 4239 5517 7200 8139 9455
0379 2138 4258 5528 7237 8170 9546
0506 2257 4312 5602 7346 8194 9553
0598 2504 4351 5718 7457 8283 9752
1149 2725 4454 5737 7512 8321
1301 2771 4467 6042 7679 8571
1342 2776 4514 6142 7731 8603
1608 2999 4571 6232 7754 8639
1694 3172 4894 6277 7829 8739

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 273856
2nd Prize Rs.7000/- 70147
3rd Prize Rs.3500/-
03995 04894 05035 28049 37160
50008 59140 80140 96882 97590
4th Prize Rs.200/-
0020 2653 3472 4918 7045 8222 8619
8838 9195 9898
5th Prize Rs.100/-
1087 1268 2125 3642 4054 4094 5702
5916 8213 8438
6th Prize Rs.50/-
0210 1855 3457 4248 5950 8033 9312
0581 1975 3471 4295 5959 8037 9374
0741 2082 3532 4343 5964 8157 9608
0778 2236 3554 4491 6053 8307 9614
0792 2293 3588 4515 6215 8327 9669
1063 2452 3620 4651 6702 8346 9725
1084 2479 3774 4666 6723 8410 9760
1242 2657 3801 5148 6870 8528 9782
1280 2768 3860 5214 6951 8614 9858
1352 2817 3991 5228 7168 8683 9983
1414 2867 4070 5424 7257 8774
1623 2898 4078 5525 7509 8795
1743 2903 4157 5820 7555 9000
1776 3062 4167 5835 7817 9166
1837 3229 4212 5883 7963 9278

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 542263
2nd Prize Rs.7000/- 99810
3rd Prize Rs.3500/-
05068 09984 11764 11812 18818
36472 48078 53241 76017 99801
4th Prize Rs.200/-
0034 1476 1738 2266 2411 2459 3726
4478 7201 7630
5th Prize Rs.100/-
0294 0873 1399 2534 3057 3370 4692
4825 5286 7220
6th Prize Rs.50/-
0042 1253 2957 4115 6051 7597 8564
0087 1304 3082 4190 6116 7638 8742
0101 1307 3137 4486 6397 7724 8927
0280 1331 3220 4490 6516 7755 9143
0414 1396 3379 4633 6539 7847 9148
0451 1603 3570 4642 6613 7881 9204
0539 1687 3580 4705 6650 8011 9208
0626 1961 3603 4891 6791 8146 9792
0669 1991 3657 4966 6799 8159 9830
0824 2177 3720 5064 6864 8189 9871
1021 2194 3755 5280 7060 8197
1159 2375 3848 5381 7221 8239
1178 2442 3854 5418 7327 8335
1216 2741 4030 5628 7351 8420
1245 2953 4052 5705 7426 8512

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 984260
2nd Prize Rs.7000/- 78656
3rd Prize Rs.3500/-
03804 04114 06490 15254 32205
32923 36431 47938 61040 93105
4th Prize Rs.200/-
0616 2995 3823 5577 6922 7364 8152
8481 9535 9713
5th Prize Rs.100/-
1320 1569 3660 4233 4786 5405 5762
6912 7109 8513
6th Prize Rs.50/-
0196 1933 3247 4956 6443 7792 9256
0730 2033 3249 5097 6466 7933 9280
0797 2160 3710 5146 6662 8070 9351
0811 2281 3726 5193 6762 8211 9358
1002 2290 3735 5194 6811 8229 9414
1017 2418 3979 5227 6887 8298 9544
1032 2498 4144 5323 6888 8319 9577
1144 2605 4169 5340 6891 8623 9740
1168 2610 4249 5437 6941 8726 9881
1176 2744 4277 5452 7076 8937 9930
1255 2954 4391 5721 7106 9086
1541 3080 4407 5767 7407 9137
1581 3112 4556 5971 7588 9154
1755 3175 4878 6167 7589 9165
1781 3203 4952 6417 7629 9236

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 414304
2nd Prize Rs.7000/- 62830
3rd Prize Rs.3500/-
39565 47800 53518 69336 69507
80050 80720 81547 81927 95821
4th Prize Rs.200/-
1680 2182 3039 4249 6306 6527 8571
9692 9863 9865
5th Prize Rs.100/-
0039 1837 4248 4392 4584 4589 4699
7437 7933 8640
6th Prize Rs.50/-
0052 1860 3425 4721 6109 7331 9365
0091 1880 3469 4812 6166 7470 9409
0220 1944 3582 4813 6187 7635 9417
0373 2042 3896 4858 6276 7656 9489
0744 2512 3902 4872 6447 7839 9598
0815 2628 3970 4953 6507 8033 9715
0888 2667 4001 5184 6513 8116 9751
0990 2767 4223 5231 6592 8358 9779
1136 2886 4228 5264 6868 8623 9818
1240 2910 4438 5269 6872 8637 9933
1389 3026 4549 5335 6876 8721
1419 3208 4553 5514 6970 8950
1423 3270 4563 5523 7067 9021
1492 3274 4674 5571 7176 9142
1624 3361 4686 5913 7200 9171

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 816224
2nd Prize Rs.7000/- 84853
3rd Prize Rs.3500/-
01775 13809 15823 16349 28496
42555 46888 61850 66603 76632
4th Prize Rs.200/-
0125 3107 3391 4405 4735 6080 7714
7888 8208 8434
5th Prize Rs.100/-
0897 1727 1786 5078 5163 6620 7484
8012 8086 9599
6th Prize Rs.50/-
0038 2007 3261 4319 5832 7168 8258
0194 2022 3365 4577 5845 7235 8597
0372 2223 3384 4632 5878 7269 8603
0595 2339 3480 4688 5879 7415 8777
0597 2438 3641 4978 5891 7435 9014
0639 2547 3661 5059 5892 7604 9072
1007 2579 3685 5107 6212 7719 9100
1045 2600 3714 5112 6310 7754 9366
1307 2711 3782 5149 6509 7796 9435
1347 2717 3882 5231 6661 7827 9576
1396 2745 4020 5335 6800 7972
1453 2873 4076 5402 6833 8003
1552 3023 4094 5517 6900 8010
1807 3049 4122 5610 7034 8017
1929 3135 4145 5638 7145 8102

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 647445
2nd Prize Rs.7000/- 36181
3rd Prize Rs.3500/-
12021 16298 30786 40217 60300
63712 68445 75147 75299 95426
4th Prize Rs.200/-
0533 0594 1701 2617 5421 5935 8039
8728 8770 8911
5th Prize Rs.100/-
0392 1237 1867 2682 3521 4628 4894
7747 8179 9424
6th Prize Rs.50/-
0014 1691 2904 4009 5593 7514 8969
0030 1732 2991 4057 5708 7853 9003
0110 2078 3131 4064 5873 8219 9130
0305 2110 3147 4224 5879 8238 9143
0474 2283 3160 4281 5924 8348 9479
0514 2302 3325 4417 6079 8354 9524
0530 2368 3342 4437 6469 8408 9707
0700 2396 3430 4692 6522 8428 9745
0854 2425 3491 4700 6576 8433 9769
0978 2595 3512 4764 6683 8482 9966
1133 2633 3532 4807 6730 8517
1167 2661 3546 4812 6882 8801
1295 2690 3672 5216 6945 8818
1357 2781 3770 5244 6965 8865
1615 2858 3816 5527 7059 8959

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 746897
2nd Prize Rs.7000/- 38175
3rd Prize Rs.3500/-
16514 40904 42850 45849 48673
52296 58665 76435 82652 91326
4th Prize Rs.200/-
3116 3464 3971 4206 4306 4601 5007
5842 7907 8899
5th Prize Rs.100/-
0774 1310 1841 3566 3832 4269 4901
7070 7655 9063
6th Prize Rs.50/-
0271 1078 3191 4549 5871 7344 8460
0287 1082 3277 4606 5893 7347 8547
0337 1342 3394 4664 5969 7506 8572
0386 1652 3571 4702 6168 7520 8949
0395 1718 3593 4759 6184 7597 9214
0411 1746 3606 4846 6197 7682 9393
0473 1776 3694 4857 6230 7835 9777
0518 1879 3961 4895 6292 7884 9908
0608 2031 4077 5240 6304 7954 9982
0630 2174 4110 5312 6423 8035 9997
0654 2351 4153 5363 6564 8217
0687 2445 4155 5369 6786 8227
0837 2848 4156 5488 6915 8339
0851 3035 4397 5511 6931 8418
0991 3095 4476 5553 7177 8422

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 685310
2nd Prize Rs.7000/- 52632
3rd Prize Rs.3500/-
17334 28211 28968 39145 39702
41567 63122 74606 85816 96217
4th Prize Rs.200/-
4248 4809 6457 6649 6680 7147 7937
9121 9237 9577
5th Prize Rs.100/-
2105 3518 3809 4282 4412 6122 6511
6604 7505 7577
6th Prize Rs.50/-
0055 2038 3161 4286 6458 7870 9681
0362 2087 3225 4321 6508 7882 9704
0386 2117 3245 4481 6524 7911 9717
0629 2268 3408 4990 6756 8019 9752
0662 2467 3511 5017 6774 8193 9773
0769 2578 3533 5083 6854 8204 9874
0890 2597 3593 5400 7204 8566 9878
0944 2651 3614 5401 7330 8614 9915
1203 2690 3630 5655 7425 8639 9922
1256 2818 3636 5713 7464 8887 9986
1322 2829 3774 5791 7517 9234
1340 2830 3911 5928 7601 9483
1411 2837 4080 6083 7605 9564
1706 2838 4139 6345 7655 9608
2035 3103 4165 6422 7794 9625

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 816242
2nd Prize Rs.7000/- 27155
3rd Prize Rs.3500/-
16515 27674 38103 49105 49836
51605 62951 73525 84263 95181
4th Prize Rs.200/-
0146 0853 2482 2840 2929 4219 4935
7929 9747 9794
5th Prize Rs.100/-
0985 1396 2677 3848 4784 7920 8285
8436 8984 9245
6th Prize Rs.50/-
0020 1929 3219 4658 6557 8111 9454
0179 2135 3365 4688 6574 8123 9502
0197 2157 3685 4721 6769 8420 9567
0739 2531 3787 4868 6903 8502 9615
0990 2587 3805 4921 6952 8650 9633
1013 2623 4048 4966 6994 8695 9725
1146 2635 4083 5168 7070 8838 9808
1206 2775 4226 5249 7256 8894 9845
1483 2789 4238 5546 7461 8953 9921
1523 2878 4239 5697 7545 9005 9977
1528 2881 4252 5912 7766 9010
1566 2954 4407 6086 7850 9090
1819 2979 4428 6115 7868 9225
1865 3024 4502 6443 8063 9401
1899 3031 4512 6490 8098 9433

## తుమ్మల ఇంట్లో పోలీస్ సోదాలు

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబరు 8 :** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నివాసాల్లో బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. నగరంలోని గొల్లగూడెంలో తొలుత పోలీసులు ఈ సోదాలు జరిపారు. అనంతరం బైపాస్‌రోడ్‌లోని శ్రీసిటిలో కూడా ఏకకాలంలో వరుస సోదాల పరంపర కొనసాగింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఉదయం తుమ్మల తన నివాసం నుంచి వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన అనంతరం పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల సతీమణితో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. తుమ్మల ఇంట్లో పెద్ద ఎత్తున డబ్బులు, ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు ఉన్నట్లు వచ్చినఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎలాంటి డబ్బు, ఇతర వస్తువులు లభించలేదని సమాచారం. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజాస్వామ్యం అంటే మరచిపోయి చిల్లర పనుల కోసమే ఇలాంటి పనులు చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయంగా తనను ఎదుర్కొలేక చివరి ప్రయత్నంగా పోలీసులను వాడుకుంటున్నాడని మంత్రి హోదాలో డిపాజిట్ కోసమే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ హయాంలో ఖమ్మంలో ప్రజాస్వామ్యం అంటే మరచిపోయారని ఓటమి ఖరారైందని ఆవేశంతో ఇలాంటి కుట్రలు కుయుక్తులు ఎతుగడలకు పాల్పడటమేగాక పోలీసులు కూడా ఎందుకు సహకరిస్తున్నారో అంతుపట్టడం లేదన్నారు. కేసిఆర్ లాంటివాడే తన ముందు బచ్చా అని, మంత్రి అజయ్ స్థాయి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. తన ఇంట్లో సోదాలు చేసినంత మాత్రన తాను తనతోవున్న కార్యకర్త కూడా బెదరడని ఈ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

## కోటంకలో పరువు హత్య

**గార్లదిన్నె, నవంబరు 8 ప్రభాతవార్త :** అనంతపురంజిల్లా గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక గ్రామంలోని కోమల(17) పరువు హత్యకు గురైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోమల అదే గ్రామానికి చెందిన రమణ రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమ విషయం తెలియడంతో కోమల తల్లిదండ్రులు అంజమ్మ, ఎర్రితాతలు, కూతురు ప్రేమను మానుకోమని హెచ్చరించినా, మానుకోకపోవడంతో మంగళవారం సాయంత్రం కొడుకు రాముతో ముగ్గురు కలిసి ఉరివేసి హత్య చేసినట్లు పోలీసులకు తెలియజేసి స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలియజేశారు. సంఘటనా స్థలానికి సిఐ అస్సార్ బాషా, గార్లదిన్నె పోలీస్ సిబ్బంది చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు.

## తప్పుకొన్న జడ్జి

≫పిటిషన్ నేడు విచారణకు రాగా న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు విచారణ పరిధి నుంచి తప్పుకున్నారు. రఘురామకృష్ణరాజు ఇంకా వైఎస్సార్సీలోనే కొనసాగుతున్నప్పటికి విపక్ష టిడిపి సానుభూతి పరునిగా ఉన్నారు.ఈ కేసు విచారణ మరో వారంలోపు నూతన బెంచి విచారించే అవకాశం ఉందంటున్నారు. సిఎం జగన్ ఆయన బంధు గణం ప్రభుత్వపరంగా అవినీతికి పాల్పడుతున్నారని రఘురామ ఆరోపిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఏకాదశి ఉ.10.41, ఉత్తర రా.9.57
వర్జ్యం లేదు, దు.ఉ.9.57-10.42
2) మ.2.30-3.16
శుభసమయం ఉ.5.00-5.40,
స్వాతి కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## 'వై ఆంధ్రా నీడ్స్ జగన్' కార్యక్రమం

≫ఏళ్ల పాలన గమనిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు.రాష్ట్రానికి సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు.వారిని మరింతంగా అభివృద్ధి చేసేందుకు 2019లో ఎపి జిఎస్‌డిపి 22వ స్ధానంలో ఉందన్నారు.గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో జాతీయస్దాయిలో రాష్ట్రం దేశంలో జీఎస్‌డీపీలో ప్రదమ స్దానంలో చేరిందన్నారు. 22-23 ఆర్థిక సంవత్సరంలోను రాష్ట్రం జాతీయ స్దాయిలో తన ఉనికిని బలీయంగా చాటుకుందన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.రూ16,500 కోట్లతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చామని తెలిపారు.వ్యవసాయంలో ఒకప్పుడు 27వ స్థానంలో ఉంటే ఇప్పుడు దేశంలో 6వ స్దానంలో రాష్ట్రం ఉందన్నారు.వృద్దిరేటు 8శాతం సాధించామన్నారు, తలసరి ఆదాయంలో ప్రస్తుం9వ స్ధానంలో ఉన్నామన్నారు.."వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ఎక్కడా లంచాలకు తావులేదన్నారు.విపక్షకు చోటులేదన్నారు.మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప్లవమన్నారు.ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు.ఎన్నికల తరువాత కూడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు, వైఏపీ నీడ్స్‌జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు. నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్‌జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్దాయిలోకి తీసుకు వెళ్ళాలన్నారు,.మండల స్దాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. పేదవాడి గురించి ఆలోచించే ప్రభుత్వం సిఎం జగన్‌దన్నారు,,జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని విపక్షాలు ప్రయత్నించి బొక్కబోర్లా పడ్డాయ న్నారు. చంద్రబాబు అవినీతి విశ్వరూపం ప్రజలు గుర్తించారన్నారు.

## డిపోమేనేజర్ సస్పెన్షన్

≫ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మరో మృతుడు యడ్లపల్లి వీరయ్య సోదరీమణులు స్వప్న, విజయరాణిల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగమివ్వాలని తహసీల్దార్ ప్రతిపాదించారు.ఇక ప్రమాద ఘటనపై విచారణ జరిపిన కమిటీ ప్రమాదానికి తగిన శిక్షణ లేకుండా డ్రైవర్ ప్రకాశం బస్సు నడిపినందునే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించింది.ఆయనకు ఆటోగేర్ సిస్టమ్ బస్సు నడపడంలో తగిన శిక్షణ లేదని ఆరోపించింది.ఈ విషయాన్ని గుర్తించని ఆటోనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వివి లక్ష్మి నివేదికలో స్పష్టం చేసింది.ఈ నివేదికను అనుసరించి డ్రైవరుతో సహా ఇద్దరు అధికారులు సస్పెండయ్యారు. మరోపక్క ప్రమాద ఘటన రోజు ప్రాథమిక విచారణ ఆర్టీసీ సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు ఈ ప్రమాదానికి గురైన డ్రైవరుకు 62ఏళ్లవారని, అనుభవం కలిగిన వారని ప్రమాదం ఎందుకు జరిగిందో విచారిస్తామని చెప్పడం విశేషం!

## హైకోర్టు నోటీసులు

≫చేసింది. ఇంతకు మునుపు సాంకేతిక కారణాలతో పిల్‌గా పరిగణించలేమని రిజిస్ట్రీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయమై తుది నిర్ణయం తీసుకోవాలని సిజే ధర్మాసనం ముందుంచింది. ధర్మాసనం సూచించిన సాంకేతిక అంశాలతో మార్పులు చేస్తూ హరిరామజోగయ్య మళ్లీ పిటిషన్ వేశారు. ఈ పిల్‌పై ఈ రోజు విచారణ జరిగింది. జగన్‌పై సిబిఐ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మరోమారు శాసనసభ ఎన్నికలకు వెళుతున్నారని, ఆయనపై నమోదైన కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని విచారణ వేగవంతం అయ్యేలా సిబిఐని ఆదేశించాలని పిల్‌లో జోగయ్య కోర్టుకు నివేదించారు.

ప్రజాప్రతినిధులపై దాఖలైన కేసులను వీలైనంత త్వరగా తేల్చాలని సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన కేసుల విషయాన్ని ప్రస్తావించారు. జగన్‌పై నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## న్యాయం తెలుసా?

≫వైద్య కళాశాలల ఏర్పాటు కూడా ఇందులో భాగమేనన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇది పూర్తయితే వందలాది మంది యువతకి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

వైఎస్సార్సీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు శతృచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధించిన ఘనత ఒక్క సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అనుసరించిన సామాజిక న్యాయం వల్లనే వెనుకబడిన వర్గాలకు చెందిన ఎంతో మంది నామినేటెడ్ పదవులు, రాజకీయ పదవులు పొందారని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులుగా అయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్రా ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి, కురుపాం, గజపతినగరం ఎమ్మెల్యేలు పాముల పుష్పశ్రీ వాణి, బొత్స అప్పల నరసయ్య తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం :** మీ నడవడికలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**వృషభం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభించవు.

**మిథునం :** అనుకున్న విధంగా పనులను పూర్తి చేయగలుగుతారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాలపరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**సింహం :** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి.కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది.

**కన్య :** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు.

**తుల :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం :** ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధించగలుగుతారు. ప్రయోజనాలకు ముప్పువాటిల్లదు.

**ధనుస్సు :** అవరోధాలను అవలీలగా అధిగమించగలుగుతారు. మీ ఆంతర్యం అర్థం చేసుకోవడం కష్టం.

**మకరం :** విస్తారమైన చర్చలను సాగిస్తారు. కార్యక్రమాలలో స్పష్టత లోపిస్తుంది. లౌక్యం లోపిస్తుంది.

**కుంభం :** వ్యాపారంలో పురోగతికి ఉపకరించే ఒప్పందాలను చేసుకుంటారు. ధనలాభం.

**మీనం :** ధనాన్ని ఇచ్చిపుచ్చుకునే విషయంలో జాగ్రతలు పాటించండి. ధన వ్యయ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

09-11Pg3exHMNWJQE:Layout 1 1/1/02 7:02 AM Page 1



# 100మంది రుత్వికులతో శివయ్యకు కోటి బిల్వార్చన: అమ్మవారికి కోటి కుంకుమార్చన

## డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్బంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహణకు బుధవారం జరిగిన అర్చకులు, అధికారులు, ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానించారు. ధర్మకర్తల



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇఓ కెవి సాగర్‌బాబు, అలయ స్థలపతి డాక్టర్ స్వామినాథన్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, ఆలయ ముఖ్య అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు.

**కార్తీక మాసం ప్రత్యేకంగా ఉండాలి:** సాధారణంగా కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు విశేషంగా వస్తారని అంతేకాక శివాలయంలో దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభిప్రాయం వ్యక్తం చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది నుంచి దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు. ఈ ఏడాది కార్తీక మాసం పురస్కరించుకొని స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని ఈ ఏడాది భారీ ఎత్తున నిర్వహించుటకు చైర్మెన్ ప్రతిపాదించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2012లో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహించినట్లు రికార్డుల్లో ఉందని చైర్మెన్ వివరించారు. అయితే చైర్మెన్ శ్రీనివాసులు ప్రతిపాదనపై స్పందించిన ఆలయార్చకులు, స్థలపతి, ప్రధానార్చకులు సూచిస్తూ ఈ మహత్తర కార్యక్రమం జరగాలంటే కనీసం వందమంది రుత్వికులు కావాలని అలాగే వేదపండితుల సారధ్యంలో పది రోజులు పడుతుందని వివరించగా అందుకు ఇఓ కెవి సాగర్‌బాబు ఆమోదించారు.

**భక్తులకు ఇబ్బంది లేకుండా..** కార్తీక మాసం మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెల్లవారు జాము 4గంటల నుంచే దర్శనాలు, మహిళా భక్తులకు కార్తీక దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక స్థలం కేటాయించాలని చైర్మెన్ సూచించారు. ఈ నెల 17న నాగుల చవితి సందర్బంగా ఆలయం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ వివరించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. నాగుల చవితి నాడు రుద్రపాదాల వద్ద ఉన్న నాగశిలలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని చైర్మెన్ అధికారులకు సూచించారు. కార్తీక మాసంలో ఆలయం నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేకత చోటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చైర్మెన్ తో పాటు ఇఓ కెవి సాగర్‌బాబు, స్థానాచార్యులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ఉప ప్రధానార్చకులు రామనాధన్ గురుకుల్, వరదాగురుకుల్, పౌరోహితులు అర్ధగిరిస్వామి, ఇఇ నూకారత్నం, డెప్యూటీ ఇఓ జే.వెంకటసుబ్బయ్య, ఎఇఓ ఎకె ధనపాల్, డిఇ శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి, నాగభూషణంనాయక్, నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల పాటు 'విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో'

### జగన్‌రెడ్డి విద్యార్థులకు చేసిన మోసంపై అవగాహన కార్యక్రమాలు

### వర్శిటీలను వైఎస్సార్సీ కార్యాలయాలుగా మార్చిన ప్రభుత్వం

### జగన్ మోసాలపై డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు

### తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టుపటించారని, విద్యార్థులకు జరిగిని అన్యాయంపై వారిలో చైతన్యం కలిగిస్తామని తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగునాడు విద్యార్థి విభాగం పార్లమెంటరీ అధ్యక్షులు, కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భవిష్యత్‌కార్యాచరణపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ 18న 'విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 22 నుంచి డిసెంబర్ 22 వరకు నెల రోజులపాటు విద్యార్థులకు జగన్‌రెడ్డి చేసిన మోసంపై వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.. అదేవిధంగా జగన్‌రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులోజరిగిన అన్యాయంపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు.. నాణ్యమైన విద్యను దూరంచేశారని,



బుధవారం సమావేశంలో మానం ప్రణవ్ గోపాల్ తదితరులు

విశ్వవిద్యాలయాలను వైకాపా కార్యాలయాలుగా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు.. మనబడి -నాడు నేడు, విద్యాకానుక, బైజూస్‌వంటి పథకాలను అడ్డంపెట్టుకుని దోచుకుంటున్నారని విమర్శించారు.. పీజీ విద్యార్థులకు ఫీజురీయిఎంబర్స్ మెంట్‌ను రద్దుచేశారని, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను నిర్వీర్యంచేశారని దుయ్యబట్టారు.. ఇలాంటి పథకాలను పట్టించుకోకపోవటం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరంచేశారని దుయ్యబట్టారు.. విద్యార్థి లోకానికి జగన్‌రెడ్డి చేసిన మోసాలపై డిసెంబర్7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తామన్నారు. అంతేకాకుండా అనేక అవగాహన ర్యాలీలు , సదస్సులు, సమావేశాలు నిర్వహించి విద్యార్థులందరినీ ఏకతాటిపై తెస్తామన్నారు. ప్రత్యేక హోదా అంటూ విద్యార్థులను రెచ్చగొట్టి తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారన్నారు. రాబోయే రోజుల్లో అదే విద్యార్థులు జగన్‌రెడ్డిని ఇంటికి పంపించటం ఖాయమన్నారు.



## ఎస్వీజూలో గాయపడిన ఏనుగు మృతి

**తిరుపతి,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరుజిల్లాలో ముగ్గురు వ్యక్తులు, కొన్ని పశువులపై దాడిచేసి ప్రాణాలు తీసిన మగ ఏనుగు(16)తిరుపతి ఎస్వీజూలో సంరక్షణలో ఉంటూ గాయాలతో మృతి చెందింది. అడవిలో యధేచ్ఛగా సంచరించే ఈ ఏనుగు తిరుపతి ఎస్వీజూలో నెలన్నరరోజులుగా ఉంటున్నా కోపోద్రిక్తమైన ప్రవర్తనతో తరచుగా గాయాలు చేసుకుని చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని ఎస్వీజూ క్యూరేటర్ వివరించారు. గత ఆగస్టునెలలో చిత్తూరుజిల్లా గుడిపాల మండలం ఆరుల్‌పురం గ్రామ సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులపై దాడిచేసి హతమార్చడం, కొన్ని పశువులను హతమార్చి పంటలను ధ్వంసం చేసిన మగ ఏనుగును ఆగస్టు 31న బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ప్రత్యేకంగా కొయ్యతో తయారుచేసిన వసతిలో ఉంచి సంరక్షిస్తున్నామన్నారు. అయితే అది గాయాలకు గురవడంతో ప్రతిరోజూ జూ పశువైద్యులు చికిత్స చేస్తున్నారు. అయితే వైద్యానికి సహకరించక అనారోగ్యంతో ఇబ్బంది పడింది. చివరకు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది. జూ పార్కు వైద్యుడు డాక్టర్ నవీన్, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్ ఆనందరావు సిబ్బంది సమక్షంలో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

# సోషల్‌మీడియాలో అనుచిత పోస్టింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

## - ఎపి సిఐడి చీఫ్ సంజయ్, సైబర్ క్రైమ్ ఎస్పీ హార్షకుమార్

### -సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ, విశాఖల్లో అవగాహన సదస్సులు - ప్రతిపక్షాలపై అనుచిత పోస్టింగ్‌లు పెట్టేవారిని వదిలిపెట్టం - న్యాయమూర్తులు, సిఎం కుటుంబసభ్యులపైన పోస్టింగ్‌లు పెట్టిన వారిని గుర్తించాం

**విజయవాడ,నవంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాలు(సోషల్‌మీడియా)లో అనుచిత పోస్టుల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు.. ఈ విషయంలో బాధితులు ఎవ్వరైన వారి పక్షాన సీఐడీ నిలుస్తుందన్నారు. ప్రతిపక్షాలపై అసభ్యకరమైన పోస్టులపై కుడా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ, విశాఖల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఇందులో మీడియా సంస్థలను భాగస్వాములను చేస్తామన్నారు. బుధవారం సాయంత్రం సైబర్ క్రైమ్ ఎస్పీ హార్షకుమార్‌తో కలిసి ఆయన ప్రచార విభాగం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోషల్ మీడియాలో అనభ్యమైన, అవమానకరమైన, అశ్లీలమైన పోస్టింగులను నియంత్రిస్తూ ఆ రంగంలో సుహృద్భావ వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర సీఐడీ కీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్ పూర్తి నిఘా పెట్టిందన్నారు. నకిలీ ఖాతాలతో సామాజిక మాధ్యమాలను పెట్టే వారు తమను గుర్తించలేరనే భ్రమతో ఉన్నారన్నారు. అది చాలా సాధారణ ప్రకియ అన్నారు. వారిని తెలికగా గుర్తించి




సమావేశంలో సీఐడీ చీఫ్ సంజయ్, హార్షకుమార్

చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం జగన్‌పైన ఆయన కుటుంబ సభ్యులపైనా అనుచిత పోస్టులను పెడుతున్నారన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించే వారిపైన కఠిన చర్యలుంటాయన్నారు. హైకోర్టు జడ్జిలపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారన్నారు. ఇటీవల మహిళా న్యాయమూర్తిపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపైనా దృష్టి పెట్టామన్నారు. ఈ మధ్య కాలంలో మంత్రులపైనా అనుచిత పోస్టులను పెట్టినవారిపై కచ్చితంగా చర్యలుంటాయన్నారు. ప్రతిపక్ష నేతలపైనా సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులను పరిశీలిస్తున్నామన్నారు. సోషల్ మీడియాను అనుచిత పోస్టులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. గత ఏడాది 1450 పోస్టుల, ఈ ఏడాది 2164 సోషల్ మీడియాలో వచ్చిన అభ్యంతరకర మేసేజ్‌లను తొలిగించామనన్నారు. న్యాయ వ్యవస్థపపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు సాగిస్తే చాలా తీవ్రమైన చర్యలుంటాయన్నారు. అవసరమైతే వారి ఆస్తుల జప్తు చేస్తామన్నారు. ఇతర దేశాలలో ఉండి, అశ్లీల, అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై కేసులు నమోదు చేసామన్నారు. ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులకు సీఐడీ ప్రత్యేక బృందాలను పంపించామన్నారు. యూకె, అమెరికా దేశాలకు సీఐడీ బృందాలు పంపామన్నారు.. ఇప్పటికే 45 కేసుల్లో ఐదిగురిపై ఎల్‌వోసి ప్రోసీడింగ్స్ చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో అసభ్యకరపోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు. హైకోర్టు న్యాయమూర్తిపైన అనుచిత పోస్టింగ్‌లు పెట్టిన 19మందికి నోటీసులు ఇచ్చామన్నారు. ఇందులో మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న కుడా ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరుతో గోరంట్ల రామ్ అకౌంట్‌హా నడుపుతున్నారన్నారు. ఆయనకు నోటీసులు ఇచ్చామన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర మెసేజ్‌లు పెట్టే 2972 మందిపై సైబర్‌బుల్లింగ్ షీట్స్ ఓపెన్ చేసామన్నారు. సీఎం ఆయన కుటుంబ సభ్యులని ఉద్దేశించి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న అకౌంట్లు గుర్తించామన్నారు. సోషల్ మీడియా పేరుతో పరిధి దాటి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిని కఠినంగా శిక్షించే రీతిలో కేసులు నమోదు చేస్తామన్నారు. యువతను రెచ్చగొట్టి మరి పోస్టింగ్‌లు పెట్టిస్తు న్నారని, ఎవ్వరు గుర్తించరు కేసులు ఉండవని నమ్మిస్తున్నారు.

# 'హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి'

## జెఎన్‌టియు గురజాడ విద్యాలయం

**విజయనగరం నవంబర్ 8 ప్రభాతవార్త (ప్రతినిధి):** వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెఎన్‌టియు గురజాడ విద్యాలయం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు బుధవారం ఉదయం హాస్టళ్ల నుంచి బయటకు వచ్చారు. విద్యాలయం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. వసతి గృహాల ఇన్‌చార్జిలకు తమ సమస్యలు విన్నవించినా పట్టించుకోకపోవడంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్ఐ ఎఐఎస్‌ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు విద్యార్థులకు మద్దతు పలికాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం విద్యార్థులు ఎండను సైతం లెక్క చేయలేదు. తమ డిమాండ్ల పరిష్కారానికి అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలనే డిమాండ్‌తో విద్యార్థులు బైఠాయించారు. మెస్ నిర్వహణ బాగోలేదని వాష్ రూమ్‌లకు తలుపులు లేవని తాగునీటి సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల సమక్షంలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు శ్రీకుమార్ వచ్చి సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు. అయితే విద్యార్థులు అంగీకరించలేదు. ఉపకులపతి రావాలని పట్టుబట్టారు.

ఈ నేపథ్యంలో ఉపకులపతి కె.వెంకట సుబ్బయ్య వచ్చి వసతిగృహాల ఇన్‌ఛార్జిలకు విద్యార్థులకు వినతులు ఇవ్వాలని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

# తిరుమల సమాచారం



## అపురూప భాండాగారాలు తాళపత్రగ్రంథాలు

### - డిజిటలైజ్ సమాచారం పుస్తకరూపంలో: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** మన పూర్వీకులు మనకు అందించిన అపురూప విజ్ఞాన భాండాగారాలైన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు సూచించారు. సాహిత్య, శాస్త్ర, సాంకేతిక తదితర అనేక అంశాలపై మన పూర్వీకులు తాళపత్ర గ్రంధాలలో లిఃంచారని, చాలా సంవత్సరాల క్రితం టిటిడి విలువైన తాళపత్ర గ్రంధాలను ఎస్వీ ప్రాచ్యపరిశోధన సంస్థ (ఓఆర్ఐ)కి ఇచ్చిందన్నారు. మ్యానుస్క్రిప్ట్ ప్రాజెక్టు ద్వారా అనేక విలువైన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయడానికి ఎస్వీ యూనివర్సిటీ , ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం పరసప్పర సహకారంతో పనిచేయాలన్నారు. అవసరమైన స్కానర్లను టిటిడి సమకూరుస్తుందన్నారు. ఓఆర్ఐ నుండి వచ్చిన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసిన తరువాత తాళపత్రాలు, కాఫీలను వారికి తిరిగి అందిస్తామన్నారు. డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని టిటిడి పుస్తకరూపంలో ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. బుధవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో టిటిడి జెఇఓ సదాభార్గవి, తిరుపతి ఎస్వీయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ రాజారెడ్డి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, ఎస్వీయూ ప్రాచ్చపరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్లు ,టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠద్వార దర్శనమ్ - ఆన్‌లైన్ టిక్కెట్లు కోటా 10న విడుదల

### - శ్రీవాణి బ్రేక్ దర్శనం అదే రోజు

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలేశుని ఆలయంలో డిసెంబర్ 23 నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనమ్ కోసం ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కోటాను ఈనెల 10వతేదీ శుక్రవారం ఉదయం విడుదల చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 10గంటలకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేల శ్రీవాణి దర్శన టిక్కెట్లు అదే రోజు మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఐటి విభాగం ఏర్పాట్లు చేసింది. అదేరోజు సాయంత్రం 5గంటలకు గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాలను తెలుసుకుని ముందుగానే ఆన్‌లైన్‌లో వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది. ప్రసిద్ధ హిందూ వైష్ణవదేవాలయం తిరుమల వెంకన్న ఆలయంలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా భక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో



ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని తెరచి పదిరోజులపాటు దర్శనమ్ కల్పిస్తారు. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. పదిరోజుల దర్శన టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయువిజయులవరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.

## అలిపిరిలో విశ్రాంతి మండపంపై పురావస్తు శాఖకు టిటిడి లేఖ

### - పునర్‌నిర్మాణం కోసం పురావస్తుశాఖ అనుమతి కోరాం :టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలో పురాతన మండపాలు శిధిలావస్థకు చేరుకునేస్థాయిలో ఉన్నాయని, అందుకే వాటిని పున:నిర్మించాలని ఆలోచనతో ఉన్నామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అయితే పురాతన కట్టడాలు తొలగించి మళ్ళీ యధావిధిగా అక్కడి స్థంబాలను, కళాఖండాలను పున:నిర్మాణంలో ఉపయోగిస్తున్నామన్నారు. తిరుమలలో పార్వేట మండపం కూలిపోయే ప్రమాదంలో ఉంటే రాతి మండపాన్ని పున:నిర్మించామని, పాత మండపంలోని శిల్పాలను, కళాఖండాలను అదే రీతిలో కొత్తమండపంలో ఏర్పాటు చేశామన్నారు. కొత్తమండపాన్ని కొద్దిగా ఎత్తు పెంచి ఉత్సవ మూర్తులు వేంచేపునకు, ఉత్సవాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండేలా తయారు చేశామని వివరించారు. పురావస్తుశాఖ నిబంధనలు పాటించామని తెలిపారు. అలిపిరి వద్ద విశ్రాంతిమండపం శిధిలావస్థకు చేరు కుందని, కూలిపోయే స్థితిలో ఉందన్నారు. మరమ్మతులు చేయడానికి వీలులేకపోవడం వల్ల పున:నిర్మాణం తప్పనిసరి అని సాంకేతికి నిపుణులు నివేదిక సమర్పించారని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ అలిపిరివద్ద విశ్రాంతిమండపం పున:నిర్మాణం చేపట్టే విష యంలో కొందరు పురావస్తుశాఖ అనుమతి తీసుకుని నిర్మించానలి వ్యక్తీకరించారని చెప్పారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు లేఖ రాశామని, పురావస్తుశాఖ అనుమతి అవసరమా లేదా తెలియజేయాలని కోరామన్నారు. అనుమతి అవసరమైతే అను మతులు ఇవ్వాలని, లేకపోతే టిటిడినే పున:నిర్మిస్తుందని లేఖలో పేర్కొన్నామని ఇఓ స్పష్టం చేశారు. పురావస్తుశాఖ అనుమతి నిచ్చిన తరువాత విశ్రాంతిమండపంలోని రాతి స్తంభాలను, పైకప్పులో ఉన్న రాతిబండలను ఉపయోగకరంగా ఉన్న పరికరాలను తిరిగి ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఉప యోగం లేని పరికరాల స్థానంలో కొత్తవాటిని ఉపయోగించి నిర్మిస్తామని ధర్మారెడ్డి స్పష్టం చేశారు. దీనిపై అనవసర అపోహాలు చేయడం మంచిదికాదన్నారు.

# కళా విశారద డాక్టర్ సురభి లక్ష్మీశారదకు అరుదైన గౌరవం

## - ఈజిప్ట్ కైరో భారత రాయబార కార్యాలయంలో సత్కారం




**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** కళా విశారద డాక్టర్ సురభి లక్ష్మీశారదకు అరుదైన గౌరవం లభించింది. ఒయాసిస్ ఫౌండేషన్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్, భారత ప్రభుత్వం సంయుక్తంగా ఈజిప్ట్ కైరో భారత రాయబార కారా ్యలయంలో ఏకతాన్ భారతీయ కళల సమాహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి, ఆంధ్రనాట్యంతో సహా భారతీయ నాట్యవిన్యాసా లను ప్రదర్శించారు. హైదారాబాద్ కేంద్రంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను, జాతీయ స్థాయిలోను నాట్య ప్రదర్శనలు చేసి మంచి గుర్తింపును పొందిన డాక్టర్ సురభి లక్ష్మిశారద బాలగోపాల తరంగం. జావలీను ఏకతాన్ భారతీయ కళల సమాహారంలో నర్తించి. అభినయించారు. ఈజిప్ట్‌లో పళ్ళెంపై తొలిసారిగా నృత్య ,అభినయ విన్యాసం చేసిన డాక్టర్ సురభి లక్ష్మి శారదకు మంచి ప్రశంసలు లభించాయి. డీసీఎం గుప్తా టీఎస్, ఈజిప్ట్ కైరో భారత రాయబార కారా ్యలయం ప్రతినిధి ప్రజాష్ కుమార్ చౌదరి డాక్టర్ సురభి లక్ష్మి శారదకు కళా శ్రేష్ట సమ్మాన్ అవార్డును ప్రధానం చేసారు. ఘనంగా సత్కరించారు.

9-11Pg4 :Layout 1 1/1/02 6:03 AM Page 1



వార్త

పాఠకుడు కాకుండా
రచయిత కాలేడు.

- హెరీ గోల్డెన్

# పొల్లుమాటలతో జారుతున్న ప్రతిష్ట

కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. నోరు జారితే చేయగలిగింది ఏమీ లేదంటారు. కొన్ని సున్నిత సమయాల్లో ఒక్క పొల్లు మాట మాట్లాడినా దాని ప్రభావం విపరీతంగా ఉంటుంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారం పెరిగే కొద్దీ మాటలకు కూడా విలువ పెరుగుతుంది. కీలకపదవుల్లో ఉన్నవారు ప్రజాభిమానం పొందిన వారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇదేదో చోటామోటా నాయకులు, గల్లీ లీడర్లు, పరిణితి చెందని ఆవేశపరులు ఏవరో మాట్లాడితే అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ కీలక పదవుల్లో ఉంటూ మంత్రులుగా, శాసనసభ్యులుగా,పార్లమెంటు సభ్యులుగా ఎంతో అనుభవం సంపాదించి సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పెద్దరికం వెలగబెడుతున్నవారే అలా మాట్లాడితే ఏమనుకోవాలి? గతంలో అలా మాట్లాడిన పెద్దలెందరో ఇబ్బందులపాలై కనుమరుగైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో కొందరు నేతలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వాడుతున్న భాష, వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరమే కాదు జుగుప్సాకరంగా కనిపిస్తున్నది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు నేతలు ఉపయోగిస్తున్నభాష, చేస్తున్న విన్యాసాలు చూసి ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారు. ఎందుకు అలా మాట్లాడుతున్నారు? ఏమి ఆశించి అలా వ్యవహరిస్తున్నారు? ఇప్పటికిప్పుడు వారికి అర్థంకాకపోయినా భవిష్యత్‌లో అనుభవంలోకి రాకతప్పదు. విమర్శలు, ప్రతివిమర్శలు ఉండాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. కానీ అవి నిర్మాణాత్మకంగా ఉండాలి. ఆలోచించదగినవిగా ఉండాలి. గౌరవప్రదంగా ఉండాలి. అంతేకానీ ఆవేశంలోనో లేక మరేదో మనసులో పెట్టుకొని ప్రత్యర్థులను తూలనాడితే వారి గౌరవ ప్రతిష్టలను వారే కోల్పోయే పరిస్థితులు వస్తాయి.కొన్నిసార్లు సొంత పార్టీ నుంచి కూడా ఇబ్బందులు రాకతప్పదు. గతంలో కాంగ్రెస్‌పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడిగా చెలామణి అవుతున్న మణిశంకర్ అయ్యర్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోడీని విమర్శించే సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం లేపాయి. కాంగ్రెస్ పార్టీ ఆయనపై చర్యలు తీసుకున్నా ఆ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అప్పుడే కాదు ఇప్పుడు కూడా నాయకులు అదుపు తప్పిపోతున్నారు. మాట్లాడే ముందు ఆలోచించడం లేదు. ఆలోచనారహితంగా బాధ్యతలు మరచి ముందువెనుక ఆలోచించకుండా వారి నోటివెంట మాటలు దొర్లుతున్నాయి. అయితే గతంలో తాము అలా మాట్లాడలేదని, పత్రికలే వక్రీకరిస్తున్నాయని సర్దిచెప్పుకునే ప్రయత్నాలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత అలా మాట్లాడలేదని చెప్పే అవకాశాలు లేకుండాపోయాయి. కొందరు నాయకులు నోటివెంట వెలువడుతున్న మాటలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వారి విలువే కాదు పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలుగుతుంది.అలా మాట్లాడడం వల్ల పార్టీపెద్దల నుంచి మంచి మార్కులు సంపాదించవచ్చనే భ్రమలో కొందరు నాయకులు ఉన్నట్లు కన్పిస్తున్నది. ఎంత పరుషపదాలతో ప్రత్యర్థులను తిడుతూ మాట్లాడితే అంత గొప్పగా మాట్లాడినట్లు భావిస్తుండడం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి తారాస్థాయికి చేరిందని చెప్పొచ్చు. ఎన్నికల నాటికి ఏ పరిస్థితికి చేరుతుందోనని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. పత్రికల్లో రాయలేని, రాయకూడని భాష ఉపయోగిస్తున్నారు. అవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలో యధాతథంగా వచ్చేస్తున్నాయి. ఈ దుస్సంప్రదాయం అంతకంతకు పెరిగిపోతున్నది. వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడడం లేదు. రాజకీయాల్లో మిత్రత్వం, శత్రుత్వం శాశ్వతం కాదని అందరికి తెలుసు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎప్పుడు, ఎవరు ఏపార్టీ నుండి మరే పార్టీకి గోడ దూకుతారో తెలియని సందిగ్ధపరిస్థితి. కప్పదాట్లు రాజకీయ పరిశీలకుల అంచనాలకు కూడా అందడంలేదు. రాబోయే రోజుల్లో ఈ పరిస్థితులు ఇంకా ఎలా మారిపోతాయో చెప్పలేం. తాము వ్యక్తిగతంగా విమర్శించిన నేతల పంచలో చేరి వారి దయాదాక్షిణ్యాలపై పనిచేయాల్సి వస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. అందుకే విమర్శలు, ఆరోపణలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయాల్లోనే కాదు బంధుమిత్రులతోనో విడిపోయేటప్పుడు, విమర్శించే టప్పుడు మళ్లీ ఎప్పుడైనా కలుసుకోవలసిన పరిస్థితులు వస్తా యనే ఆలోచన ఉండాలి. అలానే కలుసుకున్నప్పుడు కూడా మళ్లీ ఎప్పుడైనా విడిపోతామనే విషయం కూడా మనసులో ఉంచుకొని ఎవరి హద్దుల్లో వారు ఉండాలి. అప్పుడే విమర్శలు కూడా పరిధిలో ఉంటాయి. ఇక కొందరు నేతలు తమ స్థాయి మరిచి రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారిపై ఇష్టానుసారంగా విమర్శలు గుప్పిస్తూ అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తున్నారు. బహిరంగ సభల్లో అలాంటి భాష వాడినప్పుడు ప్రజలు చప్పట్లు కొట్టొచ్చు.కీలకమైన పదవుల్లో ఉన్నవారి నోటివెంటకూడా కొన్ని సందర్భాల్లో అలాంటి భాష వెలువడుతున్నది. ఈ దుస్సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యంలో నాయకులు అనుకునేవారు ఐదేళ్లకోసారి ప్రజలవద్దకు పోక తప్పదు. అందుకే అంటారు ఎన్ని వంకర్లుతిరిగినా కావడి ఇంటికి చేరక తప్పదని. ప్రజలకు అనుకరణీయంగా, ఆదర్శణీయంగా ఉండాల్సిన నేతలే వ్యక్తిగత దూషణలతో హద్దూపద్దు లేకుండా గీతదాటుతూ మాట్లాడితే తాము కూడా అలా వ్యవహరిస్తే తప్పేంటని ప్రజలు భావిస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి నేతలు మనసుపెట్టి ఆలోచించాలి.

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.



డి. టోక్విల్లి

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.



రాబర్ట్ లూయీస్ స్టీవెన్‌సన్

# ఒప్పంద అధ్యాపకుల హామీ అమలుకు నోచుకునేనా?

**ప్రస్తుత పరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించి వారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా కొనసాగించడానికి చర్యలు చేపట్టాలని పలువురు భావిస్తున్నారు.**



వేదాంతం
హరి కుమార్

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకుల జీవితాలు గాలిలో దీపాలు అయ్యాయి. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే బతుకులు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో 2001నుండి 2014 వరకు జరిగిన మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ఉద్యోగస్తులు చేసిన పోరాట పటిమ మరువలేనిది. రాష్ట్రం సాధించుకున్నాక ఉద్యమ కేంద్రాలైన విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురికావడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఊరూరా తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులు చేయడంలో విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులు మొదటి వరుసలో ఉన్నారు. రైల్‌రోకో, రాస్తారోకో, వంటవార్పు, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలను తమ భుజనా వేసుకొని జైలు జీవితం కూడా గడిపినారు. రాష్ట్రం సాధిస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని భావించిన వారందరికీ నేడు ఎదురుచూపే ఆఖరిచూపు అవుతుంది. రాష్ట్రప్రభుత్వం విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించడానికి అనేక ఆటంకాలను అధిగమించినప్పటికీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడం విచారించదగ్గ విషయం. గత 25-30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారడంతో ఒప్పంద అధ్యాపకులు, తమ అనుభవాన్ని, అర్హతలను పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో 1445 మంది ఒప్పంద అధ్యాపకులు పనిచేస్తున్నారు. గతంలో అనేకసార్లు శాసనమండలి, శాసనసభలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని చెప్పి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015వ సంవత్సరంలో 1059 లెటర్‌ను తీసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్టిఫికేషన్ కూడా విశ్వవిద్యాలయాల్లో చేయడం జరిగింది. కానీ అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా అడుగు ముందుకుపడలేదు. అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించి ఇందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రసాధన సమయంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగస్తులు అందరిని శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని నాటి ఉద్యమనేత నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం అందరికీ తెలిసినదే. కానీ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేయకపోవడం శోచనీయమని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జూనియర్, డిగ్రీ, కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించుటకు ఏప్రిల్ 30వ తేదీ సచివాలయ ప్రారంభ సమావేశంలో మొదటి ఫైల్‌పై సంతకం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్రవిశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పందం అధ్యాపకుల విషయంలో అందులో లేకపోవడం వర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకులకు బాధకలిగించడంసహజం. రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో 69 శాతం ఖాళీలు ఉన్నాయి. ప్రొఫెసర్, అసిసోయేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ మూడు కలిపి రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో 2880 పోస్టులకు కేవలం ఈ రోజు 800 మాత్రమే రెగ్యులర్ అధ్యాపకులుగా




పనిచేస్తున్నారు. 69శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారు 2080 పోస్టులవరకు ఖాళీగా ఉంటే ఇప్పుడు యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు మొత్తం కూడా కేవలం 1356 (పివి నరసింహారావు వెటర్నటీ యూనివర్సిటీలో 22 మంది కాంట్రాక్టు అధ్యాపకులుపనిచేస్తున్నారు వీరిని కలుపుకొని) వీరందరినీ రెగ్యులరైజ్ చేసినా, ఇంకా చాలా ఖాళీలు మిగులుతాయి. వీటి ఖాళీలలో పార్ట్‌టైం అధ్యాపకులు కూడా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్టు అధ్యాపకులని రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పింది. కాబట్టి ఆ హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల అందరిని క్రమబద్ధీకరించాలని, అప్పుడే విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు పెరుగుతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు. ఉన్నత విద్యకు నిధులు కేటాయింపు తగ్గించి, 25శాతం విద్యార్థుల ప్రవేశాలను పెంచడం, దానికి అనుగుణంగా అధ్యాపకుల సంఖ్య ను పెంచకపోవడం విచారకరం. దీంతో ఆర్థిక భారాన్ని మోయలేక సౌకర్యాల లేమితో యూనివర్సిటీలు కొట్టుమిట్టాడుతున్నాయి. దీనికితోడు పరిశోధనలు వినూత్న ఆవిష్కరణలకు ఎనిమిది శాతం నిధుల కోతను విధించడంతో గోరుచుట్టుపై రోకలిపోటులా యూనివర్సిటీ విద్య,పరిశోధనలు,మౌలిక వసతులు కొరవడి వెలవెలబోతూ,యువతను ఉన్నతవిద్యతో ప్రయోజకులను చేయడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లైబ్రరీ నిధుల కోతలతో జర్నల్స్ /పుస్తకాల కొరత,జీతభత్యాల చెల్లింపులో జాప్యం,సౌకర్యాల కొరత, తరగతి గదుల్లో అతిగా విద్యార్థుల సంఖ్య, వసతులు లేని హాస్టల్స్, పారిశుధ్యలేమి లాంటి అనేక సమస్యలు చుట్టుముట్టి విద్యాబోధన, పరిశోధనలు అంతరించే స్థాయికి చేరడం రాష్ట్ర ప్రగతికే గొడ్డలిపెట్టు కానున్నాయి. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 2.7 శాతం మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు,అధ్యాపకుల నిష్పత్తిలో వ్యత్యాసాలు పరిశోధనా నిధుల కోతలు, పిహెచ్‌డి ప్రోగ్రామ్స్ లేకపోవడం, విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు తరగడం,కనీస అవసరాలకునిధులు కాకపోవడం లాంటి అనేక తీవ్ర సమస్యల వలయంలో చిక్కుకున్న విశ్వవిద్యాలయాలు యువభారతానికి ఆశించిన స్థాయిలో ఉన్నత విద్యను అందించడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో తగ్గిన విద్యాప్రమాణాలు, ప్రయోగశాల సౌకర్యాల లేమి, అధ్యాపకుల కొరత లాంటి పలుసమస్యలకు సమీప భవిష్యత్తులో సమాధానం దొరికే దారులు కనిపించడం లేవు. విశ్వవిద్యాలయ ఉమ్మడి నియామకాలకు సంబంధించిన ఫైలు గవర్నర్ టేబుల్ మీది నుంచి రాష్ట్రపతి భవనానికి చేరి కొన్ని నెలలు గడుస్తున్నా ప్రగతి కనిపించడం లేదు.విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని కాపాడడం,అవసర నిధులను కేటాయించడం,విద్యను పరిశోధనలకు ముడిపెట్టడం,విద్యాప్రమాణాలు పెంచడం,విద్యార్థులు,అధ్యాపకుల నిష్పత్తిని కాపాడటం,పాలనాసంస్కరణలు తేవడం,క్యాంపస్‌లో విద్య వాతావరణాన్ని నెలకొల్పడం, అధ్యాపకుల నియమకాల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించడం,ఆధునిక డిజిటల్ యుగ మేధోవికాసం ఫలించడం, నైపుణ్య యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ఉన్నత విద్యలక్ష్యం.అలాంటి యూనివర్సిటీలనునిర్లక్ష్యం చేయడం సమాజానికి హానికరం. యువత నిర్వీర్యమైతే దేశపురోగాభివృద్ధి కుంటుపడుతుంది.ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం, కాకతీయ యూనివర్సిటీలో జరిగిన మాజీ ఉపకులపతుల సదస్సు, జెఎన్టీయూహెచ్ హైదరాబాద్‌లో జరిగిన సదస్సులలో అనేకమంది మేధావులు,పూర్వపు ఉపకులపతులు,ప్రస్తుతపరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించివారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలనువ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించాలనే సంకల్పంతో ఒప్పందఅధ్యాపకులను శాశ్వతఅధ్యాపకులుగా

# సమ్మిళిత వృద్ధిలో దివ్యాంగుల పాత్ర పెరగాలి

ఐ.పి.రావు

భారతదేశంలో సుమారు 21 మిలియన్ల మంది అనగా రెండు శాతం జనాభా దివ్యాంగులుగా ఉన్నట్లు తెలుస్తోంది. దేశ సమ్మిళిత అభివృద్ధిలో వీరిపాత్ర కూడా సముచితంగా ఉండాలని పలు నివేదికలు చెబుతున్నాయి. చిన్న చిన్న లోపాలు, అంగవైకల్యం ఉన్నంత మాత్రాన వీరిపట్ల ఎవరూ వివక్షత చూపరాదు. నేరం అని కూడా గ్రహించాలి.అంతెందుకు ఇటీవల చైనాలో జరిగిన పారా ఆసియన్ గేమ్స్‌లో వీరు క్రీడా నైపుణ్యాలు, సామర్థ్యాలు ద్వారా మనదేశానికి 111 పతకాలు సాధించి దేశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేశారు. ఇకదేశ ఆర్థికాభివృద్ధికి కేంద్రాలు అయిన పరిశ్రమలు, ఆఫీసులు, ఉద్యోగ ఉపాధి కేంద్రాల్లో అనగా 'వర్క్‌ఫోర్స్'లో వీరికి అవకాశాలు బహు తక్కువగా ఉంటున్నాయి. మొత్తం దివ్యాంగుల్లో కేవలం 36 శాతం మాత్రమే పనిలో భాగస్వామ్యం ఉండుట గమనార్హం. ఈ 36 శాతంలో పురుషులు 47 శాతం కాగా, మహిళలు కేవలం 23 శాతంగా ఉన్నారు. ఇక్కడ కూడా లింగ వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాకుండా దివ్యాంగుల్లో గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, పట్టణ ప్రాంతాల్లో కేవలం 16 శాతం మంది మాత్రమే ఉపాధి అవకాశాలు పొందుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. కార్పొరేట్, ప్రైవేట్ రంగాల్లో దివ్యాంగులకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. ప్రతి వంద మంది దివ్యాంగుల్లో నలుగురు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా కార్పొరేట్ రంగంలో ఒక్క శాతం మందికి మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించుట అత్యంత బాధాకరమైన విషయం. భారతదేశంలో



దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం 'రైట్స్ ఆఫ్ పెర్సన్స్ విత్ డిజెబిలిటీస్ యాక్ట్ 2016' ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రైవేట్ రంగంలో సమాజంలో దివ్యాంగులకు సరైన సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. 2019 ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం అవిద్య, నైపుణ్యాలు లేమి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబాటుతనం, చిన్నచూపు, వివక్షత లాంటి కారణాల వల్ల దివ్యాంగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతున్నారు. వీరికి పని ప్రదేశాలు అందుబాటులో లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వర్క్‌ఫోర్స్‌లో భాగస్వామ్యం కాలేకపోతున్నారు. కార్పొరేట్ వ్యక్తులు తమతమ కంపెనీల సియస్ఆర్ నిధులు కూడా సరిగ్గాప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయడంలేదు. విద్యాసౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి.మరిభవిష్యత్తులో మనదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్న ప్రస్తుత సమయంలో,దేశంలో రెండుశాతంగా ఉన్న దివ్యాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చదువుతోపాటు నైపుణ్యాలు అభివృద్ధికి శిక్షణ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వరంగంలో వలె ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు జరిగేటట్లు చూడాలి. బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించాలి. స్టార్టప్, చిన్నచిన్న పరిశ్రమల స్థాపనలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకేషనల్ కోర్సులు అందుబాటులోకి తేవాలి. వీరికి అనుకూలంగా పని గంటలు ఏర్పాటు చేయాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. మీడియా, సమాజం కూడా దివ్యాంగులకు బాసటగా నిలవాలి. దేశాభివృద్ధిలో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించడం ద్వారా సమ్మిళిత అభివృద్ధి మరింత మెరుగ్గా ఉంటుంది. ●

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయసేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీనవర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తిచేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం. విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతివ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలు చేసేవిగా ఉండాలి. మేలు చేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్లు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగదారునికి విన్నవించుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కుతో అవసరాలు తీర్చడమే కాకుండా దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కుతో అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ చేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు కూడా ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల ఆసక్తిని వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం, వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తులోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగదారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం, వినియోగదారుల విద్యాహక్కుతో వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మంది మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుత ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్‌లో, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దినివల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కురక్షణ కోసం కొత్తచట్టాల అవశ్యకత ఏర్పడింది. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో అతి తక్కువ రుసుముతో దళారుల ప్రమేయం లేకుండా జిల్లా,రాష్ట్ర జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దానిస్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020జులై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా వేర్వేరుస్థాయిల్లో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థ ఏర్పాటుకు మార్గం సుగమంచేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసి జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం,ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తుఅనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటుచేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం.ఈ కోర్టునే రాష్ట్రసంఘంగా కూడా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసి వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం,అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పనిచేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు,విచక్షణాధికారాలు కల్పించారు.ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు.నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలుశిక్షను, పది లక్షల రూపాయల వరకు జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభై శాతం లేదా రూ. 25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలోఉన్న 30రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తోపాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేళ్లకు బదులు నాగేళ్లకు కుదించారు. గరిష్ట వయస్సు 65 ఏళ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ ఆథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కు పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యపుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య,చట్టం,ప్రాధాన్యం,అమలుపై గురించి తెలియ చేయాలి. ●




# ప్రజావాక్కు

## పార్టీల తీరు విడ్డూరం!

**రాష్ట్రంలో** ఎన్నికల ప్రచార హడావిడి కొనసాగుతోంది. ఆయా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల నుంచి ఓట్లు రాబట్టే ప్రయత్నంచేస్తున్నాయి.ఇందులో అధికార పార్టీ నాయకులు పెన్షన్‌వస్తుందా? రైతు బంధు, రైతు బీమా అందుతుందా అని అడుగుతున్నారు. ప్రతిపక్ష, విపక్షాలు మాత్రం గెలిచాక మేము అది చేస్తాం, ఇది చేస్తాం అంటున్నాయి. అదే విధంగా గ్యాస్ రూ.500కే ఇస్తామని ఓ పార్టీ, రూ.400కే అందిస్తామని కొన్ని పార్టీలు ప్రగల్భాలు పలుకుతున్నాయి. కానీ ఇక ఇంట్లో ఎంతమంది విద్యావంతులున్నారు? ఎందరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది? రైతులు, చేనేతలు ఉన్నారా? వాళ్లు ఎవరైనా ఆత్మహత్య చేసుకున్నారా? అని ఎందుకు అడగడం లేదు? అసలు ఇలాంటివి ఏవైనా ఆరా తీస్తున్నారా?

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

**విజయవాడ** పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధాకరం. ప్లాట్‌ఫాంపై ఉండాల్సిన బస్సు ప్రయాణికులు వేచిఉండే ప్రాంగణంలోకిదూసుకురావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. క్షణాల వ్యవధిలో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంవారిలో ఏడునెలల చిన్నారి కూడా ఉండడం కలిచి వేస్తుంది. శిక్షణ ఎంతో అనుభవం కలిగిన డ్రైవర్లు ఉన్నప్పటికీఇటువంటి ప్రమాదం జరగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాధిత కుటుంబాలను ఆర్టీసీ అన్ని విధాల ఆదుకోవాలి. ఆర్థిక సాయం అందించడమే కాక కుటుంబంలో ఒకరికి సంస్థలో ఉద్యోగం కల్పించే అవకాశాలను పరిశీలించాలి. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. ప్రయాణికులకు అన్ని సౌకర్యాల కల్పనతోపాటు భద్రత కూడా ఆర్టీసీ మీదనే ఉందన్న విషయాన్ని గ్రహించాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పెరుగుతున్న మోసగాళ్లు

**తెలంగాణ** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలో రెండవ వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వివాహం అయినా కూడా భార్య ఉండగానే మరొక అమ్మాయితో రెండవ వివాహంచేసుకుంటున్నారు. ఈ విషయం స్థానిక పోలీసు స్టేషన్ ఎసిపి జిల్లా స్థాయి పోలీసు అధికారుల దృష్టికి వచ్చినా మోసగాళ్లు పట్టించుకోవడం లేదు. వీరిపై దిశా చట్టం,నిర్భయ చట్టం, గృహహింస చట్టం కింద కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

## నిబంధనలు పాటించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో ఈ నెల30వ తేదీన శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి.ఎలక్షన్స్‌లో పోటీచేస్తోన్న అభ్యర్థులందరూ నామినేషన్లు వేయడం ప్రారంభించారు. కేంద్రఎన్నికల సంఘం ఈసారి ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారికి నేరచరిత్ర ఏమైనా ఉంటే అందుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి.అలాగే అన్ని వార్తాపత్రికల్లో యధాతథంగా ప్రజలందరికి తెలిసే విధంగా వాటిని ప్రచురించాలని పేర్కొంది. దీనివల్ల ఓటు వేసే వారందరికీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న అభ్యర్థుల నేర చరిత్ర తెలుస్తుంది. ఎన్నికల ప్రచారం చేసే వారందరూ ప్లాస్టిక్‌తో తయారు చేసిన జెండాలను, పార్టీ కండువాలను వాడకూడదని సిఈసి తెలిపింది. ఇప్పటికే విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం నిత్యం పెరుగుతూ వస్తోంది. కావునా కేంద్ర ఎన్నికలసంఘం రూపొందించిన ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అభ్యర్థులందరూ పాటించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## ఎన్నికల సమరం

**ఈనెల** 30న తెలంగాణలో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల హడావుడిలో ఉన్నారు. ఇదివరకు ప్రజలను పట్టించుకోనివారు, వారి ఇబ్బందులను గమనించనివారు ఇప్పుడు విపరీతమైన ప్రేమను ఒలకబోస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి పార్టీలన్నీ పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. రాజకీయ పక్షాలు అట్టహాసంగా తమతమ ప్రచార కోలాహలాన్ని ప్రారంభించాయి. అయితే రాష్ట్రానికి నేడు కావాల్సింది సుస్థిర ప్రభుత్వం. ఏ పార్టీ అయినాసరే నిలకడగా ఉండి, అయిదేళ్లు పరిపాలించే ప్రభుత్వం రావాలి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి. అందుకు దృఢమైన ప్రభుత్వం కావాలి. అందుకు వీలుగా ప్రజలు తమ తీర్పునివ్వాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## క్రీడా స్ఫూర్తి పెరగాలి

**ఇటీవల** కాలంలో మనదేశంలో ఏ క్రీడలోనైనా మనదేశమే గెలవాలి. ముఖ్యంగా క్రికెట్‌లో అని అభిమానులు ఎదురు చూడడం సబబుకాదు. ఎప్పుడూ మనదేశమే ఎలా గెలుస్తుంది. మనదేశం గెలవాలి అనుకుంటే తప్పులేదు. కాని ఆ అభిమానం వెర్రితలలు వేయరాదు. క్రీడలు ఇతర దేశాల మధ్య స్నేహ సంబంధాలు బలపడడానికే కాని ఏ దేశం గెలిచినా మనం ఆనంద పడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

09-11Pg5exHMNWJQE:Layout 1 1/1/02 6:06 AM Page 1



# 50 వేల మందికి నాలుగే టాయిలెట్లు



## గాజా శిబిరాల్లో దీనస్థితి!

**టెల్‌అవీల్, నవంబరు 8:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న ప్రతిదాడులతో పాలస్తీనియన్లు విలవిల్లాడి పోతున్నారు. ఇప్పటికే 10వేల మంది మృత్యువాత పడగా వేల మంది తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడు తున్నారు. లక్షల మంది నిరాశ్రయులతో దక్షిణ గాజాలోని శిబిరాలు నిండిపోతున్నాయి. ఈ క్రమంలో తమ ప్రాణాలు పోతాయని తెలిసినా పాలస్తీనా వైద్యులు, నర్సులు అక్కడే ఉంటూ యుద్ధక్షేత్రంలో సేవలందిస్తున్నారని, వారే నిజమైన హీరోలని అమెరికాకు చెందిన ఓ నర్సు పేర్కొన్నారు. గాజాలో మొన్నటి వరకు సేవలందించిన ఆమె అక్కడ ఎదురవుతోన్న సవాళ్లు, పౌరుల దీనస్థితి గురించి ఓ ఇంటర్వ్యూలో వివరించారు. దక్షిణ గాజాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఖాన్ యూనిస్ కేంద్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. దాదాపు 50 వేల మంది ఉంటే నాలుగు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయి. రోజుకు నాలుగు గంటలు మాత్రమే నీటిని సరఫరా జరుగుతోంది. ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పిల్లల్ని వెంటనే డిశ్చార్జి చేయాల్సి వస్తోంది. దాంతో కాలిన గాయాలు, స్వల్పంగా కాళ్లు, చేతులు విరిగిన చిన్నారులు అటూ ఇటు తిరుగుతుండటం కలచివేస్తోంది. సాయం కోసం వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నప్పటికీ వైద్య పరికరాల సరఫరా లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. నీరు, ఆహారం ముప్పు మాకూ ఏర్పడింది. స్థానిక సిబ్బంది రక్షించకపోతే మేముచనిపోయేవాళ్లం. మేమున్న ప్రాంతాల మీద కూడా దాడులు జరుగుతున్నాయి. గాజాలో సురక్షిత ప్రదేశమంటూ ఏదీలేదు. ప్రతిచోట బాంబులు కురిపిస్తున్నారు. ఆసుపత్రులు మొత్తం నిండిపోతున్నాయి. అయినప్పటికీ పాలస్తీనా సిబ్బంది మాత్రం అక్కడే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. భీకర దాడుల్లో చనిపోయే ప్రమాదం ఉందని తెలిసినా సాధ్యమైనంత మంది ప్రాణాలు కాపాడేందుకే మొగ్గుచూపుతున్నారు. వాళ్లే నిజమైన హీరోలు అని అమెరికన్ నర్సు వివరించారు. అమెరికాకు చెందిన ఎమిలీ కల్లాహన్ సంక్షోభ సమయాల్లో మానవతా సేవలందించే డాక్టర్స్ విత్‌ఔట్ బార్డర్స్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం సంక్షోభం నెలకొన్న గాజాలోని అనేక ప్రాంతాల్లో 26 రోజులపాటు సేవలందించారు. తాజాగా అక్కడ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారడంతో వారిని అక్కడ నుంచి తరలించారు. దీంతో ఆమె తిరిగి అమెరికాకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే సిఎన్‌ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె గాజాలోని దీనస్థితిని వివరించారు. ఇదిలా ఉంటే దాదాపు 23 లక్షల జనాభా కలిగిన గాజాలో ప్రస్తుతం 70శాతం మంది ఐక్యరాజ్యసమితి శిబిరాల్లో తలదాచుకున్నారని, సరైన సదుపాయాలు లేక అక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఐక్యరాజ్యసమితి శరణార్థి విభాగం వెల్లడించింది.



## ఢిల్లీలో తీవ్ర వాయుకాలుష్యం

### పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశరాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజాగా కీలక ప్రకటన చేసింది. రాజధానిలో తీవ్ర వాయుకాలుష్యం నేపథ్యంలో ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటిస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. సాధారణంగా ఢిల్లీలో పాఠశాలలకు శీతాకాల సెలవులు జనవరిలోఇస్తుంటారు. అయితేఈసారి తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ముందుగానే ప్రకటించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. కాలుష్యానికి తోడు పెద్ద ఎత్తున పొగమంచు నగరాన్ని కమ్మేస్తోంది. దీంతో నగరంలో గాలి నాణ్యత భారీగా పడిపోయింది. పంజాబీ బాగ్‌లో గాలి నాణ్యత సూచీ 460కి చేరింది. ఆనంద్ విహార్‌లో 452, ఆర్‌కెపురంలో 433గా నమోదైందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. ఢిల్లీ అంతటా గాలి నాణ్యత అధ్వాన్నంగా కొనసాగుతోందని పేర్కొంది.

కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలోని గౌతమ్ బుద్ధానగర్, ఘజియాబాద్‌లో ఉన్నత పాఠశాలను ప్రభుత్వం ఇప్పటికే మూసివేసింది. రాబోయే ఆరురోజులపాటు ఢిల్లీలో వాతావరణం మరింత అధ్వాన్నస్థాయికి చేరుకుంటుందని అంచనా. ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని దాంతోకాలుష్యం స్థాయి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే నవంబర్ 10న ఢిల్లీలో తేలిక పాటి వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం పేర్కొంది. 13వ తేదీ వరకు ఉదయం వేళల్లో పొగమంచు పేరుకుపోతుందని పేర్కొంది.

## అమెరికా ప్రతినిధుల సభలో అరుదైన ఘటన

### తోటి సభ్యురాలి ప్రకటన సెన్సార్!

**వాషింగ్టన్, నవంబరు 8 :**పాలస్తీనా మూలాలున్న అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు ఒకరు చేసిన వ్యాఖ్యలను ప్రతినిధులు సెన్సార్ చేసింది. ఇందుకోసం ఓటింగ్ నిర్వహించారు. అమెరికా ప్రతినిధుల సభలో పాలస్తీనా మూలాలున్న ఏకైక సభ్యురాలు రషీదా త్లైబ్ ఇజ్రాయెల్ హమాస్ వార్‌పై మాట్లాడుతూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ దశలో 'నదులనుంచి సముద్రాలవరకు' అనేపదం వాడారు. ఇజ్రాయెల్ నిర్మూలనను సూచించే విధంగా దీనిని వాడారంటూ చాలా మంది సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆమె ప్రసంగాన్ని సెన్సార్ రిపబ్లికన్లు పూర్తితీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా .. 22 మంది డెమోక్రాటిక్ పార్టీ సభ్యుల మద్దతు కూడా లభించింది.

## 'లాఫింగ్ గ్యాస్'పై యుకె నిషేధం!

**యూకే, నవంబరు 8 :**యూకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా లాఫింగ్ గ్యాస్‌గా పిలిచే నైనరటస్ ఆక్సైడ్‌ను వినోదభరిత కార్యకలాపాల కోసం వినియోగించడంపై బ్రిటన్ ప్రభుత్వం బుధవారం నిషేధంవిధించింది. ఆ డ్రగ్‌ను ఉత్పత్తిచేయడం, సరఫరా లేదా విక్రయించడం వంటివి చేస్తే.. జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఆ గ్యాస్ కారణంగా ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉన్న నేపథనయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో సుదీర్ఘ కాలం ఈ పదార్థాన్ని (నైట్రస్ ఆక్సైడ్) వినియోగించడం.. సంఘం వ్యతిరేక ప్రవర్తనకు కారణమయ్యే అవకాశముంది. ఇది కమ్యూనిటీలకు, ప్రజలార్యోనికి ముప్పు దీన్ని మేం అంగీకరించం అని నరబిటన్ పోలీసింగ్ మినిస్టర్ క్రిస్ ఫిలిప్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించారు. వాస్తవం నుంచి దూరం చేసి ఓ భ్రమలో ఉండే అనుభూతినిచ్చే ఈ పదార్థం ఇబ్బందికర ప్రవర్తనలకు ఆజ్యం పోస్తుంది. ప్రజల ఆరోగ్యానికి కూడా ఇది ముప్పుగా మారుతోంది అని యూకే సర్కారు మరో ప్రకటనలో వెల్లడించింది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వచ్చింది. అయితే, ఆరోగ్య సంరక్షణ కోసం, ఇతర పరిశ్రమల్లో చట్టబద్ధంగా నైట్రస్ అక్సైడ్‌ను వినియోగించడంపై ఈ నిషేధం నుంచి మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త నిబంధనల కింద



ఎవరైనా ఈ లాఫింగ్ గ్యాస్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉటుంది. కనిష్టంగా ఒండేళ్ల నుంచి గరిష్ఠంగా 14 ఏళ్లవరకు జైలు శిక్ష పడే అవకాశముంది. బ్రిటన్ ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం.. యూకేలో 16–24 ఏళ్ల వయసు వారు అత్యధికంగా వినియోగిస్తున్న మూడో డ్రగ్ నైట్రస్ ఆక్సైడ్ దీని ఎక్కువగా ఉపయోగించడం వ్లల రక్తహీనత బారిన పడే అవకావమున్నట్లు ఆరోగ్యనిపుణులు వెల్లడించారు. దీని తీవ్రత ఎక్కువైతే నరాలు దెబ్బతినడంతో పాటు పక్షవాతానికి దారితీసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది మార్చిలోనే లాంఫింగ్ గ్యాస్‌ను నిషేధించాలని రిషి సునాక్ ప్రభుత్వం ప్రతిపాదించగా..తాజాగా దీన్ని అమల్లోకి తెచ్చారు. వచ్చే ఏడాది యూకేలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈనిర్ణయం కీలకంగా మారింది.



## మహువాపై సిబిఐ విచారణ

### - బిజెపి ఎంపి ట్వీట్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** రాజకీయంగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోన్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై దర్యాప్తుకు రంగం సిద్ధమవుతోంది. వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని అవినీతినిరోధకసంస్థ లోక్‌పాల్ కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐని ఆదేశించింది. ఈ విషయాన్ని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే ట్విటర్ వేదికగా వెల్లడించారు. నా ఫిర్యాదు ఆధారంగా మహువా పాల్పడిన అవినీతిపై లోక్‌పాల్ సిబిఐ విచారణకు ఆదేశించింది అని దూబే వెల్లడించారు. అదానీ గ్రూప్‌ను, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని నుంచి మహువా రూ.2 కోట్లతోపాటు ఐఫోన్ వంటి ఖరీదైన బహుమతులు తీసుకున్నారని ఇటీవల దూబే లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి చేరడంతో ఆమె కొద్ది రోజుల క్రితం దానిముందు హాజరయ్యారు. అలాగే ఆమె లోక్‌సభ ఐడీని దుబాయ్ నుంచి మరొకరు ఉపయోగించారని దూబేఆరోపించగా ఆ లాగిన్ వివరాలు తానేఇచ్చినట్లు మహువా అంగీకరించారు.

## ఇండోనేసియాను వణికించిన భూ ప్రకంపనలు

**జకర్తా,నవంబరు 8 :** శక్తిమంతమైన భూ ప్రకంపనలు ఇండోనేసియా దీవులను మరోసారి వణికించాయి. వీటిలో కొన్ని రిక్టర్ స్కేలుపై 6.9, 7.0 తీవ్రతతో నమోదు కాగా.. మరో రెండుసార్లు 5.1 తీవ్రతతో సంభవించాయి. ఇలా వరుసగా తీవ్ర స్థాయిలో భూమికంపించినప్పటికీ.. సునామీ ప్రమాదం లేదని ఇండోనేసియా వాతావరణ, భూ భౌతిక విభాగం వెల్లడించింది. అయితే మరిన్ని ప్రకంపనుల వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. భూ కంపం నేథ్యంలో అక్కడ అస్తి, ప్రాణనస్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, మలుకు ప్రావిన్సులోని తువాల్ పట్టణానికి 341కి.మీ. దూరంలో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది.

భూకంప కేంద్రం 10కి.మీ లోతులో ఉన్నట్లు అంచనా. అదే ప్రాంతంలో మరోసారి 7.0 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం వచ్చింది. అనంతరం 5.1 తీవ్రతతో మరో రెండుసార్లు ప్రకంపనలు వచ్చాయి. ఈ ప్రకంపనుల కొన్ని నిమిషాల పాటు వచ్చినట్లు తనింబర్ దీవుల్లోని గ్రామాల ప్రజలు తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి ప్రమాదం లేదని స్థానిక జాతీయ విపత్తు నియంత్రణ సంస్థ వెల్లడించింది. తనింబర్ దీవులకు సమీపంలో బందా సముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఇదిలా ఉంటే సుమారు 27కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాను భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటాలు వెంటాడుతూనే ఉంటాయి. రింగ్ ఆఫ్ ఫైర్‌గా పిలిచే అగ్ని పర్వతాల జోనల్‌లోఈ ప్రాంతం ఉంటుంది. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పటిన భూకంపంతో హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ అనేక దేశాల్లో తీవ్రవిషాదంనింపింది. ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

## కర్ణాటకలో కాలువలో పడిన కారు

### అయిదుగురు మృతి

**బెంగళూరు, నవంబరు 8:** కర్ణాటకలో ఘోర ప్రమాదం జరిగింది. మాండ్య జిల్లాలోని పాండవపుర సమీపంలోని కాలువలో కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు మరణించారు. విశ్వేశ్వరయ్య కాలువలో బుధవారం కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు వ్యక్తులు మరణించారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలానికిచేరుకున్న సహాయ సిబ్బంది కాలువ నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులందరూ తుముకూరు జిల్లాలోని తిప్తూర్‌కు చెందిన వారని పోలీసులు వెల్లడించారు.

మైసూర్‌లో జరి గిన ఓ ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయింది. బాధితుల స్వస్థలం తుమూకూరు జిల్లాలోని తిపతూర్ కాగా, వారంతా ప్రస్తుతం భద్రావతిలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు.

## వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ సక్సెస్

**ముంబయి,నవంబరు 8 :** దేశంలోని పలు నగరాల్లో త్వరలో 'వందే సాదారణ్ ఎక్స్‌ప్రెస్'లు పరుగులు తీయనున్నాయి. తాజాగా నిర్వహించిన ఈ రైలు ట్రైల్ రన్ విజయవంతమైంది. భారతీయ రైల్వే నూతనంగా ప్రవేశపెట్టబోతోన్న వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ విజయవంతమైంది. ముంబయి నుంచి బయలుదేరి రైలు ఎటువంటి ఆటంకాలు లేకుండా అహ్మదాబాద్ చేరుకుందని అధికారులు ప్రకటించారు. ఈట్రయల్ రన్‌కు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. పలువురు రైల్వే ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ బోగీలతో కూడిన వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వాటితరహాలోనే వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్‌లను రూపొందించారు. కాకపోతే ఇవి పూర్తిగా నాన్ ఏసీ బోగీలను కలిగి ఉంటాయి. మొత్తం 22 కోచ్‌లతో కూడిన ఈ నూతన రైళ్లలో స్లీపర్, జనరల్ క్లాస్‌లు ఉంటాయని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీటిలో సిసి టివి



కెమెరాలు అమర్చారు. పొంచి ఉన్న ప్రమాదాల గురించి ముందుగానే అప్రమత్తం చేసేందకు భద్రతా సెన్సార్లను ఏర్పాటు చేశారు. వందే సాధారణ్ రైళ్లకు రెండు చివరల ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యవంతంగా ప్రయాణం చేయొచ్చు గరిష్ఠ వేగం130 కిలోమీటర్లు కావడంతో 500 కిలోమీటర్లకు పైగా ఉండే మార్గాల్లో ప్రయాణం సమయం ఆదా అవుతుంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల గుండా ఈ వందే సాధారణ్ రైళ్లపరుగులు తీయనున్నాయి. ముంబయి–న్యూఢిల్లీ, పట్నా–న్యూఢిల్లీ, హౌవ్ డా–న్యూఢిల్లీ, హైదరాబాద్–న్యూఢిల్లీ, ఎర్నాకులం–గుహవాటి మార్గాల్లో వాటిని ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దశలవారీగా ఈ సర్వీసులను పెంచేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

## క్షమాపణలు చెప్పిన నితీశ్ కుమార్

### జనాభా నియంత్రణ వ్యాఖ్యలపై దుమారం

**పాట్నా,నవంబరు 8 :** తన వ్యాఖ్యలు వివాదస్పదం కావడంతో బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ స్పందించారు. తన వ్యాఖ్యలతో తప్పుడు సందేశం వెళ్లి ఉంటే క్షమించాలని కోరారు.జనాభా నియంత్రణ విషయంలో మహిళ విద్యకున్న ప్రాముఖ్య తను ప్రస్తావిస్త బీహార్ సీఎం నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బిజెపి నేతలతో సహ పలువురు నేతలు ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖా శర్మ స్పందిస్తూ.. నీతీశ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. నా వ్యాఖ్యలకు క్షమాపణ చెప్తున్నారు. నామాటలతో తప్పుడు సందేశం వెళ్లిఉంటే వాటి వెనక్కి తీసు కుంటా అని అన్నారు. ఇటీవల బీహార్‌లో నిర్వహించిన కుల గణనకుసంబంధించిన నివేదికను మంగళ వారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ.. 'భర్తల చర్యల వల్ల జననాలు పెరిగాయి. అయితే చదువుకున్నమహిళకు భర్తను ఎలా



నియంత్రించాలో తెలుసు. అందుకే ఇప్పుడు జననాల రేటు తగ్గుతూ వస్తోంది అని మాట్లాడారు. దీనిపై బీజేపీ స్పందించింది.

నీతీశ్ తన వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య హుందాతనాన్ని దెబ్బతీశారని విమర్శించి అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఆయన మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు కనపడుతోంది. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేసి, వైద్యుడిని సంప్రదించాలి' అని పేర్కొంది.


## పాలస్తీనా అధినేత అబ్బాస్ కాన్వాయ్‌పై దాడి

### ఆ వార్తలు అవాస్తమన్న పాలస్తీనా దళాలు



**రఫా,నవంబరు 8 :** పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ కాన్వాయ్‌పై వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలోని మిలిటెంట్ గ్రూపు దాడి చేసినట్లుగా అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఆ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలు తెలిపాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో పర్యటిస్తున్న అబ్బాస్ కాన్వాయ్‌పై 'సన్స్ ఆఫ్ అబు జందాల్ అనే మిలిటెంట్ గ్రూపు దాడి చేసిందని పలు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో దాడికి సంబంధించిన దృశ్యాలు అంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పాలస్తీనా దళాలు స్పందించాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో డ్రగ్స్ ముఠాకు, పాలస్తీనా దళాలకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌తో భేటీ అనంతరం.. కాల్పులు జరుగుతున్న ప్రాంతం గుండా మహమూద్ అబ్బాస్ కాన్వాయ్ వెళ్లడంతో ఆయనపై దాడి జరిగిందనే వార్తలు వెలువడ్డాయి. ఈ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలువెల్లడించాయి. గతవారం గాజాలో పరిస్థితులపై చర్చించేందకు పాలస్తీనా అధ్యక్షుడితో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ భేటీ అయ్యారు. ఈసమావేశంలో గాజపైదాడులను ఇజ్రాయెల్ తక్షణ ఆపాలని అబ్బాస్ కోరారు. అయితే, హమాస్‌ను నాశనం చేసేంతవరకు దాడులను ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజినమణన నేతన్యాహు స్పష్టం చేసిన తెలిసిందే.

## ఆస్ట్రేలియాలో లక్షమందికి కమ్యూనికేషన్లు బంద్!




**క్యాన్‌బెర్రీ ,నవంబరు 8 :** ఆస్ట్రేలియా రెండో అతిపెద్ద టెలికామ్ కంపెనీలో తీవ్రమైన సాంకేతిక సమస్య తలెత్తింది. లక్షమందికిమొబైల్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. సమయం గడుస్తున్నా.. సమస్య కారణం మాత్రం గుర్తించలేకపోయారు. ఆస్ట్రేలియా టెలికామ్ దిగ్గజం ఆప్టస్‌లో తీవ్ర సాంకేతిక సమస్య ఎదురైంది. ఫలితంగా లక్షల మందికి ఇంటర్నెట్, మొబైల్ సర్వీసులు నిలిచిపోయాయి. ఆస్ట్రేలియాలో రెండో అతి పెద్ద టెలికామ్ సంస్థ ఇదే. దీనికి దాదాపు కోటిమంది కస్టమర్లు ఉన్నారు. ఇక వందల సంఖ్యలో కంపెనీలతో ఇది వ్యాపారం చేస్తోంది. తాజాగా కమ్యూనికేషన్లలో ఇబ్బందులతో ట్రాన్స్ ఫోర్ట్ రంగం, వైద్యశాలల్లో, చెల్లింపుల వ్యవస్థల్లో సమస్య మొదలైయ్యాయి. ఈ సాంకేతిక సమస్యకు కారణం ఏంటనేది ఆప్టస్ వెల్లడించలేదు. సైబర్ దాడి అనడానికి ఆధారాలు ఏమీ లేవని పేర్కొంది.

ఆప్టస్ నెట్‌వర్క్‌పై ఆధారపడిన ఇతర సర్వీసు ప్రొవైడర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీటిల్లో ఆమైసిమ్, ఆసీ బ్రాడ్ బ్యాండ్, మూసే మొబైల్స్ వంటివి ఉన్నాయి.గతేడాది ఈ సంస్థకు చెందిన డేటా లీకైంది.ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్దడేటా లీకైంది. ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్ద డేటా లీక్‌గా నిలిచింది. అప్పట్లో దీనికి సైబర్ దాడే కారణమని అనుమానించారు. తాజాగా ఆప్టస్‌లో సోమవారం మధ్యాహ్నాం సాంకేతిక సమస్యను గుర్తించారు.దాదాపు ఏడు గంటల తర్వాత కంపెనీ సీఈవో కెల్లీ బాయర్ రోస్మరిన్ నుంచి తొలి అప్‌డేట్ వచ్చింది. సమస్య ఏమిటో అర్థంకావడం లేదని ఆయన వెల్లడించారు. 'మా బృందాలు సమస్య పరిష్కరించడానికి విభిన్న కోణాల్లో ప్రయత్నాలు చేస్తున్నాయి. సర్వీసును బ్యాకప్ చేసేవరకూ మా బృందాలు అవిశ్రాంతంగా పనిచేస్తాయి అని కెల్లీ చెప్పారు. ఈ కమ్యూనికేషన్ల అంతరాయంతో దేశ వ్యాప్తంగా చాలామంది అత్యవసర ఫోన్‌కాల్స్ చేయడానికి అవస్థలు పడుతున్నారు. ఆస్ట్రేలియన్ కమ్యూనికేషన్ మంత్రి మిచెల్ రాల్యాండ్ మాట్లాడుతూ' ఈసమస్యపై ఆస్ట్రేలియా ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ఎప్పటి కప్పుడు వారికి అప్‌డేట్లు ఇవ్వాలని కంపెనీని కోరుతున్నా అని పేర్కొన్నారు.

## మానవ అక్రమ రవాణా.. 8 రాష్ట్రాలోఎన్ఐఎ దాడులు

**న్యూఢిల్లీ,నవంబరు 8 :** మానవ అక్రమణ రవాణా కేసు విచారణలో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాడులు చేపట్టింది. మానవ అక్రమ రవాణా కేసుకు సంబంధించి నిందితులు అరెస్టు చేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ దేశ వ్యాప్తంగా దాడులు చేపట్టినట్లు ఎన్ఐఎ ఒక ప్రకటనలో తెలిపింది. మానవ అక్రమం రవాణ కేసులతో సంబంధం ఉన్న మయన్మార్‌కు చెందిన వ్యక్తిని జమ్మూలో ఎన్ఐఎ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక,పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, రాజస్థాన్,హరియాణాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరిలో ఈ దాడులు నిర్వహిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన సోదాల్లో మయన్మార్‌కు చెందిన రోహింగ్యా ముస్లిం జాఫర్ అలామ్‌ను బథిండి ప్రాంతంలో ఉదయం రెండు గంటల సమయంలో ఎన్ఏఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడితోపాటు ఉన్న మరో నింది తుడు




పరారైనట్లు తెలిపారు. మయన్మార్ నుంచి వలస ఇచ్చి రోహింగ్యాలు నివసిస్తున్నప్రాంతాల్లో ఈ దాడులు చేపట్టారు. పాస్‌పోర్టు చట్టాలను అతిక్రమించడం, మానవ అక్రమ రవాళాకు సంబంధించిన నమోదైన కేసుల విచారణలో భాగంగా ఈదాడులు చేస్తున్నట్లు ఎన్ఐఏ తెలిపిన గత నెలలో శ్రీలంకకు చెందిన పలువురిని తమిళనాడు మీదుగా బెంగళూరు, మంగళూరుకు అక్రమంగా తరలించినకేసులో ఇమ్రాన్ ఖాన్ అనే వ్యక్తిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు.

# పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యబృందం అంకితభావసేవలు

## - రెండేళ్లలో 2,030 గుండె శస్త్రచికిత్సలు



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యబృందం అంకితభావ సేవలతో రెండేళ్ళ వ్యవధిలో 2,030 గుండె శస్త్రచికిత్సలు పూర్తిచేశారని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితెలిపారు. అదేవిధంగా ఎనిమిదిమందికి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయగా ఏడు విజయవంతమై ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపిల్లల కోసం ఆస్పత్రి ఉండాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2021 అక్టోబర్‌లో ఆస్పత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. పద్మావతి హృదయాలయం ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో 15మంది వైద్యబృందం, నర్సుల బృందం కలసి ఎంతో అంకితభావంతో రోగులకు సేవలందిస్తున్నారని తెలిపారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో బుధవారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్, ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సౌమ్య కస్తూరి, డాక్టర్ గణేశ్‌తో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆస్పత్రి అభివృద్ధిపై, మెరుగైన వైద్యసేవలపై మీడియాప్రతినిధులకు వివరించారు. టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చేసిన శస్త్రచికిత్సల్లో 95శాతం విజయవంతంగా ఉందని తెలిపారు. సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ ఆస్పత్రిగా ఇటీవల అవార్డు కూడా లభించిందన్నారు. ఆరోగ్యశ్రీతోబాటు కేంద్రప్రభుత్వ హెల్త్‌స్కీమ్ క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోజుల వయసు వున్న చిన్నపిల్లల నుండి పెద్దల వరకు సంక్లిష్టమైన గుండె సమస్యలకు నిపుణులైన వైద్యబృందంతో విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ ఖర్చుతో కూడిన హైరిస్క్ఆపరేషన్లకు కూడా ముఖ్యమంత్రి రిలీఫ్‌ఫండ్ , ఎస్వీప్రాణదాన ట్రస్టు క్రింద గుండెవైద్యం అందిస్తున్నామని ఇఒ తెలిపారు. ఓపన్‌హార్ట్‌సర్జరీ అవసరం లేకుండా నరంద్వారా కవాటాలు మార్చడం, ధమనుల శస్త్రచికిత్సలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారన్నారు. త్వరలో 350 పడకలతో సూపర్‌స్పెషాలిటీ చిన్నపిల్లల ఆస్పత్రి నిర్మాణం పూర్తికానుందని ,ఇక్కడ కిడ్నీ, మెదడు, బోన్‌మ్యారో తదితర చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని విభాగాలకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంటుందని వివరించారు. రాయలసీమప్రాంతంలో అవయవమార్పిడిపై అవగాహన పెరగాలని, అవయవమార్పిడికి ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి సూచించారు. అనంతరం గుండె మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని విజయవంతంగా కోలుకున్న కర్నూలుకు చెందిన కోటేశ్వరరెడ్డి(32), గుంటూరుకు చెందిన సుమతి(31), కైకలూరుకు చెందిన కరుణాకర్(39)తో ఇఒ మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవలు,సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# యాంటిబయాటిక్స్ విచ్చలవిడి వాడకం ప్రమాదకరం

## - ప్రపంచవ్యాప్తంగా ఎఎంఆర్ ప్రమాద ఘంటికలు

## - ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ అంతర్జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు వెల్లడి

**మంగళగిరి,నవంబర్ 8,ప్రభాతవార్త :** అన్ని దేశాల్లోనూ విచ్చలవిడిగా యాంటిబయాటిక్స్ వాడకం పెరిగిపోతుందని దీనివల్ల జాతి మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని బయోలాజికల్ సైన్సెస్ విభాగంలో పేరొందిన పలువురు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు.ప్రపంచ వ్యాప ్తంగా యాంటి మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ప్రమాద ఘంటికలు మోగిస్తుందని దీన్నుంచి బయట పడేందుకు ప్రత్యామ్నాయ మార్గలను అన్వేషించాలని అభిప్రాయపడ్డారు.ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి యాంటిబయోటిక్స్ వాడకం,ప్రత్యామ్నాయ మార్గాలపై అంతర్జాతీయ సమ్మేళనం ప్రారంభమైంది.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును గురువారం ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జ్యోతిప్రజ ్వలన చేసి ప్రారంభించారు.ఆరు దేశాలకు చెందిన 36మంది ప్రఖ్యాత శాస్త్రవేత్తలు సదస్సుకు హాజరై యాంటిబయోటిక్స్ వాడకం ,వ్యాధి నిరోధకత,వివిధ రోగాల నివారణపై సమీక్షించారు.అనంతరం మంగళూర్ నిట్టే యూనివర్సిటీ,ఎఎంఆర్ ఇన్సైట్స్ నెదర్లాండ్ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ జయశీలన్ మురుగయ్యన్ సదస్సు ఏర్పాటుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.యూకే ఇన్నోవేట్,ఏఎంఆర్ ఇన్సైట్స్



(నెదర్లాండ్స్ )గ్లోబల్ ఏఎంఆర్ హబ్ (జర్మనీ) శాస్త్రవేత్తలు పలువురు ఏఎంఆర్ గురించి వివరించి యాంటిబయోటిక్స్ వాడకం పై విస్తృత ప్రచారం అవసరమన్నారు.ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా నుంచి హాజరైన ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ బుర్రి రంగారెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ల సలహా తీసుకొని మాత్రమే అవసరమైన మోతాదులో యాంటిబయోటిక్స్ వాడాలని ,చిన్నచిన్న జలుబు,జ్వరాలకు అవసరం లేదని చెప్పారు.వరల్ ్డ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏటా నవంబర్ 18నుంచి 24వరకు ఏఎంఆర్ పై ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం జరుగుతుందని,ఇందులో భాగంగా భారత్ లోనూ ఎన్విరాన్‌మెంటల్ బయోలాజికల్ సైంటిస్టులు సదసు ్సల ద్వారా ప్రచారం జరుపుతున్నారని వివరించారు.త్వరలో విజయవాడలో జరిగే సమ్మేళనంలో పది సూత్రాలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నామని డాక్టర్ రంగారెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో సదస్సు నిర్వహణ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్,ప్రొఫెసర్ మార్టెన్ వాన్ డొంగెన్ (నెదర్లాండ్స్ ),డాక్టర్ ఇంద్రాణి కరుణసాగర్ (మంగుళూర్)ఎస్‌ఆర్‌ఎం రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజీత్ థాపా,రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి బొత్సకు అస్వస్థత

**విజయనగరం నవంబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అనారోగ్యానికి గురయ్యారు. విశాఖ అపోలో ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న ఆయనకు బైపాస్‌సర్జరీ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అయితే ఈ నెల 9వతేదీన తన చెల్లెలు కుమార్తె వివాహం ఉందని ఆ తరువాత బైపాస్ సర్జరీ చేయించుకుంటానని మంత్రి బొత్స అపోలో వైద్యులకు చెప్పారు. ఈ రోజు విజయనగరంలోని తన నివాసానికి చేరుకుంటున్న బొత్స తన చెల్లెల కుమార్తె వివాహం అనంతరం హైదరాబాద్ వెళ్ళి అక్కడి అపోలో ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకుంటానని ఆయన సన్నిహిత వర్గాలు కుటుంబీకులు తెలిపారు.

# విశాఖ స్టీల్ కార్మికులకు ఉద్యమాభి వందనాలు: టిడిపి నేత లోకేష్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో ప్రజలు సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్.. జగన్ అనే అవినీతి నేర పాలకుడి వల్ల ప్రైవేటు బాట పడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసగా పోరాట కమిటీ చేపట్టిన ఉద్యమానికి వెయ్యిరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా కార్మికులకు ఉద్యమాభివందనాలు అని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాటానికి తెలుగుదేశం పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని లోకేష్ తెలియజేశారు.

# ఓటరు జాబితాలను నాయకులు సక్రమంగా సరిచూసుకోండి: ఆర్డీవో

**శ్రీకాళహస్తి, నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఓటరు జాబితాను పార్టీ నాయకులు సక్రమంగా చూసుకోవాలని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి కోరారు. బుధవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మాత్రమే హాజర య్యారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పట్టణంలోని 35వార్డుల్లో ఓటరు జాబితాను సక్రమంగా పరిశీలించుకోవాలని ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవాలని, మృతులు ఎవరైనా ఉంటే వారిని తొలగించాలని కోరారు. అంతే కాకుండా నియోజకవర్గ పరిధిలోని ఉన్న వారు వారి ఓటరు జాబితాను సక్రమంగా ఉన్నాయో లేవో బూత్ ఇన్‌ఛార్జులు సరిచూసుకోవాలని సక్రమంగా లేనిఓటరు జాబితాలు ఉంటే తమకు పిర్యాదు చేయవచ్చున్నారు. కొత్తగా ఓటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని లేదంటే తహశీల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు పత్రాలు అందుబాటులోఉంటాయని లేదంటే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని వచ్చేనెల 12వ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే పోలింగ్‌బూత్‌లను పరిశీలిస్తున్నామని వివరించారు.

**టపాకాయల దుకాణదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి:** దీపావళి పండుగను పుర స్కరించుకుని బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో రెవెన్యూడివిజన్ అధికారి ఎన్.రవిశంకర్‌రెడ్డి, కమిషనర్ ఎం.రమేష్‌బాబు ఆధ్వర్యంలో టపాకాయల దుకాణ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఏరియా ఆస్పత్రికి వెళ్ళే దారిలోఉన్న ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్నారని ఈఏడాది 14 దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవికాకుండా చెన్నై-శ్రీకాళహస్తిలో రోడ్డులోఉన్న టపాకాయల గోడౌన్, ఇక రిలయన్స్ పెట్రోలు బంకు ఎదురుగా కొత్తగా గోడౌన్‌ను ఏర్పాటు



టపాకాయల దుకాణదారులకు సూచనలిస్తున్న ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి

చేసినట్లు తెలిపారు. గోడౌన్ నిర్వాహకులకు అన్ని అనుమతులు ఉన్నాయా?లేవా అని తెలుసు కున్నారు. లైసెన్సులు లేకుండా గోడౌన్లు నిర్వహిస్తే చర్యలు తప్పవి హెచ్చరించారు. ప్రతి దుకాణం వద్ద రెండు నీటి డ్రమ్ములుఏర్పాటు చేసుకోవాలని దుకాణానికి ముందు మరియు వెనుకవైపు దారి ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్‌వైర్లు ఎక్కడా కూడా కూడా జాయింట్లు లేకుండా చూసుకుని ఎలాంటి ప్రమాదాలు లేకుండా చూసుకోవాలన్నారు.

విద్యుత్ అధికారుల వద్ద నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను పొందాలనానరు. దుకాణం నుంచి 100మీటర్ల వరకు ఎవ్వరు ప్రొగతారాదని 18సంవత్సరాల లోపు చిన్నారులను పనిలో ఉంచుకోరాదని స్పష్టం చేశారు. దుకాణ యజమానులందరు కలసి సెక్యూరిటీని ఏర్పాటుచేసుకోవడంతో పాటు కొనుగోలు దారులు వచ్చే వాహనాలను నియంత్రిం చాలన్నారు. ప్రతి దుకాణానికి బారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణంలో 500కిలోల మించి టపాకాయలు ఉంచరాదన్నారు. కిరోసిన్ మరియు గ్యాస్‌లైటర్లు దుకాణాల్లో ఉండ రాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్‌లు ద్వారకా నాథ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, అర్బన్ ఎస్‌ఐ మణి, అగ్నిమాప సిబ్బంది ఎన్.నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీవిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

## - టిడిపి రీసెర్చ్, కమ్యూనికేషన్ కమిటీ సభ్యుడు గంగాధర్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై టిడిపి రీసెర్చ్, కమ్యునికేషన్ కమిటీ సభ్యుడు టి.గంగాధర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. 'వ్యూహం' చిత్రం ట్రైలర్‌లో బాబు చెప్పిన అబద్ధాలు, వాళ్లు ఎలక్షన్ తర్వాతే తెలుసుకుంటారు.. అని ఆ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో దోచుకున్న సొమ్ము ఎవరి పాకెట్‌లోకి వెళ్లింది.. అని అజ్మల్ అమీర్ అనే పేరుగల నటుడి పాత్రతో చెప్పించారని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను చూపిస్తూ, ఎపుడో కపుడు మీరు కళ్యాణ్‌కు కూడ వెన్నుపోటు పొడుస్తారుగా.. అనే డైలాగ్ వినపడుతుండగా, వాడికంత సీన్‌లేదు. తన్ను తానే పొడుకుంటాడు.. అని బాబు గొంతును అనుకరిస్తూ , ఆయన వేషధారణలో ఉన్న పాత్రదారుడుతో చెప్పించారని పేర్కొన్నారు. పార్టీ అభిమానులు, పవన్ అభిమానుల మనోభావాలను దెబ్బతీసి, వారిని రెచ్చగొట్టి, తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు భంగం కల్గించేలా ఉన్నాయంటూ ఫిర్యాదు చేశారు. ఈమేరకు వ్యూహం మూవీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్‌పై, నటులు అజ్మల్ అమీర్, నటి నటులపైనా సినిమాకు పనిచేసిన 24 క్రాఫ్ట్స్ సిబ్బంది పైనా ఎఫ్ఐఆర్ నమోదుచేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో గంగాధర్ ఫిర్యాదు చేశారు.

# ఎస్సీ.ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు బస్సుయాత్రల పేరుతో నయవంచన!

## రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని ఎటువైపు దారిమళ్లించారు?

## అంబేద్కర్ పేరుతొలగించి 'జగనన్న విదేశీ విద్య'గా ఎందుకు మార్చారు?

## బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లలో కోత

## సిఎం జగన్‌కు టిడిపి నేతల బహిరంగలేఖ

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ.ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను 53 నెలలుగా సొంతకాళ్లపై నిలబడకుండా చేసి, ఇపుడు బస్సుయాత్రల పేరుతో నయవంచన చేస్తున్నది నిజం కాదా? అని తెదేపా పొలిట్ బ్యూరోసభ్యులు కొల్లురవీంద్ర, వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, గుమ్మడి సంధ్యారాణి, శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ సంయుక్తంగా సిఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారు సొంతకళ్లపై నిలబడేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తే, ప్రస్తుతం వారి కాళ్లు విరిచి కట్టుకట్టి మహానుభావులుగా ప్రచారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రూ.3లక్షలు సబ్సిడీతో ఇచ్చిన ఇన్నోవా కార్ల పథకాన్ని రద్దుచేసి, వాహనమిత్ర పేరుతో డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి రెండోవైపు డీజిల్, మద్యం రేట్లు పెంచి, పోలీస్టు, ఆర్టీవో జరిమానాలు, గ్రీన్ ట్యాక్స్ పెంచి ఒక్కో డ్రైవర్ నుంచి ఏడాదికి రూ.లక్షల గుంజుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ రకంగా పేదలను నిదుపేదలకుగా చేసి, ఓటు యంత్రాలుగా మార్చి, ఆధారపడే బిచ్చగాళ్లుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. 'ఆదరణ'తో చేతివృత్తుల వారికి పనిముట్లు అందించి, ఆదాయం పెంచే పథకాన్ని రద్దుచేశారని తెలిపారు.. పైగా మటన్‌మార్టులు, చేపలకొట్లు, 217 జీవోతో వృత్తుల వారి ఉపాధిని దెబ్బతీస్తున్నారని లేఖలోరాశారు.. పారిశ్రామిక రాయితీలు నిర్వీర్యం చేశారన్నారు. కాగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల తరపున అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా? అంటూ లేఖలో నేతలు నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్నిదారి మళ్లించటం వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్, నిరుద్యోగ భృతి లాంటి 120 సంక్షేమ పథకాలనురద్దుచేయటం, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలవారిని అణగదొక్కటం నిజంకాదా? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు చెందిన 14లక్షల ఎకరాల అసైన్డ్ భూముల్ని కబ్జా చేసేందుకు కుట్రలుచేస్తుండటం వాస్తవం కాదా? అంటూ నిలదీశారు. 1.42 లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయకుండా, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను ఉద్యోగాలకు దూరం చేయటం కుట్ర కాదా? అని ప్రశ్నించారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లు కోత కోసి 16,800 మందికి రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారన్నారు.. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను రద్దుచేసి, సుప్రీం కోర్టు వరకు వెళ్లి చీవాట్లు తిన్నారని, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను రద్దుచేశారని పేర్కొన్నారు. చివరికి విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుతొలగించి 'జగనన్న విదేశీ విద్య'గా మార్చి అంబేద్కర్‌ను అవమానించారా?లేదా? అని ప్రశ్నించారు. మద్యాన్ని నిషేధిస్తామని హామీ నిచ్చి, కల్తీ మద్యంతో జేబులు గుల్ల చేశారని, 40లక్షల మంది ఆరోగ్యాలను దెబ్బతీశారన్నారు. 35వేల మంది ప్రాణాలు తీసి,మహిళల మాంగ్యాలను మంటగలిపారన్నారు. అందులో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలే అధికం అన్నది నిజం కాదా? అంటూ పేర్కొన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచారని, ఇసుక ధరలు పెంచి 40లక్షల మంది భవననిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతీశారన్నారు. ధరలు, పన్నులు మోత మోగిస్తూ, ఒక్కో కుటుంబంపై రూ.2.78 లక్షల భారం మోపారని పేర్కొన్నారు. ధరలు, చార్జీల బాధుడుకు అధికరంగా కుంగిపోతున్నది ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలు కాదా? అంటూ ప్రశ్నించారు.. సలహాదారులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్లను సొంతవారికి కట్టబెట్టి ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలను మోసం చేయటం కాదా? అని పేర్కొన్నారు. పై అన్యాయాలనను ప్రశ్నించినందుకు 74 మంది బిసిలను, 28మంది ఎస్సీలను, ముగ్గురు గిరిజనుల్ని, 8మంది మైనార్టీలను దారుణంగా హతమార్చారని, వేలాది మందిపై దాడులు, అక్రమ కేసులతో జైళ్లలో నిర్బంధించటం వాస్తవం కాదా? అంటూ టిడిపినేతలు సిఎం జగన్‌కురాసిన బహిరంగ లేఖలో నిలదీశారు.




# ట్రిపుల్ ఐటిల అభివృద్ధికి కేంద్రం కృషి

## కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవి సిన్హా చౌహాన్

## రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందడం లేదు : పురందేశ్వరి

## కర్నూలు ట్రిపుల్‌ఐటి కళాశాలను సందర్శించిన బిజెపి బృందం

**కర్నూలు, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా కర్నూలు ట్రిబుల్‌ఐటీ డిఎం కళాశాలకు సహకారం అందిస్తోందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవి సిన్హా చౌహాన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి దేవ్ సిన్హా చౌహాన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కర్నూలు నగర శివారులో ఉన్న ట్రిపుల్ ఐటీడిఎం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం కళాశాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.300 కోట్లు అందించిందన్నారు. అదేవిధంగా కమ్యూనికేషన్ శాఖ ఆధ్వర్యంలో 5జి యూజ్ కేస్ ప్రయోగశాలను అందించినట్లు వివరించారు. అంతేకాక భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి కావలసిన సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ డిఎం కళాశాల అభివృద్ధికి కేంద్రం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం లేదని ఆమె విమర్శించారు. 300 కోట్లతో కేంద్రం కళాశాల నిర్మాణానికి కృషి చేయగా... కళాశాలకు అవసరమైన అప్రోచ్ రోడ్డు, కాంపౌండ్ వాల్, నీటి సదుపాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోవడం విచారకరమన్నారు. కళాశాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ వాటాను ప్రజలకు వివరించేందుకే ఇక్కడికి వచ్చామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చడం జరిగిందన్నారు. కళాశాలలో జరిగే రీసెర్చ్ అంశాలలో అభివృద్ధి ఉంటుందన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక విద్యాలయంకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె గుర్తు చేశారు. ఇప్పటికైనా విద్యాలయాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్రప్రభుత్వం అందించి విద్యాలయాల ప్రతిష్ట మరింతగా పెరిగేందుకు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ట్రిబుల్ ఐటీ డిఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఎంపి రఘురామ ఇంప్లీడ్ పిటిషన్‌పై

## వచ్చే వాయిదాల్లో నిర్ణయం: హైకోర్టు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్.అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్లపై నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజు రాష్ట్ర హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేసారు.బుధవారం ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.వచ్చే వాయిదాల్లో ఇంప్లీడ్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు వెల్లడించింది.రఘురామ తరపు న్యాయవాదులు ఉమేష్‌చంద్ర,నర్రా శ్రీనివాసరావు వాదనలు విన్పించారు. కేసు కోర్టు విచారణలో ఉండగా ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్.అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్లు పెట్టడం సివిల్ కాండక్ట్ రూల్స్‌కు వ్యతిరేకమని, కేసులో నేరం నిరూపణ కాలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు.161,164 వాంగ్మూలను బాధ్యతా యుతమైన పదవుల్లో ఉన్నవారు ఎలా బహిర్గత పరుస్తారని న్యాయవాది ప్రశ్నించారు. వాదనలు విన్న ధర్మాసనం ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్. అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పిన వివరాలను ఆంగ్లంలోకి అనువాదం చేసి న్యాయస్థానానికి అందజేయాలని పిటిషనర్‌కు సూచించింది.

### పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ సస్పెన్షన్

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం ఎస్కే యూనివర్సిటీ సమీపంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన లైబ్రేరియన్ భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కొద్దిరోజుల క్రితం సెంట్రల్ స్కూల్‌లో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరుపై పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసభ్యంగా ప్రవర్తించిన తీరు నిజమే.. నిర్ధారించిన తర్వాత భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

# పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తా! ఏం చేస్తావో చేసుకో! :ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** తాను అనుకున్న పని సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని కేశవరం కుర్రవాని మెట్టలో కొండను తొలగించి అక్కడ పేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తానని ఎవరు ఏం పీక్కుంటారో పీక్కోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కపిలేశ్వరపురం వైసిపి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల ముందు హడావిడి కుర్రవాని మెట్ ్టలో 380 మందికి ఎమ్మెల్యే పట్టాలు ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం ఆ పేదలకు మొండి చేయి చూపారని పేర్కొన్నారు. లబ్ధిదారులు తన వద్దకు వచ్చి ఈ పట్టాలు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావడం లేదని, మూర్చబిళ్ళ మాదిరి ఉందని వాపోయారన్నారు. దీంతో తాను ముఖ్యమంత్రి , ఇతర అధికారులతో మాట్లాడి ఆ కొండను తొలగించి మట్టి జగనన్న కాలనీలకు తరలిస్తూ ఉంటే వేగుళ్ళ ద్వయం అడ్డుపడుతున్నారని విమర్శించారు. తాను ప్రజలు నుండి ఎన్నికైన ప్రతినిధి కాదని ముఖ్యమంత్రి ఏరికోరి తనని ఎమ్మెల్సీ చేశారన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రజల ఓట్లతో ప్రతినిధి అయి వారికి ఎలాంటి ప్రయోజనం చేయకపోవడమే కాక పేదలకు అడ్డు పడుతున్నారని విమర్శించారు. తాను ప్రజా పక్షాన నిలిచి వారి సమస్యలను పరిష్కారం చేసు ్తన్నానని పేర్కొన్నారు. ఎన్ని అడ ్డంకులు వచ్చిన కుర్రవాని మెట్ట కొండ తొలగించి జనవరి నాటికి అక్కడ పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ళు నిర్మించి ఇసా ్తనని ప్రకటించారు. దీంట్లో సత్తా ఉంటే ఎవరైనా ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. కుర్రవాని గట్టులోని మట్టి నియోజకవర్గ పరిధిలో చెల్లూరు, వెదురుపాక, ఎన్నో గ్రామాల్లో జగనన్న లేఅవుట్‌ల్లో మెరక పోస్తున్నారని వివరించారు. వేర్వేరు పార్టీల్లో ఉంటూ వారికి వారే కొట్టుకుంటున్నట్లు ముసుగులు వేసిన వేగుళ్ళ ద్వయం తాను వచ్చిన తర్వాత ఆ ముసుగులు తొలగించి అందరూ ఓ గొడుగు కిందకు వచ్చి దుర్మార్గపు ఆలోచనలు చేసు ్తన్నారని ఆరోపించారు. తమ అడ్డాలోకి తోట త్రిమూర్తులును రానివ్వకుండా భయంతో కుట్రలు చేసు ్తన్నారని ఆరోపించారు. తనకున్న ప్రజా బలం ముందు వారి కుట్రలు పనిచేయవని పేర్కొన్నారు. పోలీసులు లేనిదే వేగుళ్ళ జోగేశ్వరరావు కేశవరంలో అడుగుపెట్టే పరిస్తితి లేదని అంతగా ఆయనపై వ్యతిరేకత ఉందన్నారు. ఇప్పుడు దిగజారుడు రాజకీయాలు చేసు ్తన్నారని విమర్శించారు. కేశవరంలో దాదాపు 500 మంది కోడిగుడ్లు, టమాటాలు, చీపుర్ల ్లతో సిద్ధంగా ఉన్నారని అక్కడికి వెళితే తమ పరిస్థితి ఏమిటో తెలిసే పోలీసులు వెళ్ళనీయడం లేదని తాను ఒంటరిగా వస్తానని, వైరివర్గం కలిసి ప్రజా ఎన్నికల క్షేత్రంలో రావాలని సవాల్ విసిరారు. తన గెలుపు కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్త ్తం చేశారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే...

# విజయవంతం చేయండి

**తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంపీ ఎంవివి సత్యనారాయణ వెల్లడి**



11లో

బీహెచ్ఇఎల్-హెచ్పీవీపీ

# తుంగళం గేటును వెంటనే తెరవాలి

**భాజపా ఎంపీ జీవీఎల్ నరసింహారావు డిమాండ్**



విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త

విశాఖపట్నం గాజువాక అసెంబ్లీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తుంగలాం ప్రజల సమస్యను పరిష్కరిచడానికి బిజెపీ మిగతా 11లో



విశాఖ స్టీల్‌ప్లాంట్ రిలే నిరాహార దీక్ష 1000 రోజులు పూర్తి అయిన సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇన్చార్జి తిప్పల దేవన్‌రెడ్డిలు తమ పూర్తి మద్దతును తెలిపారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

1000 రోజుల సందర్భంగా మానవహారం -బంద్ పాక్షికం -మూతపడ్డ విద్యాసంస్థలు

11లో




## జెడ్డంగి పంచాయితీలో పథకాల ద్వారా రూ.15 కోట్లు లబ్ధి

**అవినీతికి తావులేని పాలన : ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి**

11లో



# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



విశాఖసిటీ నవంబర్ 8, ప్రభాతవార్త

విద్యార్థులకు మరెంత విజ్ఞానం కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున ట్యాబ్‌లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ట్యాబులను సవ్యంగా వినియోగించుకొనేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ట్యాబులు వినియోగం పైవిద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఎడ్యుకేటర్‌లు ఐఈఆర్‌పిలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేజిహెచ్‌లో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున**

8లో

# నేరాల నియంత్రణకు సహకరించండి

**అక్రమ రవాణా జరుగుతున్నట్లు అనుమానం కలిగితే సమాచారం ఇవ్వండి -కార్ బైక్ రెంటల్స్ యాజమాన్యంతో సీపీ రవిశంకర్ సమన్వయ సమావేశం**



10లో

ఉక్కు పోరాట సమితి శిబిరంకి వెళ్లి

## సంఘీభావం తెలిపిన గంటా



11లో

నియోజకవర్గం అభివృద్ధిని చూసి

## వైసీపీలో చేరిన టీడీపీ సీనియర్ నాయకులు



11లో

శ్రీప్రకాష్ విద్యానికేతన్

## చిన్నారుల కిడ్స్ డే సంబరాలు




11లో

# తులసీరావు సంస్మరణ దినం కార్యక్రమం



12లో

పలువురు నాయకులు, పెద్దల నివాళి



12వ వార్డులో

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**పాల్గొన్న తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంపీ ఎంవివి**



11లో

19 లక్షలతో 86వ వార్డులో

## మంచినీటి పైపులైనుకు శంకుస్థాపన



11లో

ఉక్కు రక్షణకు... కార్మికుల భవిష్యత్‌కు

## జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సుపరిపాలన జగనన్నతో సాధ్యం -ప్రతిపక్షాలు పిచ్చి పేలాపన మానుకోవాలి : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**



10లో

## హత్యకేసులో ముగ్గురికి యావజ్జీవం

**వివరాలు వెల్లడించిన డీసీపీ-1 శ్రీనివాసరావు**




10లో

# రాజకీయాల్లో ఉన్నంత కాలం జగన్‌తోనే

## -పార్టీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి పనిచేస్తా: ఎమ్మెల్యే గొల్ల బాబురావు




పాయకరావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తనకు ప్రాణంతో సమానమని మంచి చేసినా, చెడుచేసినా తన రాజకీయ చరమాంకం ముగిసే వరకు ఆయనతోనే ప్రయాణిస్తానని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావు ప్రతిజ్ఞ చేసారు. మండలంలోని మంగవరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బాబురావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబాన్ని నమ్ముకుని తాను రాజకీయాల్లోకివచ్చానని అంటు ఆయన , అదేస్థాయిలో రాజశేఖర్‌రెడ్డి కుటుంబం తనకు అండగా నిలుస్తుందన్న ధీమాను ఎమె ్మల్యే బాబురావు వ్యక్తం చేసారు. 2019లో తనకు టిక్కెట్ ఇవ్వద్దని కొంత మంది చెప్పినప్పటికి జగన్మోహనరెడ్డి తనకు నమ్మకద్రోహం చేయకూడదన్న ఉద్దేశ్యంతో తనకు టిక్కెట్ ఇచ్చి ఆదుకునా న్నరన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే బృహత్తర కార్యక్రమాన్ని సాల్మన్‌పేటలో గురువారం మధ్యాహ్నం ప్రారంభిస్తున్నామన్నారు. ఆ కార్యక్రమం ద్వారా జగన్‌రాష్ట్రానికి ఎందుకుఅవసరమో కార్యకర్తలు సభలో ప్రజలకు వివరించాలని కోరారు. మండలపార్టీ అధ్యక్షుడు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ తనకు వైసిపి మండల అధ్యక్షపదవిని అప్పచెప్పిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రచార వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా మాట్లాడుతూ 2019 ఎన్నికల తర్వాత మండలంలోనికార్యకర్తలు అందరిని ఒకే తాటిమీదకు తీసుకువచ్చిన ఘనత నూతనంగా మండలఅధ్యక్షులుగా నియమితులైన చిక్కాల రామారావుదేనని కితాబిచ్చిరు. జడ్పీటిసి లంక సూరిబాబు, ఉప సర్పంచ్ జగతా శ్రీను, పిఎసిఎస్ చైర్‌పర్సన్‌లు దేవరపు రాజేష్‌ఖన్నా, సుందరలత, వైసిపి నాయకుల దేవరపు వెంకటేశ్వరరావు,వంగలపూడి రాము, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# 2024-25 సంవత్సరానికి ఉపాధి పనుల గుర్తింపు



మాకవరపాలెం, నవంబరు 8, ప్రభాతవార్త:

గ్రామీణ ఉపాధి పథకంలో 2024-25 సంవత్సరానికి లేబర్ బడ్జెట్ నిమిత్తం గ్రామల్లో అవసరమైన పనులు గుర్తించడం జరుగుతుందని ఎపిఓ వరలక్ష్మి తెలిపారు. ఈమేరకు మండలంలో ప్రతీ రోజు మూడు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో ప్రజలు ఉపాది కూలీల సమక్షంలో పనులు గుర్తించడం జరుగుతుం దన్నారు. దీనిలో భాగంగా బుదవారం రామన్నపాలెం పైడిపాల జంగాలపల్లి గ్రామాల్లో గ్రామసభలు ద్వారా అవసరమైన పనులు గ్రామస్తుల సమక్షంలో గుర్తించినట్లు ఎంపిఓ తెలిపారు.గ్రామంలో ముందుగా గ్రామ పటం చేసుకొని నివాసగృహాలు పంటపొలాలు సాగునీటి చెరువులు కాలువలు రహదారులు వంటి అవసరాలను గుర్తించడం జరిగింది.ప్రతీ గ్రామంలో జాబ్‌కార్డు దారులందరికి వందశాతం పనికల్పించే విధంగా ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు.గ్రామస్తులు గ్రామంలో అత్యవసరమైనవి, అవసరమైనవి గుర్తించి ముందుగా చేపట్టవలసిన పనులపై గ్రామసభలో చర్చించిడం జరిగింది. మండలంలో గ్రామాలు వారిగా పనులను గుర్తించి, ప్రతిపాధించి పనులు అమోదానికి జిల్లా పి.డి. దుమా అమోదానికి పంపించడం జరుతుందని ఎన్‌అర్‌ఇజిఎస్ ఎపిఓ వరలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధి కూలీలు రైతులు ఉపాధిపథకం టెక్నికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత ఇంట లక్ష బిల్వార్చన

## -దర్శించుకున్న రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు అనిత

పాయకరావు పేట, నవంబర్ 8, ప్రభాతవార్త



పట్టణంలోని టిడీపీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అయ్యప్ప స్వామి మాలాధారకులు వరహాల బాబు ఇంట అయ్యప్ప స్వామీల లక్షబిల్వార్చన పడిపూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. టీడీపి నేత అయ్యప్ప మాలధారకులు వరాలు బాబు ఇంటజరిగే పడిపూజ కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గ టిడీపీ ఇంచార్జ్ వంగలపూడి అనిత దర్శించి సేవించారు. ఆమె వెంట మండల టీడీపీ నాయకులు ఆపార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సహా పట్టణంలోని అయ్యప్పస్వాములు పలురు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రచార రథాన్ని ప్రారంభించిన అనిత



పాయకరావు పేట, నవంబర్ 8, ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు గాను ముందస్తుగా నూతనంగా రూపొందించిన టీడీపీ ప్రచార రథాన్ని పట్టణంలోని దుర్గాకాలనీలో గల శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో వేద పండితుల శాస్త్రోక్త వేదమంత్రాల నడుమ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ వంగలపూడి అనిత టీడీపీ శ్రేణులతో కలసి బుధవారం అట్టహాసంగా ఆరంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆమె ప్రచార రథానికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు , నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పేట పట్టణశాఖ అధ్యక్షులు పెడ్డిరెడ్డిశ్రీను, జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి విలి యంకేరీ, ఎంపిటీసి వేములపూడి అప్పారావు సహా ఆ పార్టీ నాయకులతో ఆమె టెంకాయ కొట్టి ప్రచార రథాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగస్థల కోవిదుడు రావూజీ 85వ జయంతి

జగదాంబ, నవంబర్ 8, ప్రభాతవార్త



రంగసాయి నాటక సంఘం-నాటక గ్రంధాలయం ఆధ్వర్యంలో రంగసాయి నాటక గ్రంధాలయం వేదికగా విశాఖ నాటక రంగ దిశా నిర్దేశకులు, రంగస్థల కోవిదులు రావూజీ 85వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయు రంగస్థల విభాగ అధ్యాపకులు డా.మల్లెలరాజేంద్రప్రసాద్ డా.మరపట్ల భాస్కరరావులకు రావూజీ రంగస్థల పురస్కార ప్రదానం హాజరైె అతిధులు రాచకోండ ఉమా కుమార్‌శాస్త్రి, కెవియస్‌డి ప్రసాద్, కె.సత్యప్రసాద్,యస్.శ్రీధర్, విరి యాల గౌతమ్, యన్ రవికుమార్, కెవియస్‌వి బ్రహ్మాజీ చేతుల మీదుగా జరిగింది.హాజరైన వారంతా రావూజీతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమ సమన్వయకర్తగా సీనియర్ పాత్రికేయులు నాగనబోయిన నాగేశ్వరరావు వ్యవహరించారు.అందరి తరుపున రంగస్థల నట, దర్శకులు కె.వెంకటేశ్వరరావు రావూజీ గురించి ప్రసంగించారు. నగర కళాకారులు, ఎయు విద్యార్థిని విద్యార్థులు అనేక మందికి పాల్గొన్నారు. రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి (ఎవివిఎస్ మూర్తి),జమ్మా చినబాబు, హేమ, శివజ్యోతి,దేవి, బంగార్రాజు,వియ్యపు రామకృష్ణలు సహకరించారు.సంస్థ వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# నర్సంగపల్లి కోపరేటివ్ బ్యాంకులో చోరీకి విఫలయత్నం

## -వాచ్మెన్ కాళ్ళు, చేతులు కట్టి, నోట్లో గుడ్డలు కుక్కి.



కశింకోట, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలలోని నరసింగ పల్లి ప్రాధమిక వ్యవసాయ సహాకార బ్యాంకులో ముగ్గురు చోరులు నైట్ వాచ్మెన్ నక్క కృష్ణని వైర్లతో కాళ్ళు చేతుల కట్టి నోట్లో గుడ్డలు కుక్కి బ్యాంకులు చోరీకి ప్రయత్నించారు. బ్యాంకులో గల సీసీ కెమెరాలకు నల్లరంగు స్ప్రే చేసి సీసీ కెమెరాలు కనిపించకుండా చేసి తలుపులను పగలగొట్టి లోపలకు ప్రవేశించి బ్యాంకు లోపల లాకర్లు ఉండే గది గోడ కు మనిషి దూరపోయే విధంగా రంధ్రం చేసి చోరీకి ప్రయత్నం చేశారు. కానీ లాకర్లో గల నగదు బంగారాన్ని తీసుకెళ్లలేదు వాచ్మెన్ అరుపులకు చుట్టపక్కల వారు ఆళ్లగడ్డ చేయడంతో దుండగలు పారిపోయినట్టు అనుకుంటున్నారు విషయం తెలుసుకున్న బ్యాంక్ చైర్మన్ గండి నాయుడు బాబు కార్యదర్శి అచ్చయ్య నాయుడు పోలీసులకు తెలపడంతో అనకాపల్లి డిఎస్పీ సుబ్బరాజు, కసింకోట ఎస్సై ఏ ఆదినారాయణ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి క్రైమ్ అధికారులకు తెలియజేశారు. అనంతరం క్రైమ్ జిల్లా అడిషనల్ ఎస్పీ భాస్కరరావు సిఐ నీలయ్య ఏఎస్ఐలు భాస్కర్ కుమార్ క్లూస్ టీం అధికారులు ఎస్సై వై త్రివేణి, ఏఎస్ఐ లక్ష్మీనరసింహారావు తదితరులు బ్యాంకులో క్షుణంగా పరిశీలించి వేలిముద్రలు తీసుకున్నారు. చోరులను త్వరలోనే పట్టుకుంటామని అధికారులు తెలిపారు.

# 10న జగనన్నకు చెబుదాం, 'స్పందన'..!

## - జిల్లా స్థాయి అధికారులు హాజరు-ఎంపిడిఓ లాలంసీతయ్య

కొయ్యూరు, నవంబర్ 8, ప్రభాతవార్త



ఈనెల 10న మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో 'జగనన్నకుచెబుదాం' పేరుతో ప్రత్యేకస్పందన కార్యక్రమం నిర్వహణకు జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు జారీచేసినట్లు ఎంపిడిఓ లాలంసీతయ్య బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రత్యేకస్పందన కార్యక్రమం అనంతరం జిల్లాస్థాయి అధికారులు ఆయాశాఖల మండలస్థాయిఅధికారులు,క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా ఈ స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపిడిఓ లాలం సీతయ్య కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దిశ యాప్‌పై అవగాహన



అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త:

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల , మహిళా డిగ్రీ కళాశాల లో బుధవారం మహిళా పోలీసులు దిశ స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా కళాశాలల్లో దిశ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఉమెన్ ఎంపర్‌మెంట్ సెల్ అధ్యక్షులు పి సుందరి రాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని వద్ద విశ ఆప్ ఉండాలన్నారు. మహిళా పోలీసు పద్మ మాట్లాడుతూ దిశ గురించి దిశ ఆప్ ను ఎలా ఉపయోగించాలో విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. కళాశాలలో ఇప్పటి వరకు ఆప్ ను డౌన్‌లోడ్ చేయని నూతన విద్యార్థినీలతో డౌన్ లోడ్ చేయించారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపర్ మెంట్ సభ్యులు వై విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, జి. సంధ్య, ఎస్. అన్నపూర్ణ, మహిళా పోలీసులు కె ప్రియాంక, జెఎం జ్యోతి, టి. కాంతమ్మ, ఎస్. రాజేశ్వరి, ఎస్. భవాని, విద్యార్థునులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అండర్ -14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

## -మూడు రోజుల పాటు నిర్వహణ - 13 జిల్లాల విద్యార్థుల రాక

అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త:

అరకులోయ కంఠంబౌంసుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో నేటి నుండి మూడు రోజులు పాటు అండర్ 14 రాష్ట్ర స్థాయి బాల బాలికల వాలీబాల్ పోటీలు జరగనున్నట్లు స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ బి దయానిధి, ఎస్ జి ఎఫ్ జనరల్ సెక్రటరీ సూరి బాబు, సంయుక్త కార్యదర్శి కిల్లో అప్పలరాజు తెలిపారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ అరకులోయ లో మూడు రోజులు పాటు రాష్ట్ర స్థాయి బాల బాలికల అండర్ 14 పోటీలు జరగనున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు వారు చెప్పారు. అరకులోయలో జరిగే పోటీల్లో ప్రతిభ కనభరిచిన విద్యార్థులను జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మూడు రోజులు పాటు జరిగే వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిధులుగా జిల్లా స్థాయి అదికారులు, నాయకులు పాల్గొంటున్నట్లు వారు తెలియజేసారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సందర్శన

అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త:



అరకులోయలోని నేషనల్ మోడల్ మహిళా డిగ్రీ కళాశాలను బుధవారం దండకారణ్య విమోచన సమితి, దాని అనుబంధ సంఘాలు సందర్శించి, కళాశాలలో నెల కొన్న సమస్యలపై ఆరా తీసారు. ఈ సందర్భంగా డిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు నన్ని జాన్, దండకారణ్య విమోచన సమితి జిల్లా ఉపాధ్యక్షులు కొర్రా ప్రసన్న కుమార్, డిఎల్ఓ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ మొర్థోన్ రమేష్, ఏపి దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎల్‌బి కామేశ్వర రావు, డిఎస్ఓ జనరల్ సెక్రటరీ అంజలిరావు మాట్లాడుతూ కళాశాలలో ఆరు కోర్సులు ఉన్నాయని వీటిలో సైన్స్ కు సంబందించిన ల్యాబ్స్‌తో ముడిపడిన కోర్సులు నాలుగు, ఆర్ట్స్ కు సంబందించిన కోర్సులు రెండు ఉన్నాయన్నారు. కళాశాల ప్రారంభం నుండి అన్ని కోర్సుల్లో సుమారుగా రెండు వందలకు పైనే విద్యార్థులుకు ప్రతి ఏడాది ప్రవేశం కల్పిస్తున్నారని తెలిపారు. అయితే ఏ సబ్జెక్టులో బోధన సిబ్బందిని నియమించ లేదని, కేవలం ఒక్క ప్రిన్సిపాల్‌తో మాత్రమే కళాశాల నడుస్తున్నట్లు వారు తెలిపారు. దీనిపై కళాశాల విద్యార్థులతో మాట్లాడితే వారు కన్నీటితో సమాదానం చెబుతు న్నారని, కళాశాలలో అధ్యాపకులు లేకపోవడం వల్ల తాము చదువుకోలేకపోతున్నామని, గమ్యాన్ని చూపించే దశను పూర్తిగా కోల్పోతున్నామని వారు ఎంతో భాదగా తమ వద్ద వాపోయినట్లు వారు చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం ఈ పరిస్థితులు నెలకొన్నట్లు వారు తెలిపారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకునేలా వ్యవహరించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, అదికారుల తీరుపై హైకోర్టు లో కేసు వేస్తామని వారు తెలిపారు. విద్యార్థులకు ఇప్పటి వరకు జరిగిన నష్టానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. తక్షణమే కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు.

# తోట నగేష్‌ను కలిసిన రాష్ట్ర తెలుగు మహిళ నేత అనిత



పాయకరావు పేట, నవంబర్ 8, ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తుగా రూపొందించిన టీడీపీ ఎన్నికల ప్రచార రథం ప్రారంభించిన వెంటనే తొలిసారిగా రాష్ట్ర తెలుగు మహిల అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు పాయకరావుపే అసెంబ్లీ ఇంచార్జ్ వంగలపూడి అనిత టీడీపీ శ్రేణులతో కలిసి బుధవారం ఆమె పట్టణంలో గల రాష్ట్ర బిజేపి నాయకులు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేస్‌ను తన గృహంలో మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రచార రథం ఆరంభించిన మరుక్షణమే టీడీపీ శ్రేణులతో కలసి మీ ఆశీస్సుల కోసం తమ ఇంటికి వచ్చానని మీ ఇంటి ఆడపడుచుగా భావించి తనను ఆశీర్వదించాలని అనిత బిజేపి నేత నగేష్‌ను విన్నవించుకున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి సహాయసహకారం కావాలని రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు అనిత నగేష్‌ను కోరారు. ఆ తర్వాత ఆమె నగేష్ తో కలిసి తాజా రాజకీయ పరిణామాలు, రాష్ట్రాలంలో రాజకీయ పక్షాల పోకడలు తదితర రాజకీయ కీలక అంశాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో ఆమె వెంటమండల టీడీపీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, నక్కపల్లి మండల టిడిపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆపార్టీ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, గోసల శ్రీకాంత్ , పేట పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను జిల్లా ఎస్సీ సెల్ ప్రదాన కార్యదర్శి విలియం రేరీ చ ఎంపిటీసీ వేముల పూడి అప్పారావు సహా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# కేజిహెచ్‌లో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం

విశాఖసిటీ , నవంబర్ 8, ప్రభాతవార్త

కింగ్‌జార్జి ఆసుపత్రిలో సిఎస్‌ఆర్ బ్లాక్‌లో నిరంతరం విద్యుత్ ఉండేలా సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం సిఎస్‌ఆర్ బ్లాక్‌లో నూతన సోలార్ పవర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకుఅందించే వైద్యసేవలతో పాటు రోగులకు వారి సహాయకులకు అవసరమైన మౌలిక వసతులపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిదని తెలిపారు.

# ముంపు మండలాల ఆదివాసీలకు స్థలాలు కేటాయించాలి

## -ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చింతూరులో ర్యాలీ-ఐటిడిఏ పీవోకి వినతి

చింతూరు, నవంబర్ 8,ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న ఆదివాసిలకు ఎటపాక మండలంలో స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చింతూరులో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఐటిడిఎ వరకు ర్యాలీ నిర్వహించి చింతూరు ఐటడిఎ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించారు. 1/70 చట్టాన్ని పట్టిష్టంగా అమలుచేయాలని, యల్.టి. ఆర్.సత్వరమే పరిష్కంరించాలని,పెసా గ్రామ సభల ద్వారానే అమలు చేయాలని ,జామాయిల్ తోటలు నిలుపుదల చేయాలని,పోలవరం నిర్వాశితులకు ఆర్ అండ్ ఆర్ పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ భద్రాచలం దేవస్దానం భూముల వల్ల గిరిజనేతరుల ఆక్రమణకు గరయ్యాయి అని, ప్రభుత్వ భూముల్లో ఎడెచ్చగా రియల్ ఎస్టేట్ దందా నడుస్తుందని,వడ్డీ వ్యాపారాలు,కౌలురైతుల పేరుతో జామాయిల్ తోటలు,ఇసుక దందా,ఖనిజ సంపద దోపిడికి గురవుతుందని అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వ కోల్పోతున్న ఆదివాసిలను ఆదుకోవటంతో మాత్రం ప్రభుత్వం విస్మరిస్తుందని ఆయన విమర్శించారు. నాయకులు కారం రవి,సోడె నాగమణ,మల్లం ఆనంద్,దుర్గరెడ్డిడ తదితరులు పాల్గోన్నారు.

# ఉజ్వల యోజన పథకాన్ని వినియోగించుకోండి

చింతూరు,నవంబర్ 8, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాం ద్వారా ఉచితంగా అందజేస్తున్న గ్యాస్ కనెక్షన్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కె.చైతన్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు.ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ లేనివారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉంటే నేరుగా ఏదేని గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి కుటుంబ యజమానురాలు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఇంటి చిరునామాకు సంబంధించిన ధృవీకరణ పత్రం ,రెండు పాస్ ఫోటోలతో దరఖాస్తు నింపి అందజేసుకోవాలని కోరారు.

# కూనవరంలో పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో జనంలోకి మనం



కూనవరం, నవంబర్ 8, ప్రభాతవార్త :

పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతూరు డివిజన్ తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ షేక్ అబ్దుల్ అన్నారు. కూనవరంలో బుధవారం రోజున పోస్టాఫీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన జనంతో మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పథకాలను స్థానికులకు వివరించారు. బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన, ప్రమాద బీమా పథకాలు బాగా ఆదరణ పొందాయన్నారు. ప్రజలకు సేవ లను సులభతరం చేసి మరింత చేరువగా తపాలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తపాలాశాఖ డివిజన్ పర్యవేక్షకుడు సబ్ పోస్టుమాస్టర్ సుల్తాన్ అహ్మద్, సిబ్బంది బానోతు కృష్ణ, వీఆర్‌పురం, కూనవరం మండలాల పోస్టల్ సిబ్బంది, స్థానికులు మేరుకుల డైరెక్టర్ దీకొండ గంగాధర రావు, రిటైర్డ్ పోస్టుమాన్ దీకొండ పొలయ్య, బుజ్జిబాబు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్ధి సంఘాల బంద్ విజయవంతం

పాయకరావు పేట, నవంబర్ 8, ప్రభాతవార్త




విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకించడంతో పాటు కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపు మేరకు పేట పట్టణం సహా మండల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రమణ , ఏఐఎస్ఎఫ్ పాయకరావుపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జగదీష్‌ల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బందు విజయవంతమైంది. ఈసందర్భంగా ఆందోళనకారులు ప్రభుత్వ సహా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి బందుకు సహకరించాలని కోరిన మీదట ఆయా పాఠశాల యజమాన్యం, ప్రధానోపాధ్యాయులు సహకరించడంతో అధిక శాతం పాఠశాల మూతపడ్డాయి. ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ వామపక్షాల నేతలు ఇచ్చిన బందు పిలుపును పరిష్కరించుకొని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అప ్పలరాజు ఆదేశాల వరకు పట్టణంలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయగా బందు ప్రశాంతంగా ముగిసింది ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ పాయకరావుపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రమణ మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ చేబట్టిన ఉద్యమం నేటికీ వెయ్యి రోజులు పూర్తయిన సంధ్బంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలన్న ఉద్దేశంతో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బందుకు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన హామీలలో భాగంగా కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యధోరణి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ అంశాల పైన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని ఏఐఎస్ఎఫ్ పాయకరావుపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జగదీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రమణలు ఆరోపింపచారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు చైతన్య,నాగ దుర్గఏసు, ఎస్ఎఫ్ఐడివిజన్ నాయకులు అభి, శ్రీను ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ సీజ్



## -పోలీసుల అదుపులో డ్రైవర్

పాయకరావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని కేశవరం గ్రామం నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్‌చేసిన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్టు సా ్థనిక ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. బుధవారం జరిగిన ఈ నేరానికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే... ఎటువంటి అనుమతులు లేకుండా కేశవరం నుంచి ట్రాక్టర్‌పై ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా ముందుగా అందిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో వెళ్ళిడ్రైవర్ రోకల శివశంకర్‌ను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో అక్రమ ఇసుకతోపాటు ట్రాక్టర్‌ను సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. తదుపరి చర్యలకోసం వాహన రికార్డులను అనకాపల్లి జిల్లా గనులు, భూగర్భ గనుల విభాగం అధికారులకు పంపించినట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

# పల్లెకుపోదాం విజయవంతం చేయాలి: ఎంపిడివో

కొయ్యూరు, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలో ఈనెల 9 నుంచి 23 వరకు వివిధ సచివాలయాల్లో నిర్వహించనున్న 'పల్లెకుపోదాం' కార్యక్రమాలను ఆయా సచివాలయాల పరిధిలోని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంచాయితీ కార్యదర్శులు, సచివాలయసిబ్బంది,గ్రామవాలంటీర్లు సంయుక్తంగా విజయవంతంచేయాలని ఎంపిడిఓ లాలంసీతయ్య ఒకప్రకటనలో కోరారు. కాగా 'పల్లెకుపోదాం' కార్యక్రమం షెడ్యూలును ఈయన ఈ విధంగా ప్రకటించారు. ఈనెల9న చీడిపాలెం, 10న ఆడాకుల,14న బంగారంపేట-1, 15న బూదరాళ్ల, 16న చిట్టింపాడు, 17న కంఠారం, 20న నడింపాలెం, 21న మంప, 22న యు.చీడిపాలెం, 23న ఎం.భీమవరం సచివాలయాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన వివరించారు.

# అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించే దమ్ముందా?



అగనంపూడి, నవంబర్ 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర మంత్రులకు ప్రభుత్వ ఫలాలు అన్నికూడా వారికే దక్కాయని 53నెలలు ఉత్తరాంధ్రని గాలికి వదిలేసి ఎన్నికలు వస్తున్నాయని నేపద్యంలో ప్రజలకు ఏమి మేలు చేశారని చేస్తున్నారని ఏం ముఖం పెట్టుకొని సామాజిక సాధికారత బస్సు యాత్రలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ వైసీపీ మంత్రులను ప్రశ్నించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో విలువైన ప్రభుత్వ భూములను తమ స్వప్రయోజనాల కోసం బ్యాంకులకు తాకట్టు పెట్టేసారని గంగవరం పోర్టును అతి చౌకగా 646కోట్లకు ఆదానికి ధారథత్వం చేసి కంపెనీలో షేర్లు రూపంలో కమిషన్ రూపంలో దోచుకు తిన్నారని వేయి రోజులుగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ కుటుంబ సభ్యులు వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు పోర చేస్తున్నఅనకాపల్లి జిల్లాలో ఎన్నికలకు ముందు షుగర్ ఫ్యాక్టరీల ను ఆధునికరణ చేసి రైతులు కార్మికులు, ఉద్యోగస్తులు జీవితాల్లో వెలుగులు చూపిస్తామన్న చెప్పిన పెద్ద మనుషులు వారికి చెల్లించవలసని బకాయిలు కూడా చెల్లించలేని అసమర్థ మంత్రులుగా గుడివాడ అమర్నాథ్ బూడి ముత్యాలనాయుడు మిగిలిపోతారని అన్నారు.విశాఖ జిల్లా కరువు జిల్లాగా ప్రకటించే దమ్ము ఈ మంత్రులకు ఉందా అని ప్రశ్నించారు. సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు, తదితరులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## 12వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### -ముఖ్యఅతిథులుగా మేయర్ హరివెంకటకుమారి, ఎంపి ఎంవీవీ

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలో గల ఆరిలోవ టీబీ కాలనీ కొండవాలు ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో బుధవారం మెట్ల మార్గానికి సుమారు రూ. 5.20 లక్షల వ్యయంతో జిఐ హ్యాండ్ రైలింగ్ ఏర్పాటుకు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ కలిసి పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖ ఒకటని, ఇక్కడ ప్రజలకు మౌలిక వస్తువుల కల్పనలో వైఎస్సాఆర్ ప్రభుత్వం అధిక శాతం నిధులు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకుల సత్తి మందారెడ్డి, కెన్నటీ సుబ్బారెడ్డి, అల్లంపల్లి రాజబాబు, పి.ఐ. బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల పట్ల సిఎంకి ఎంతో అభిమానం

జగదాంబ, నవంబర్ 8, ప్రభాతవార్త



రాష్ట్ర సరఫరాల శాఖామాత్యులు కారుమూరి నాగేశ్వరరావు కార్యాలయంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ తనకు పదవీ బాధ్యతలు రెండోసారి అప్పచెప్పిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జగన్మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని రాబోయే రెండు సంవత్సరాలలో బాధ్యతగా నిర్వహించి క్రైస్తవుల అందరి అభినందనలు పొందేవిధంగా నావంతు కార్యక్రమాలు క్రైస్తవుల పట్ల చేస్తానని చెప్పారు. ముఖ్యంగా తణుకు పట్టణంలో మంత్రి వర్యులు కారుమూరి నాగేశ్వరరావు క్రైస్తవుల పట్ల ఎంతో అభిమానం, ప్రేమ చూపిస్తూ దైవ సేవకులకు సేవ పురస్కారాలు అందించే విధంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి ఆయన సొంత నిధులతో క్రైస్తవులకు ఈ పురస్కారాలు అందచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కారుమూరి నాగేశ్వరరావుకు డా.జాన్‌వెస్లీ తన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మంజునాథ్ సూర్య,తణుకు మండలపాస్టర్లు అధ్యక్షులు ఒరిగేటి మనోజ్, ఎం.హారతిబాబు , అత్తిలిమండలం నుంచి కె.అగ్నిజ్వాల, రగవరం మం డలం వి.మాణిక్యాలరావు, కొండరాజవరం మండలం నుండి కేశవరం రాజు, తదితరులు హాజరయ్యారు.

## అలరించిన 'గీత్ సంగీత్' సినీ సంగీత విభావరి

జగదాంబ, నవంబర్ 8,ప్రభాతవార్త



గీత్ సంగీత్ సినీ సంగీత సంస్థ వ్యవస్థాపకుడు,గాయకుడు మాజీ ఎడిసిపి మహమ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో 'సామజవరగమనా... పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది.సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన పలువురు గాయనీ, గాయకులు పాల్గొని పలు చిత్రాల్లోని హుషారైన సినీ గీతాలు మధురంగా ఆలపించారు.పౌరగ్రంధాలయంలోని కాన ఫ్రరెన్స్ హాల్ గాయనీ, గాయకులు ఆలపించిన మధురగీతాలకు చప్పట్లు, విజిల్స్‌తో మారుమోగింది.

## కనకమహాలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకుకు బ్యాంకో బ్లూ రిబ్బన్ అవార్డు

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త




కనకమహాలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకుకు బ్యాంకో బ్లూ రిబ్బన్ అవార్డు 2023 లభించింది. ఇటీవల డామన్ డెల్టిన్ రిసార్ట్‌లో జరిగిన బ్యాంకో బ్లూ రిబ్బన్ వేడుకల్లో కనకమహాలక్ష్మీ ఈ అవార్డును పొందింది ఉత్తమ పనితీరును కనబరుస్తున్న సహకార బ్యాంకులను ప్రోత్సహించడానికి ప్రతీ ఏటా బ్యాంకో బ్లూ రిబ్బన్‌ను అవార్డులను ప్రకటిస్తాయి. దీనిలో భాగంగా అవార్డును లభించడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు బ్యాంకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఖాతాదారుల సహకారంతోనే తాము ఈ ప్రగతిని సాధించగలుగుతున్నామని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## 10న సుమధుర స్వరాలు సినీ సంగీత విభావరి

జగదాంబ, నవంబర్ 8,ప్రభాతవార్త

ఘంటసాల సుమధుర స్వరాలు సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ సాయంత్రం 5.45 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో 'మానవుడే మహనీయుడు' శీర్షికన తెలుగు, హిందీ సినీ గీతాలతో మధుర సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు సంస్థ అధ్యక్షురాలు ఎస్.రాజేశ్వరి, ప్రధానకార్యదర్శి పిబి ఖాన్‌లు తెలిపారు. శ్రావ్య సుమధుర గీతాలాపనతో శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని చేసే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రైటర్స్ అకాడమి చైర్మన్ వివి రమణమూర్తి హాజరౌతారని తెలిపారు. విశాఖ నగర కళాకారులు, కళాపోషకులు, కళాభిమానులు, సంగీత ప్రియులంతా ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని పిబి ఖాన్ తెలిపారు.

## టపాసులు పేల్చేటప్పుడు కళ్లజోడు ధరించాలి

### - ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యుడు ముగుందన్ రాజరాజన్

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త

పిల్లలు, పెద్దలందరూ దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు పేల్చేటప్పుడు పటిష్టమైన కళ్ళజోడును ధరించాలని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణుడు ముగుందన్ రాజరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలకు అందకుండా టపాకాయలను దూరంగా ఉంచాలని, టపాకాయలు కాల్చే ప్రదేశంలో బకెట్లతో నీళ్ళు సిద్ధంగా ఉంచుకోవాలని, పొరపాటున కాలితే వెంటనే చల్లార్చుటకు వీలవుతుందని, ఒక వేళ తీవ్రంగా కాలితే ఆ వ్యక్తిని ఒక దుప్పటిలో చుట్టి సమీప ఆసుపత్రికి వెంటనే తరలించాలన్నారు. అదే విధంగా చేతితో పట్టుకొని టపాకాయలు కాల్చకూడదన్నారు. సీసాలు, డబ్బాలలో లేదా తిరగవేసిన కుండల్లో పెట్టి వెలిగించడం అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ మార్గదర్శకాలు పాటించి మీరు దీపావళిని ఆనందంగా హాయిగా జరుపుకోవాలని కోరారు.

## కోస్టల్ వ్యాలీ దివాలి ప్రారంభించిన కోస్టా కాఫీ

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త

దేశంలోని వాణిజ్య పానీయాల వర్గాల్లో ప్రముఖ కాఫీ బ్రాండ్ కోస్టా కాఫీ ప్రఖ్యాత బేకర్ కంటెంట్ సృష్టికర్త అయిన శివేష్ భాటియా సహకారంతో ఈ సంవత్సరం దీపావళి ప్రచారం కోస్టా వాలి దివాళి అనే నూతన ప్రచారాన్ని ప్రారంభించింది. కాఫీ ప్రియుల కోసం మర్చిపోలేని దీపావళి ప్రేరేపిత మెనూని కోస్టా కాఫీ ఆధునిక వినూత్న స్ఫూర్తితో సాంప్రదాయ దీపావళి సారాన్ని సజావుగా కలుపుతూ విశేషమైన అనుభవాన్ని అందిస్తుంది. దీపావళి శక్తివంతమైన రుచులు పండుగ స్ఫూర్తిని స్వీకరించడానికి కోస్టా కాఫీ గర్వంగా బ్లిస్టాచియో రోజ్ పానీయాలను అందజేస్తుంది. సాంప్రదా య భారతీయ మిఠాయ్ నుంచి ప్రేరణ పొంది ఈ అసాధారణమైన సేకరణ సమకాలీన అవతార్‌లో ఈ కలకాలం రుచులను పునర్నిర్మిస్తుందని ఆవిష్కరణలను రూపొందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.


వార్త **రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## 55వ వార్డులో అభివృద్ధి పనులకు కెకె రాజు శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు ధర్మానగర్లో 64 లక్షల 70వేల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ధర్మానగర్ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 55వ వార్డు కార్పొరేటర్ కెవియన్ శశికళ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త , రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని శంకుస్థాపన చేశారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డిఈ భరణి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వార్డు అధ్యక్షులు కెపి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు 55వ వార్డు నాయకులు యడ్ల సింద్దార్ధరాజు, ఎర్రంధశెట్టి శ్రీనివాసరావు, బద్రి, సొండి సురేష్, చిన్నఅప్పారావు, కనకరాజు, లక్ష్మీకరుణ, నాగలక్ష్మి, పెద్దలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ అభిమాని కుటుంబానికి రూ.4.25 లక్షల ఆర్థిక సాయం

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త



ఇటీవల మరణించిన విజయనగరం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ పిన్నింటి కృష్ణ యాదవ్ కుటుంబానికి ఎపి, తెలంగాణ స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్ స ఆధ్వర్యంలో స్టేట్ వైడ్ కన్వీనర్లు అందరూ కలిసి సమకూర్చిన రూ. 4లక్షల 25వేలు ఆర్థిక సాయంను బుధవారం కృష్ణయాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం స్టేట్ వైడ్ ఉత్తరాంధ్ర కన్వీనర్లు నల్లూరు సూర్యనారాయణ నొడగల నాయుడు దుంగా శ్రీధర్ సమక్షంలో ఈ కార్యక్రమంలో జరిగింది. ఈసందర్భంగా స్టేట్ వైడ్ కన్వీనర్ నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ అభిమానులకు ఎల్లప్పుడూ ఎన్టీఆర్ అండదండలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఫ్యాన్స్ కు ఆర్థిక తోడ్పాటు అందిస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరొక స్టేట్ కన్వీనర్ మన్మధరావు ఇటీవల మరణించారని ఆయన కుటుంబాన్ని కూడా సహకారం అందిసు_్తన్నారు. విశాఖపట్నం సిటీ వైడ్ గాజుఆవక ఎన్టీఆర్ ఫ్యాన్స్ నాయకులు నాగిరెడ్డి కనకరెడ్డి వరహాలు, సిహెచ్ రాము, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అగనంపూడి, నవంబర్ 8,ప్రభాతవార్త



కసింకోట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమా లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. కోమటి వీధి వడ్డీ వీధి మర్రిచెట్టు ఏరియాలో 15లోల రూపాయల వ్యయంతో నిర్మించిన డ్రైన్లు, కల్వర్టులను అమర్నాథ్ ప్రారంభిం చారు. అలాగే వెదురపర్తి గ్రామంలో 25లక్షల రూపా యలు నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధన్యాత ఇస్తున్నారని అన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతంలో ప్రజలు అడిగిందే తడవుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా రోడ్లు కాలువల పనులను ఇటీవల కాలంలో ముమ్మరంగా చేపట్టామని అన్నారు.

## వైజాగ్‌లో శ్రీమతి మామ్ 2023 కాంటెస్ట్

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త

ప్రసూతి ఆరోగ్య రంగంలో విశిష్టమైన పేరు కిమ్స్ కడిల్స్ క్లినిక్ డైరెక్టర్ అయిన డాక్టర్ కె శిల్పిరెడ్డి, కార్డ్ లైఫ్ సైన్సెస్ తో కలసి మిస్సెస్ మామ్ యొక్క 7వ సీజన్ ను విజయవంతంగా ప్రదర్శించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈవెంట్ బ్రాహ్మకుమారి మహారాణిపేట, వైజాగ్‌లో జరిగింది. తల్లిదండ్రుల కోసం వారి ప్రయాణంలో ఎదురుచూస్తున్న జంటలకు సాధికారత అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది మిసెస్ మామని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఇప్పటికే హైదరాబాద్‌లో ఆరు విజయవంతమైన సీజన్ లను పూర్తి చేసిందని ఇప్పుడు వైజాగ్‌కు తన పరిధిని విస్తరిస్తోందన్నారు. మిసెస్ మామ్ 2023 గర్భిణీ జంటల ప్రత్యేక అవసరాలు ఆందోళనలను పరిష్కరించడానికి రూపొందించడిందన్నారు. వారికి అమూల్యమైన సమాచారం వనరులు, మద్దతును అందిస్తుందని తెలిపారు.

## జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం చిత్రకళా నిలయం వ్యవస్థాపకులు, సెక్రటరీ బి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు ఉన్నత పాఠశాల 4వ, 6వ, 8వ,9వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. బుధవారం రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డివి.గోపాలకృష్ణ, చైర్మన్ చింతలపూడి వీరబాబుల ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. మన పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభను చాటి బంగారు పతకాలను సాదించడానికి మంచి శిక్షణ ఇచ్చిన చిత్రలేఖన ఉపాద్యాయులు మిరియాల కొండబాబును అభినందించారు.పతకాలు పొందిన టి.హారిక, టి.కామేశ్వరి, టి.సిరివల్లి, ఇ.హాసిప్రియ, కె.వరుణ్ సందీఫ్, పి.పూజాశశివేణి, కె.దేవీశ్రీసౌమ్య, ఇ.వినీలా, జి.మోక్షశ్రీను ఉపాద్యాయులు అభినందనలు తెలిపారు. సిహెచ్.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, సిహెచ్.శివకృష్ణ, కె.సత్యబాబు, జి.వెంకటరమణ, ఇ.జయలక్ష్మి, ఎల్. గంగాభవాని, ఈ.ఏసుకుమారి,ఎం.శాంతిప్రియ, జి.సూర్యనారాయణ, టి.బొజ్జయ్య పాల్గొన్నారు.

## నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యం

### -నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త



నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 2వ జోన్ 12వ వార్డు పరిధిలోని ఆరిలోవ టీబీ కాలనీ కొండవాల్లు ప్రాంత మెట్లు మార్గానికి సుమారు రూ.5.20లక్షలతో జిఐ హ్యాండ్ రైలింగ్ ఏర్పాటు కొరకు పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణితో కలిసి శంకుస్థాపన చేశారు. మేయర్ మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖ ఒకటిని ఇక్కడ ప్రజలకు మౌలిక వస్తువుల కల్పనలో వైయస్సార్ ప్రభుత్వం అధిక శాతం నిధులు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. కొండవాలు ప్రాంతం ప్రజలకు కొరకు రక్షణ గోడ ఏర్పాట్లు మెట్లు మార్గాలకు రైలింగ్, తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యం మొదలైన పనులు చేపడుతుం దని తెలిపారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమయ్యే కనీస అవసరాలు తీర్చేందుకు జగనన్న ప్రభుత్వం చర్యలు తీసుకుందని అందులో భాగంగా ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని ఇక్కడ నివసించే ప్రజలు పేద కుటుంబానికివ చెందిన వారి అధికంగా ఉండడం వల్ల ఆ ప్రాంతంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో వైయస్సార్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

## అయ్యప్ప మహా సంగమానికి వైవి సుబ్బారెడ్డికి ఆహ్వానం

జగదాంబ, నవంబర్ 8, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కరల అయ్యప్ప సేవా ట్రస్టు, శ్రీఅఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సంయుక్త నిర్వహణలో ఈనెల 24,25,26 తేదీల్లో మద్దిలపాలెం ఎయు గ్రౌండ్‌లో జరగనున్న అయ్యప్ప మహాసంగమం కార్యక్రమానికి ఎస్సార్సీపి ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని కమిటి సభ్యులు బుధవారం ఆయనను కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డినికి మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను ట్రస్టుచైర్మన్ డా.ఫైలా ఆదిమోహన్ రెడ్డి వివరించారు. ప్రదానంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అయ్యప్ప భక్తులు వేలాదిగా వస్తారని తెలిపారు. కేరళ, శబరిమల నుండి ప్రధాన తంత్ర, తంత్రి, మేల్‌శాంతిలు మహాసంగమంలో నిర్వహించే విలక్ ఉత్సవం, హోమాలు, ప్రత్యేక పూజలు గురించి తెలిపారు. అయ్యప్ప మహాసంగమం కోర్‌కమిటి చైర్మన్ ఎం.కృష్ణయ్య, వైఎస్సార్సీపి గాజువాక ఇన్‌చార్జి తిప్పలదేవన్‌రెడ్డి, కోర్ కమిటీ వైస్‌ప్రెసిడెంట్ ధర్మాల శ్రీనివాసరెడ్డి, ట్రస్ట ప్రెసిడెంట్ బి.నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

### -50వ వార్డు కార్యక్రమంలో కెకె రాజు

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు ఉడా కోలని సచివాలయం మాధవధార మాన్యం వీధి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు , 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్రలో నేను విన్నాను...నేను ఉన్నాను.... అని చెప్పి అధికారంలోకి రాగానే ప్రజలకు చెప్పిన ప్రతి హామీని అమలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక సమస్యల పని చేస్తూందని స్థానిక సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సత్ఫలితాలనుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ యం లక్ష్మీ, మండల అధ్యక్షులు కృష్ణారావు, మాస్టర్ వార్డు అధ్యక్షురాలు, పప్పల సునీత డైరెక్టర్లు పైడి శ్రీను, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి 50వ వార్డు నాయకులు రామ్మోహన్, ఏవిఎన్ రాజు, సబ్బవరపు శ్రీను, రాజేశ్వరరావు పొనా న్డ అప్పారావు, మాస్టర్ నారాయణరావు , నారాయణస్వామి లక్ష్మణరావు, సరస చిరంజీవి సోని , ఎంవి రెడ్డి, రఘు, సీనియర్ నాయకులు రాజంరాజు పైడి ప్రతాప్ అంబటి

## దీపావళి సామగ్రి అమ్మకాలకు అనుమతులు తప్పనిసరి : సిఐ గోపి నరేంద్ర ప్రసాద్

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త

దీపావళి సామాగ్రి అమ్మకాలను పోలీసుల అనుమతులను కూడా లైసెన్స్‌ను తప్పనిసరిగా పొందాలని రాజవొమ్మంగి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.గోపి నరేంద్రప్రసాద్ అన్నారు. దీపావళి సామాన్లు, పేలుడు పదార్థాలు, అక్రమంగా నిల్వ ఉంచడం, తయారు చేయడం నేరమని అన్నారు. దీపావళి సామాగ్రిని అనుమతులు లేకుండా అమ్మడం, నిల్వ ఉంచడం, తయారు చేయడం నేరమని అన్నారు. చట్టపరంగా చర్యలను తీసుకుంటామని గోపి నరేంద్రప్రసాద్ అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త



మంగళవారం రాత్రి పాతడెయిరీఫారం కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. ఆరిలోవ సీఐ సోమశేఖర్ తెలిపిన వివరాలు మేరకు ఆరిలోవ కాలనీకి చెందిన కోరుకొండ అప్పలాచారి (35) పెయింటర్‌గా పనిచేస్తుంటాడు. మంగళవారం రా త్రి రణస్థలంలో పని ముగించుకొని స్నేహితునితో కలిసి వస్తుండగా పాత డైయిరీ ఫారం కూడలిలో సిగ్నల్ పడగా ద్విచక్రవాహనం ఆపాడు. జూ పార్కు వైపు మీదగా వెనుకనుంచి వస్తున్న లారీ బలంగా ఢీకొంది. దీంతో అప్పలాచారి తలకు తీవ్రగాయమవ్వడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న అతని స్నేహితున్ని చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. మృతిని భార్య జ్యోతి, ఇద్దరు కుమారైలు ఉన్నారు. ఈ కేసు సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు వంచంగిలో ఫ్యామిలీ డాక్టరు

### : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి గ్రామంలో 9తేదీ గురువారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలుతో ఉన్నవారు వైద్యసేవలను పొందాలని అన్నారు.

## జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని

### ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీలో బుధవారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు రాజవొమ్మంగి ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు ఇళ్ళస్థలాలు, ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం ఇప్పించాలని అర్జీని ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇస్తామని మంత్రిమండలి ఆమోదం తెలుపడంపై హర్షం వ్యక్తం చేసారు.రంపచోడవరం, చింతూరు డివిజన్లలో జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్యపై మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళామని ఎమ్మెల్సీ అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గౌరవ అద్యక్షులు తూపాటి వీర్రాజు, ఉపాధ్యక్షులు కూర్మాసుల శివప్రసాద్, కార్యదర్శి పుట్టా రామరాజు, సహాయ కార్యదర్శి తెలగంశెట్టి దుర్గాప్రసాద్, అరిపాక సూరిబాబు, తాటితూరి సాయివినీత్, ఈకా శ్రీనుబాబు, సోమిరెడ్డి రాజు, కరాసు శ్రీను పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, ANASUYA BAI MUDE** W/o Naga Venkata Pradeep Mude R/o 10-23/1, PNO.251, Visalakshi nagar, Vizag, changing my name from Anasuya Bai Mude to Anasuya Mude W/o Naga Venkata Pradeep Mude henceforth being called as **ANASUYA MUDE** for all purposes.

**(Ro.No.34875)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


इंडियन बैंक ఇండియన్ బ్యాంక్

**గాజువాక శాఖ**
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం.
ఫోన్ : 0891-2700200

### స్వాధీనత ప్రకటన

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. శ్రీ నడుకూరు గౌరి శంకరరావు (ఋణగ్రహీత)**, తండ్రి : లేటు గోపాలరావు, **చిరునామా-1:** ఫ్లాట్ నెం.103, క్రింది అంతస్తు, డోర్ నెం.6-103, విద్యా నగర్, వేపగుంట, విశాఖపట్నం - 530 047. **చిరునామా-2:** ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-1, మొదటి అంతస్తు, శేషాద్రి టవర్స్, ప్రశాంతి నగర్, పెందుర్తి, విశాఖపట్నం - 530051. **2. శ్రీమతి ఎస్. కాత్యాయని (సహ-దరఖాస్తుదారు)**, ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-1, మొదటి అంతస్తు, శేషాద్రి టవర్స్, ప్రశాంతి నగర్, పెందుర్తి, విశాఖపట్నం - 530051. వారు మా **గాజువాక శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.7,10,009/-** (అక్షరాల ఏడు లక్షల పదివేల తొమ్మిది రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.17-06-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.04-11-2023న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.7,10,009/-** (అక్షరాల ఏడు లక్షల పదివేల తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.17.06.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తులు :** విశాఖపట్నం జిల్లా, జివిఎమ్‌సి పరిధిలో, పెందుర్తి గ్రామం, ఎస్.నెం.లు 247/పి, 247/3పి, 247/4పి, ప్లాట్ నెం.లు 16ఎ, 16బిలోని మొత్తం 660 చ॥గ॥ల విస్తీర్ణంలో 33 చ॥గ॥లు లేదా 27.59 చ॥మీ॥ల అవిభాజ్యపు & అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "శేషాద్రి టవర్స్" మొదటి అంతస్తు నందు 850 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు & బాల్కానీలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-1 ఆస్తి. **స్థలమునకు హద్దులు: తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.17, **పడమర** : ఫ్లాట్ నెం.11,12,13, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.15. **4వ అంతస్తులోని నివాస యూనిట్ ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్-1కు హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, మెట్లు, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.104 యొక్క ఉమ్మడి గోడ.

తేది : 04-11-2023
ప్రదేశం : గాజువాక

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

# గిరిజనాభివృద్ధే అధికారులు లక్ష్యంగా ఏజెన్సీలో సేవలు

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి.శంకరరావు



పాడేరు నవంబర్8,ప్రభాతవార్త

గిరిజనాభివృద్ధే లక్ష్యంగా అధికారులు ఏజెన్సీలో సేవలం దించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డి. వి.జి. శంకర రావు స్పష్టం చేశారు. రెండు రోజుల ఏజెన్సీ పర్యటనలో భాగంగా బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నకిలీ కుల ధృవపత్రాల నిర్మూలనకు చర్యలు చేపడతామన్నారు. ఏజెన్సీలో రోడ్ల నిర్మాణాలకు అత్యధికంగా వినతులు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్దిదారులకు అందించాలని చెప్పారు. ఏజెన్సీ లో గృహ నిర్మాణ పథకాలు, ఉపాధి హామీ పనులు, ఇంజనీరింగ్ పనులు, తాగునీటి పథకాలు, గ్రామాల్లో డ్రైనేజీల నిర్మిణాలు, వైద్య ఆరోగ్య సేవలు, అంగన్వాడీ సేవలు, గిరిజనుల అక్షరాస్యత, విద్యా సదుపాయాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఐటీడీఏ, పిఒ వి.అభిషేక్ మాట్లాడుతూ పాడేరు, అరకువ్యాలీ నియోజక వర్గాల గిరిజన జనాభా, అక్షరాస్యత, విద్యా, వైద్య సేవలు, పర్యాటక అభివృద్ధి, కాఫీ ప్రాజెక్టు అమలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రధాన మంత్రి ఆది గ్రామ ఆదర్శ యోజనలో 220 గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. ఈ పథకంలో ప్రతి పంచాయతీకి రూ.20 లక్షల 38 వేల నిధులు కేటాయిస్తారని అన్నారు. ప్రధాన మంత్రి పివిటిజి మిషన్ అమలు, రోడ్డు నిర్మాణాలు, గిరిజన యువతకు ఉచిత సివిల్స్ శిక్షణపై వివరించారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి కె. ధరజ్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర రావు, ఎం.వేంకటేశ్వర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, ఇఇలు డి.వి.ఆర్ ఎం.రాజు, కె.వేణుగోపాల్, గృహనిర్మాణ శాఖ ఇఇ బాబు, ఎస్టీ కమిషన్ సభ్యులు ఎం.విశ్వేశ్వరరాజు, రామలక్ష్మి, స్థానిక నేతలు తడబారికి సురేష్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బాణసంచా తయారీ, నిల్వ చేయడం అమ్మకంపై కఠిన చర్యలు : సిఐ అప్పన్న

## పిల్లలు బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం -దీపావళి పర్వదినాన్ని సర్కిల్ పరిధిలో ఉన్న ప్రజలు అందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి



నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త

బాణసంచాను అనుమతి లేకుండా తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు నిర్దేశించిందని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని నక్కపల్లి సర్కిల్ సిఐ జి.అప్పన్న పలు సూచనలు చేశారు. బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలి. మిగిలిన ఎవరు విక్రయించినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాణసంచా విక్రయ, తయారీ లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాశ్వత, తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా విక్రయించాలి తప్ప ఎవరు విక్రయించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి సూచించారు. అగ్నిపమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవా లేతప్ప నిర్లక్ష్యం ఉండకూడదని అన్నారు. మైనర్లను బాణసంచా తయారీ విక్రయ పనుల్లో ఉంచుకోరాదని లైసెన్స్ కలిగి ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా, దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత వహించాలన్నారు. జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పటల్స్‌కు దూరంగా బాణసంచా విక్రయాలు నిర్వహించాలే తప్ప దీపావళిని పురస్కరించుకొని బాణసంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా, తయారు చేసినా వాటిని వినియోగించినా, అటువంటి వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడమే కాక ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపీసీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో ఇతర ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని అంతేకాకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ, పోలీసు వారి నియమ నిబంధనలను పాటించాలి. ఏమాత్రం నిబంధనలు అతిక్రమించినా, అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. దీపావళి పర్వదినాన్ని ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని సిఐ సూచించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440796105, 107, 9440904208, లకు తెలియ చెయ్యాలని సూచించారు. సర్కిల్ పరిధిలోలి ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# దేశ నాయకులారా చట్టాలను కాపాడండి

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



హెటిరో డ్రగ్స్ మందుల కంపెనీకి పూర్తి స్థాయిలో అను మతులు లేకపోయినా చట్టాలను ఉల్లంఘించి, రాజ్యాంగ వ్యవస్థలను తప్పు దారి పట్టించి, మత్స్యకారులను భయభ్రాంతులకు గురి చేసి వందలమంది పోలీసులను మోహరించి దౌర్జన్యంగా పైపులైను వేస్తున్నారు. చట్టాలను మీరైనా కాపాడండి అంటూ నక్కపల్లిలో మండల పరిషత్ కార్యాలయంలో గల జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజుల విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలిపారు. హెటిరో డ్రగ్స్ మందుల కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని, వెంటనే పైపులైను పనులు ఆపించాలని, చట్టాలను, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.మహేష్ బాబు, జీ.సోమేశ్వరరావు, సిహెచ్.సోమేష్, బి.నూకరాజు, ఎం.శివాజీ, ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ - బాబుల పాలనలో వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించండి

## జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరండి -ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, నవంబర్ 8, ప్రభాతవార్త

2014-19లో చంద్రబాబు పాలనను 2019 తర్వాత జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యత్యాసాన్ని ప్రజలందరికీ వివరించాలని 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని కోరాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఈనెల తొమ్మిదో తేదీన నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఆమె ముంచంగిపుట్టులో వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుభద్ర మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నివేదిక ఆధారంగా 2019లో దేశంలో ఆంధ్రప్రదేశ్ జిడిపిలో 22వ స్థానంలో ఉంటే మొదటి స్థానానికి, రాష్ట్ర తలసరి ఆదాయం పరంగా 17 స్థానంలో ఉన్న దాన్ని తొమ్మిదో స్థానానికి తీసుకొచ్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. టిడిపి ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో 34,108 ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తే ఈ నాలుగేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 4,93,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దీన స్థితికి చేర్చిందని వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగం 8.2% వృద్ధిరేటుతో ఆరవ స్థానాన్ని సంపాదించుకుందని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని పేదలను విద్యకు దూరం చేశారని చెప్పారు. ధనవంతులు తప్ప కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించే అర్హత లేదనే ధోరణిలో విద్యావ్యవస్థను గత తెలుగుదేశం ప్రభుత్వం నాశనం చేసిందని చెప్పారు. ప్రతి పేదవాడి బిడ్డ కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించాలని రూ.11,700 కోట్ల విద్య కోసం ప్రత్యేకంగా కేటాయించినటువంటి ప్రభుత్వం తమదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్, డిజిటల్ తరగతుల ప్రవేశం పెట్టడం, ఆంగ్ల విద్య తీసుకురావడం, బైజుస్ వంటి సంస్థతో ఒప్పందం చేసుకొని ఈ ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలను తీర్చిదిద్దేలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. విద్య తర్వాత అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినటువంటి రంగం వైద్యరంగం అని ఆంధ్రప్రదేశ్‌లో 10వేలకు పైబడి వైఎస్సార్ క్లినిక్‌లను, 1,127 కొత్త పిహెచ్‌సిలను, అర్బన్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారన్నారు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఉన్న పీహెచ్‌ఎల్‌ని బలోపేతం చేయడం కొత్తవాటి నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే వైద్యం విషయంలో 17 నూతన వైద్య కళాశాలను తీసుకొచ్చి కొత్త రికార్డు నమోదు చేశారన్నారు. గాంధీజీ కలగన్న గ్రామ స్వరాజ్యం దిశగా జగన్మోహన్ రెడ్డి అడుగుల వేస్తూ రాష్ట్రంలో 15004 గ్రామ, వార్డ్ సచివాలయాలను, 10078 రైతు భరోసా కేంద్రాలను రైతుల కోసం ప్రత్యేకంగా నిర్మించారన్నారు. ఇదంతా జగన్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి జరగలేదు అంటున్న వారికి సమాధానంగా ప్రజలకు అవగాహన, చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని శ్రేణులకు చెప్పారు. ఒకపక్క ఇలా అభివృద్ధి చేస్తూనే మరో పక్క సంక్షేమ పథకాల రూపంలో ప్రతి పేదవాడికి ఆర్థిక సహకారం అందిస్తున్నారన్నారు. మన గిరిజన ప్రాంతంలో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు రూపంలో లబ్ధి పొందుతున్న వారు ఉన్నారని వారందరినీ జగన్ మోహన్ రెడ్డిని 2024లో మరోసారి ముఖ్యమంత్రి చేసుకునే విధంగా ఆశీర్వదించాలని మనమంతా కోరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అరిసెల సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్, జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం, వైఎస్ఆర్సిపి నాయకులు అర్జున్, ప్రసాద్, జైదేవ్, జల్లిపల్లి మూర్తి, తిరుపతి, గణేష్, సునాయి తిరుపతి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను వైసిపి మోసం చేసింది

## స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలి -ప్రభుత్వానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్



ముంచంగిపుట్టు, నవంబర్ 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు కిల్లో బలరాం అధ్యక్షతన విలేకర్ల సమావేశం జరిగింది ఈ సందర్భంగా అరకు ఇంచార్జి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని వైసిపి ప్రభుత్వ పదవికాలం ముగియడానికి 5 నెలలు మిగిలి ఉందని డిఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారు అని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేది ఎప్పుడు అని వైసిపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సి, ఎస్టి బ్యాక్లక్ పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చెయ్యడంలో జగన్ ప్రభుత్వం విఫలం అయ్యిందని ప్రజలను నిరుద్యోగులను మోసం చేసేందుకు ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇస్తారని ఇది ప్రజలు, నిరుద్యోగులు గమనించాలని అన్నారు ప్రతీ ఏటా జగన్ ఇచ్చే జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని జగన్ ప్రభుత్వాని ప్రశ్నించారు ప్రజలకు మేలు జరగాలన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న తెలుగుదేశం పార్టీకె సాధ్యం అని వైసిపి దుర్మార్గ పాలనపై ప్రజల్లో చర్చ జరుగుతుందని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని నిరుద్యోగ సమస్యలపై నిరుద్యోగులు ఎక్కడిక్కక్కడ ప్రభుత్వానికి నిలదీయ్యాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పిలుపు ఇచ్చారు అనంతరం భాష వాలెంటర్స్, భాష వాలెంటర్స్ సమస్యల పరిష్కరించడానికి కృషి చెయ్యాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం, ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, అరకు నియోజకవర్గం ఎస్టిసెల్ అధ్యక్షులు శశిభూషన్ నాయుడు, వానభసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, కిలగడ సర్పంచ్ శివ శంకర్, దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, మహిళా నియోజకవర్గం ఉపాధ్యక్షులు కిల్లో సన్యాసమ్మ, మాజీ సర్పంచ్ వంతల రామస్వామి, మజ్జి సీతారాం, సీనియర్ నాయకులు కిరసాని లైకోన్, నైకం శంకర్, రఘుపతి పాడల్, యూనిట్ ఇంచార్జులు సమర్ల బాబుజి, కిల్లో లైకోన్, కిముడు రాందాస్, మండి భీమన్న, చెండా బాబుజి, బోడగాయేతు గోపాల్, అరకు ఎస్టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ బూత్ ఇంచార్జులు చెండా గోపాల్, పాంగి కామేష్, సూర్య, వెంకట్, నగేష్, వంతల దొన్ను, భగీరధి, కామేష్, దేవేంద్రుడు, పాంగి పుండరి కక్షుడు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష, విధిస్తూ ఎస్సి-ఎస్టీ సెల్ న్యాయస్థానం సంచలన తీర్పు చెప్పినట్టు శాంతిభద్రతల డీసీపీ-1 శ్రీనివాడరావు చెప్పారు. బుధవారం సాయంత్రం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆయన వివరాలను వెల్లడించారు. ఆరిలోవ ప్రాంతానికి పందిరి రవి కారు డ్రైవింగ్ ఆప్టింగ్‌కు వెళ్తుంటాడు. అదే విధంగా 2011 సంవత్సరం జూన్ 12న డ్రైవింగ్ నిమిత్తం వెళ్ళాడు. కానీ పందిరి రవిని కొందరు దుండగుల చేతిలో హత్యకు గురయ్యాడు. ఈ సమాచారాన్ని హతుడు అన్నయ్య పందిరి ప్రకాష్ కు అదే రోజు మధ్యాహ్నం 1 గంట నాని అనే వ్యక్తి తెలియజేశాడు. దీంతో అతను ఆరిలోవ సెయింట్ అన్నాస్ స్కూల్ వద్దకు వెళ్లి చూడగా అతని సోదరుడు శరీరం మీద కత్తి గాయాలతో మరణించినట్లు గుర్తించాడు. వెంటనే ఆరిలోవ పోలీసులకు సమాచారం అందజేసాడు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు గతంలో జరిగిన గొడవలు కారణంగా ఏడుగురు వ్యక్తులు కలిసి ఉద్దేశ్యపూర్వకంగా అతనిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేల్చారు. ఏడుగురు వ్యక్తులలో ముగ్గురు ఇప్పటికే మరణించగా, ఒకరు పరారీలో ఉన్నాడు. మిగిలిన ముగ్గురికి బుధవారం విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చినట్టు డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు.

# ఉక్కు రక్షణకు....కార్మికుల భవిష్యత్‌కు జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉంది

గాజువాక,నవంబర్ 8, ప్రభాతవార్త

ఉక్కు కర్మాగారం ప్రయివేట్ పరం కానివ్వబొమని, ఉక్కు రక్షణకు కార్మికుల భవిష్యత్ కు వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాక టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముందుగా సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేసినందుకు గాజువాక ప్రజలకు, పార్టీ శ్రేణులకు ధన్యవాదములు తెలిపారు. అవినీతి రహిత పాలన జగనన్న తోనే సాధ్యం అని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణలో ప్రతిపక్షాలు అధికార పార్టీపై నిందలు వేయడం తగదని అన్నారు. ఉక్కు పరిశ్రమను కాపాడుకుంటామని, వారి దీక్షలకు పూర్తి సంఘీభావం తెలుపుతున్నామని అన్నారు. ప్రభుత్వం దీక్షలకు మద్దతు తెలపకపోతే అక్కడ టెంట్ కుడా మిగలదని అన్నారు. ప్రతి పథకం ప్రజలకు అందిస్తూ అన్ని వర్గాలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని అన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాత్రిపూట బసచేయడం, మూడునేలలు పాటు అన్ని ప్రాంతాలలో ప్రజలకు అన్ని సంక్షేమాలు అందుతున్నది లేనిది తెలుకునేందుకు కార్యాచరణ జరుగుతుందని అన్నారు. మళ్ళీ 2024లో వైఎస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అలాచేసుకుంటేనే ప్రజలకు సంక్షేమాలు కొనసాగుతాయన్నారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, ఉరుకూటి చందు, లతీష్, భూపతి సుజాత, ఇమ్రాన్, రాజాన రామారావు, నాయకులు ఎల్లపు ప్రసాదు పరదేశి, పల్లా చినతల్లి, యువశ్రీ, ధర్మాల శ్రీనివాసరావు, రాజాన వెంకటరావు, పూర్ణ, రామచంద్రరాజు, వార్డ్ అధ్యక్షులు ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సహకరించండి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నేరాల నియంత్రణలో ఓల, ఉబర్, రాపిడో, ఇతర కార్లు, బైక్ రెంటల్స్ యాజమాన్యం, సిబ్బంది భాగస్వామ్యులు కావాలని సీపీ రవి శంకర్ అన్నారు. బుధవారం కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్రావెల్స్ యాజమాన్యంతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ డా. ఏ.రవి శంకర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో నగర పౌరులుగా తమ బాధ్యత ఉందని మహిళలు, పిల్లలూ తమ కంపెనీ కార్లలో ప్రయాణిస్తున్నప్పుడు వారి వారి గమ్య స్థానాలకు సురక్షితముగా చేరెలా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో క్రైమ్ ఎప్పటికప్పుడు అరికట్టడంలోనూ, నేరాలు జరగకముందే అరికట్టేందుకు సహాయపడేలా, అనుమానితులను గుర్తించడంలోనూ, ఎదైనా అక్రమ రవాణా జరుగుతున్న అనుమానం కలిగినా పోలీసు వారికి తెలియజేయాలనీ సూచించారు.నగరం ప్రశాంతముగా మరింత అభివృద్ధి దిశగా ఎదిగేందుకు తమ సహకారం ఎల్లవేళలా ఉండాలనీ తెలియ చేశారు, నగరంలో పలు ప్రాంతాలలో స్థానిక పోలీసులతో పూర్తి సమన్వయంలో ఉండేలా పలు చర్యలు తీసుకున్నారు, అదేవిధంగా తమ తమ సంస్థలలో పని చేసే డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, సిబ్బంది రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, సురక్షిత డ్రైవింగ్ చేయాలని ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్ బైక్ రెంటల్స్ యాజమాన్యంతో నిర్వహించిన ఈ సమన్వయ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం జీ.పి.ఎస్ ద్వారా నిరంతరం అనుసంధానమై ఉన్న తమ సిబ్బంది, వాహనాల ద్వారా అవసరమైన సమాచారం పోలీసులకు తెలుపుతూ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా ముందుగా అరికట్టడంలో భాగమవ్వాలని, పోలీసులతో సమన్వయం అవుతూ నగరం నందు రోడ్డు ప్రమాదాలు, ఇతర చట్టవ్యతరేకమైన చర్యలను ముందస్తు చర్యల ద్వారా నిరోధిస్తూ ప్రతీ ఒక్కరూ నగర ప్రగతికి పాటు పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు శ్రీనివాసరావు, ఆనందరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ష్యూరిటీ-బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి : మాజీ ఎమ్మెల్యే పల్లా

గాజువాక, నవంబర్ 8, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం, జనసేనకు ప్రజలు పట్టడం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని. భవిష్యత్తు ష్యూరిటీ బాబు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక తీసుకొనీ విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లాలని విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కార్యకర్తలు ఆదేశించారు. గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పల్లా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ మేనిఫెస్టోకు ప్రజల్లో అపూర్వమైన స్పందన వస్తుందని జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న అరాచకమైన పాలనకు రాజకీయంగా భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఓటరు అక్రమాలు పైన భవిష్యత్ గ్యారంటీ పైన కార్యకర్తలు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలా అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్లీడర్ గంధం శ్రీనివాసరావు. 67వ కార్పొ రేటర్ పల్లా శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ రాష్ట్ర టిఎన్‌టిసి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్. జిల్లా మహిళ అధ్యక్షురాలు ఎస్.అనంతలక్ష్మి, గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్. తెలుగు యువత అధ్యక్షులు బలగబాలు నాయుడు, వార్డు అధ్యక్షులు రట్టి వాసు కోలాడా శంకర్రావు, కొవిరి హరికృష్ణ పప్పు శంకర్రావు, మాడిష కనకరాజు జిల్లా నాయకులు గోమాడు వాసు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సింగూర్ ఆనంత, మహిళ నాయకులు ఎస్ భవాని, స్వర్ణపుడి రాంబాయి, పోలవరపు జ్యోతి పాల్గొన్నారు.

# అలుపెరుగని పల్లా పోరాటానికి అభినందనలు

గాజువాక, నవంబర్ 8,ప్రభాతవార్త



గాజువాక తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు సందర్భంగా జరిగిన పోరాటంలో అటు జిల్లా స్థాయిలో, ఇటు గాజువాక నియోజక వర్గం స్థాయిలో అలుపెరుగనిపోరాటం పోరాటం చేస్తూ మరో వైపు కార్యకర్తలుకు దిశనిర్దేశం చేస్తూ, చివరకు తన కుటుంబ సభ్యుల క్షేమసమాచారం కూడా పట్టించుకోకుండా పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు విడుదల కోసం అహర్నిశలు రేయనక, పగలనక కష్ట పడ్డ ప్రియమైన తెలుగుదేశం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును విశాఖ పట్నం జిల్లా తెలుగుదేశం శిష్ట కరణ బీసీ సాధికారిక కన్వీనర్ బలివాడ సత్యారావు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ కన్వీనర్ ప్రసాదుల శ్రీనివాసరావు టీడీపీ జిల్లా బీసీ కమిటీ మెంబర్ బాసంగి తిరుపతి రావు కలసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందచేసి అభినందనలు తెలియపర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, పప్పు శంకరరావు, బాలునాయుడు, కూన వెంకటరావు, జ్యోతి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యమం @1000 రోజులు

## ఉక్కు సమస్య పరిష్కరించడంలో సీఎం జగన్ విఫలం : మాజీ మంత్రి గంటా

గాజువాక, నవంబర్ 8,ప్రభాతవార్త



వైజాగ్ స్టీల్‌ప్లాంట్(విశాఖ ప్లాంట్ (ప్రొటెస్ట్) కార్మికులు 1000వ రోజు నిరసనకు దిగడంతో ఆ ప్రాంతంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పలువురు నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారిని దిగ్బంధించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారు. అనంతరం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం పోలీసులను మోహరించింది. పోలీసులు కార్యకర్తలను, పార్టీ నాయకులను రోడ్డుపై బైఠాయించి ఆందోళన కొనసాగించకుండా అడ్డుకున్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్గా మార్చేందుకు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనకు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కార్మికులకు మద్దతు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ స్థాపనకు దారి తీసిన పోరాటాలను గుర్తిస్తూ దాని కోసం 32 మంది చేసిన త్యాగాలను ప్రస్తావించారు. రాజకీయ ఎన్నికల కంటే స్టీల్‌ప్లాంట్ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని గంటా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్కు మద్దతుగా రాజీనామా చేశానన్నారుస్టీల్ ప్లాంట్ కోసం 1000రోజులుగా ఆందోళనలు చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సీఎం జగన్ విఫలం అయ్యారని విమర్శించారు. కానీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జనవరి 27, 2021న ఆర్ఐఎన్ఎల్ వ్యూహాత్మక విక్రయాన్ని ప్రకటించిన వెంటనే ఆందోళన మొదలైంది. దీనిని ముందుకు తీసుకెళ్లేందుకు, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఇంటక్ వంటి ఉద్యోగులు, కార్మిక సంఘాలు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీని ఏర్పాటు చేశాయి. నాటి నుంచి నేటి వరకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో వివిధ మార్గాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ 100శాతం స్ట్రాటజిక్ సేల్ ప్రతిపాదనను కేంద్రం విరమించుకోవాలని వీయూపీపీసీ చైర్మన్లు డి.ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు, జె.అయోధ్యరాములు డిమాండ్ చేశారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

పీఎం పాలెం, నవంబర్ 8, ప్రభాతవార్త



జీవీఎంసీ 6వ వార్డులో ప్రజా వేదిక, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు బుధవారం భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ ఆరో వార్డు ఆర్ హెచ్ కాలనీలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అని ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంచి పెట్టి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పి వారందరినీ సమావేశపరిచి ప్రజావేదికలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పథకాల గురించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేయబోయే మంచి పనుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్‌రావు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు రాష్ట్ర కార్యదర్శి గొలగాని సన్యాసిరావు విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ వార్డ్ బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ వార్డ్ కార్యదర్శి పోలిశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పోతున రఘు, వార్డు మహిళా అధ్యక్షురాలు పెంటకోట బబ్బేలు, పోతిన ఉమా, పోతిన చిన్న పోతిన రమేషు, సర్వ దేవుళ్ళు, తాడేల శ్రీను, నామబాధ సంతోషి తడాల లక్ష్మి ప్రసాద్ రావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యతగా నిర్వహిద్దాం : ఎండిఓ శ్రీనివాసరావు



నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త


ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నెర వేస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా నిర్వ హించేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా పని చేయాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని ఎండిఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మంగా ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమం మొదటి విడతగా నక్కపల్లి మండలంలో గురువారం మధ్యాహ్నం మండలంలోని దేవవరం గ్రామం నుంచి ప్రారంభమవుతుందని ఈ నెల 23 వరకు పది సచివాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ప్రధానంగా ఈ కార్యక్రమాలకు నోడల్ అధికారిగా ఈవో యుఆర్డీ సత్యనారాయణ, కో-కన్వీనర్‌గా సచివాలయ కార్యదర్శి వ్యవహరిస్తారని దీని దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాల బ్రోచర్లను ఇంటింటికి అందజేయడంతో పాటు సంక్షేమ పథకాల లబ్ధి గ్రామానికి ఎంత జరిగిందని బోర్డ్ ఆవిష్కరణ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ కార్యక్రమం జయప్రదం చేసే విషయంలో కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి జగన్ ఎందుకు కావాలి అనే బ్రోచర్ను కార్యదర్శిలకు సచివాలయం వారిగా అందజేశారు. హౌసింగ్ డిఇ ఏవో దెందుకూరు సీతారామరాజుతోపాటు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, అప్పలరాజు, కుమారస్వామి, బాబురావులతోపాటు పివిపి రాజశేఖర్‌లు ఉన్నారు.

# బొడ్డేటి ప్రసాద్‌ను సత్కరించిన వైకాపా నాయకులు, కార్యకర్తలు

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల సమావేశానికి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, గవర్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొడ్డేడ ప్రసాద్‌ను ఆ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి శాసనసభ్యులు గొల్ల బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, లోడగల చందర్రావు, జనపరెడ్డి శేషారత్నం, గొర్ల బాబురావు, ఎలమంచిలి తాతబాబు, గొర్ల నరసింహమూర్తి, సూర కాసుల గోవిందు, బొల్లం బాబ్జి, సిద్ధ బత్తుల నూకతాత, గొర్ల నాగప్పలరాజుతో పాటు పలువురు ఉన్నారు.



# ఆడారికి ఘన నివాళులు....

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త

అడారి తులసిరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా అతని చిత్రపటానికి పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు నివాళులర్పించిన వారిలో డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి తదితరులున్నారు.

# సమావేశానికి హాజరుకాని వీసం, ధనిశెట్టి వర్గీయులు...

నక్కపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలో అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి పట్టణం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ వర్గీయులు హాజరు కాలేదు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డే ప్రసాద్ తోపాటు శాసనసభ్యులు గొల్ల బాబురావు హాజరయ్యారు. అటువంటి సమావేశానికి వీసం రామకృష్ణతో పాటు జడ్పిటిసి గోసలకాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు, పొడగట్ల పాపారావు, జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు, ఇరువురు మండల పరిషత్ ఉపాధ్యక్షులు, కొంతమంది సర్పంచులు, ఎంపీటీసీలు, వారు అనుచరులు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యురాలు ఈ విధంగా ఈ సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సమావేశానికి ఎందుకు బహిష్కరించారో ఎవరికీ అర్థం కాలేదు. ఇప్పటికే పాయకరావుపేట నియోజకవర్గంలో గురువారం నక్కపల్లి పాయకరావుపేట మండలాల్లో జరిగిన పార్టీ కార్యక్రమాల్లో అక్కడ ఒక వర్గం సమావేశం హాజరు కాలేదు ఇక్కడ రామకృష్ణ వర్గం హాజరు కాకపోవడంతో కార్యకర్తల్లో చర్చికి దారి తీసింది. పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావుకి వీరు వర్గానికి కొంతకాలం నుంచి కొంత వైరు ఉన్నట్లు తెలిసినదే. ఈ నేపథ్యంలో ఈ సమావేశాలకు పాయకరావుపేటలోని నక్కపల్లిలోని హాజరు కాకపోవడంతో మరింతగా చర్చనీయాసం అయింది. నక్కపల్లిలో జరిగిన సమావేశానికి వచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ చిన్న చిన్న విభేదాలు ఉంటాయి. సమావేశానికి రానివారిని ఎందుకు రాలేదనేది మాట్లాడి అందరం సరి చేసుకుందామని, అందరితో మాట్లాడి అందరం కలిసి పని చేద్దామని, మండల పార్టీ అధ్యక్షుడు అందర్నీ కలుపుకొని పోవాలని చెప్పడం ఆ విధంగా కలుపుకొని పోతానని పార్టీ అధ్యక్షుడు అనడం సమావేశంలో కొంత చర్చ జరిగింది. పాయకరావుపేట నియోజక వర్గంలో కీలకమైన పాయకరావుపేట మండలంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబురావు, మాజీ పట్టణ అధ్యక్షులు గుటూరు శ్రీనివాసరావుతోపాటు వాళ్ళు వర్గీయులు అక్కడ సమావేశానికి హాజరు కాలేదు. ఈ విధంగా వైకాపాలో రాజకీయ వేడి మొదలైంది మరి వేడి ఎంత వరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే..! నక్కపల్లిలో జరిగిన సమావేశ విషయమే మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని ప్రభాతవార్త ప్రశ్నించగా సమావేశానికి సంబంధించిన సమాచారం అందరికీ అందజేశామని వివరణ ఇచ్చారు. మరి ఎందుకు హాజరు కాలేదనేది ఎమ్మెల్యే బాబూరావుకు ఈ వర్గాలకు మధ్యనున్న రాజకీయ విభేదాల కారణమా అనేది చూడాల్సిందే..!



విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అధ్యక్ష ఆధ్వర్యంలో జగనన్న వాసుపల్లి గణేష్ కుమార్‌తో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం విజయవంతంపై చర్చించిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

# ఏపీకి జగనే ఎందుకు కావాలంటే...

**విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**

ఈనెల 9నుంచి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుధవారం విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలోని ప్రతిరోజూ ఒక సచివాలయంలో ఈకార్యక్రమం నిర్వహించాలి ఈప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచిని ప్రజలకు చెప్పాలి. గ్రామాల వారీగా ఎంత నగదు బదిలీ చేశాం తద్వారా ఎంతమందికి ఏ మేరకు లబ్ధి జరిగిందన్న దానిపై ప్రతి ఒక్కరికి వివరాలు అందించాలి అని తెలిపారు.గ్రామాల్లో ఆర్బీకే సెంటర్లు సచివాలయాలు ఏర్పాటు స్కూళ్ళు ఆసుపత్రిల్లో అప్పటికే ఇప్పటికీ వచ్చిన మారు ్పలను నాడు నేడు రూపంలో వివరించాలి అని వివరించారు. ఇలా గతానికి భిన్నంగా మెరుగుపడిన పరిస్థితుల తీరును తెలియజేయాలి ప్రతి గ్రామ వార్డు సచివాలయంలో బోర్డులు పెట్టాలి అని సూచించారు. ఏయే పథకం ద్వారా ఎంతమంది లబ్ధిపొందారో అందులో ప్రదర్శించాలి అని ఎండాడ వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన విశాఖ పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవి విసత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వెల్లడించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచి గురించి ప్రజలందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వం లో ప్రతి ఇంటికి ప్రతి గ్రామానికి ఏం మేలు జరిగిందన్నది ప్రతి ఒక్కరికి తెలియాలి గ్రామాల వారీగా ఎంత ప్రత్యక్ష నగదు బదిలీ చేశాం, తద్వారా ఎంతమందికి ఏ మేరకు లబ్ధి జరిగింది అన్నదానిపై త్రపి ఒక్కరికి వివరాలు అందించాలి డీబీటీ ద్వారా నాన్ డీబీటీ ద్వారా ఏయే పథకాలలో ఎంత మేలు పొందుతున్నారో వివరించాలి.ఒకవేళ ఎవరికైనా ఏదైనా సంక్షేమ పథకాలు అందకపోతే వారికి అందించేలా చర్యలు తీసుకోవాలి అదే విధంగా గ్రామంలోని పాఠశాలల్లో నాడు నేడు ద్వారా వచ్చిన మార్పులు ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ఆరో తరగతి నుంచే ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఎనిమిదో తరగతిలో టా ్యబులు పంపిణీ , వైద్య రంగంలో విలేజ్ క్లినిక్స్‌తో సహా గ్రామంలో వచ్చిన మార్పు గురించి తెలియజేయాలి, ఆర్బీకేల వంటి వ్యవస్థతో పాటు వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు, ప్రనతి ఎకరాకు ఈ క్రాప్ చేపడుతున్న విషయం, ఏ రకంగా పారదర్శకత పాటిస్తున్నామో కూడా చెప్పాలి. ఇక సోషల్ ఆడిట్ ద్వారా నాణ్యంగా అందుతున్న పౌర సేవలు, దిశయాప్, తదితర అంశాలను ప్రజలకు ఈకార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఆధారాలతో జరిగిన మంచిని చూపించాలి. అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు పథకాలను అలముచేస్తున్నాం ఈక్రమంలో ప్రభుత్వ పరిపాలన లో వచ్చిన విప్లవాత ్మక మార్పులు గురించి తెలిపాలి. ఆర్థిక ప్రగతిలో గతంలో ఎలా ఉండేవాళ్లు ఇప్పుడెలా ఉన్నాం? అన్నఅంశాలను వివరించాలి. ప్రతి గ్రామంలో వార్డుసచివాలయంలో బోర్డులు కూడా పెట్టాలి ఏయే పథకం ద్వారా ఎంతమంది లబ్ధిపొందారో వాటిల్లో ప్రదర్శించాలి, డీబీటీ ఎంత? నాన్ డీబీటీ ఎంత? అందులో పొందుపరచాలి నాడు నేడు ద్వారా చేసిన ఖర్చెంత? గ్రామ సచివాలయాలు ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్ కోసం ఎంత ఖర్చు చేశామో చెప్పాలి. ప్రతి మండలంలో రోజుకు ఒక సచివాలయంలో ప్రతి మండలంలో ప్రతిరోజూ ఒక సచివాలయంలో ఈకార్యక్రమం చేపట్టాలి పట్టణాలల్లో నూ ఒక సచివాలయంలో నిర్వహించాలిపట్టణ ప్రాంతాల్లో అడిషనల్ కమిషనర్ నోడల్ ఆఫీసర్‌గా ఉంటారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అందురూ ఇందులో పాల్గొనాలని, తొమ్మిదో తేదీ నుంచి కార ్యక్రమం మొదలవుతుంది. రాష్ట్రంలో ఇప్పటికే 31లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఏపీ ప్రభుత్వం అందజేసిందని అయితే ఇప్పటికే కొన్ని ఎల్లో మీడియా పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు వైద్య కళాశాలలు విమానాశ్రయాలు, నిరి ్మంచారని నిర్మాణాలకు కూడా ప్రతిపాదనలు తెచ్చారని అన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ఇప్పటికే 3.7కట్లో మందికి వైద్య పరీక్షలు అందించారన్నారు. అదేవిధంగా 60వేల మందికి బై జ్యూస్ ద్వారా టా ్యడ్లు విద్యార్థిని విద్యార్థులకు అందజేశారని అన్నారు. అంతేకాకుండా నాడు నేడు 11ద్వారా స్కూలు ఆధునీకరణ ప్రతి ప్రభుత్వం ఇంగ్లీషు మీడియాలో చదవాలనే ఆయన ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలల రూపు రేఖలను మార్చారన్నారు. ఎంఎస్‌ఎం ద్వారా 30956మందికి 2.5లక్షలు మందికి యూనిట్లు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. కరోనా విపత్కర పరిస్థితిలో సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా దేశంలోనే ఏపీ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. మరలా ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డినే కోరుకుంటున్నారని ప్రతిపక్షాలు కలిసి పోటీ చేస్తాము అంటున్నారు గానీ ప్రజలకు ఏం చేస్తామో ఇప్పటి వరకు చెప్పకపోవడం విడ్డూరంగా వుందన్నారు. ఈకార్యక్రమలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీస్, నగర అధ్యక్షులు కోలా గురువులు, నెడ్కాప్ చైర్మన్ కె కె రాజు, మత ్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర మూడు జిల్లాల ఎస్సీ సెల్ ఇంచార్జి అల్లంపల్లి రాజబాబు, దామా సుబ్బారావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పార్టీ అనుబంద కమిటీ ల నాయకులు పాల్గొన్నారు.

# బీహెచ్ఇఎల్-హెచ్‌పీవీపీ...

**7వపేజీ తరువాయి..**

ఎంపీ జివిఎల్ నరసింహారావు బిహెచ్ఇఎల్ కొత్త చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సదాశివమూర్తిని కలిసి తుంగలాం చుక్కవానిపాలెం జగ్గరాజుపేట పకీర్ టక్యా సిద్ధార్థ నగర్ చెందిన ప్రజలు సౌకర్యార్థం గ్రామం వైపు బిహెచ్ఇఎల్ హెచ్‌పివి గేట్ తెరవడానికి చర్యలు తీసికోవాలని కోరారు. 2000 సంవత్సరం నుంచి జాతీయ రహదారి గాజువాక ప్రాంతానికి వెళ్లే రహదారిపైకి పై గ్రామాల ప్రజలకు వాహనాల రాకపోకలను నిరాకరిస్తున్నారని బీహెచ్ఈఎల్ చైర్మన్ కు సమరి ్పంచిన లేఖలో ఎంపీ జీవీఎల్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ఈ గ్రామాల నుంచి అంబులెన్స్‌లు స్కూల్ ఆటోలు ఇతర వాహనాలను అనుమతించడం లేదని ఎంపీ జీవీఎల్ తెలిపారు. తాను ఇటీవల తుంగలాం ప్రాంతాన్ని హెచ్‌పివిపి ప్లాంట్ ను స్వయంగా సందర్శించానని పేర్కొన్న ఎంపీ జివిఎల్ నరసింహారావు ప్రధాన గేటును మూసి వేయడానికి ఉదహరించిన కారణాలు అభ్యంతరకరమైనవన్నారు. ఎన్‌హెచ్ 16, గాజువాక నుంచి సాధారణ ప్రజలకు బ్యాంకు, పోస్టాఫీసు , పాఠశాల వంటి పబ్లిక్ సౌకర్యాలకు 24ఇంటు 7 యాక్సెస్ ఉండగా ప్లాంట్ కోసం భూములను ఇచ్చిన తుంగలాం ప్రజలకు జాతీయ భద్రత అని చెప్పి ప్రవేశాన్ని ఆపేయడం చాలా బాధాకరనం గ్రామస్తుల పట్ల నిర్లక్ష్యభావం తెలియపరుస్తుందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానించారు. దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారం కోసం తుంగలాం తదితర గ్రామాల ప్రజలు తనను సంప్రదించారని జిల్లా కోర్టులో బిహెచ్ఈఎల్‌హెచ్‌పివిపి కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని విశాఖ లోని బీహెచ్ఈఎల్ హెచ్‌పీవీపీ యూనిట్ కు తుంగళం ప్రధాన గేటును తెరిపించెందుకు ఆదేశాలు ఇవ్వాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు బీహెచ్ఈఎల్ చైర్మన్ కోరారు. సమావేశానంతరం బీహెచ్ఈఎల్ చైర్మన్ సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపీ జీవీఎల్ నరసింహారావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే ఉన్నాతాధికారుల నుంచి నివేదిక ఇవ్వాలని కోరారని తెలిపారు. ప్రధాన గేటు ను తెరవడం తుంగలాం ప్రజల సౌకర్యార్థం మాత్రమే కాకుండా తుంగలాం పోరుగు ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తానని జీవీఎల్ నరసింహారావు అన్నారు.

# రూ.19 లక్షలతో 86వ వార్డులో....

**విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**

బాలాజీనగర్‌లో మంచినీటి పైపులైనుకు సుమారు 19లక్షల రూపాయలతో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు, 86వ వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు (బాబు) జేసిఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, యోహాను మాటూరి శ్రీనివాసరావు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# 12వ వార్డులో అభివృద్ధి....

**విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**

నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనే జగనన్న ప్రభుత్వం లక్ష ్యమని నగర మేయర్ గోలాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం 12వ వార్డు పరిధిలో కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో వార్డు బీసీ కాలనీ కొండ వాలు ప్రాంతం నందు వార్డు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రైలింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి మేయర్ తో పాటుగా విశాఖ పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ హాజరై జీవీఎంసీ నిధులతో 5.20లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. విశాఖ ప్రజలకు కనీస మౌలిక వస్తులు కల్పించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా 17వ వార్డు లో ఆధునికరణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం ఎంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం అమలు చేయడంలో జగన్మోహన్‌రెడ్డి సఫలీకృతులయ్యారని విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగింది అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈ పవన్‌కుమార్, మత్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర మూడు జిల్లాల ఎస్సీ సెల్ ఇంచార్జి అల్లంపల్లి రాజబాబు సీనియర్ నాయకులు సత్తి మందా రెడ్డి, కన్నీటి సుబ్బారెడ్డి బాలరాజు, సూర్యరావు జ్యోతిప్రకాష్, కొల్లి అప్పారావు, హుస్సేన్ కనకరాజు అర్జున్ రొంగలి శ్రీను, అప్పారావు కిరణ్ పాల్గొన్నారు.ఫోటో వుంది

## వైసీపీలో చేరిన
# టీడీపీ సీనియర్ నాయకులు

**విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**

దేవరాపల్లి మండలంలోని ఏ కొత్త పల్లి అచ్చయ్యపాలెం శివారు గ్రామానికి చెందిన పెద్దాడ రాము ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో గ్రామ సర్పంచ్ చింతలవెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. గ్రామ మండల నియోజకవర్గం స్థాయిలో మంత్రి ముత్యాలనాయుడు చేస్తున్న అభివృద్ధికి ప్రజా సేవకు అకర్షితులై రాము పార్టీలో చేరారు. తారువ కారా ్యలయంలో రాముకు కండువా వేసి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాము మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా గ్రామల స్వరూపాన్ని మలచిన ముత్యాలనాయుడు నాయకత్వాన్ని ఆయన కొనియాడారు. ఆయన వెంట పలువురు గ్రామస్థులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కుపోరాట సమితి శిబిరానికి గంటా సంఘీభావం

**విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**

మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు బుధవారం విశాఖ ఉక్కు పోరాట సమితి పోరాటానికి 1000రోజులు పూర్తయిన సందర్భంగా విశాఖ ఉక్కు పోరాట సమితి శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. స్టీల్ ప్లాంట్ సాధించుకోవడదానికి 32మంది ప్రాణత్యాగం చేశారు. 1966 విద్యార్థులర్యాలీలో పోలీస్ కాల్పుల్లో 9 ఏళ్ల బాలుడు బలి అయ్యడు స్టీల్‌ప్లాంట్ మాది అనే భరోసా తో 33 వేల ఎకరాల భూములు స్వచ్ఛందంగా ఇచ్చిన విశాఖ ప్రజల సెంటిమెంటుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుకుంటున్నాయి. ప్రైవేటీకరణ పేరుతో చవకగా ప్రైవేటు వ్యక్తులకు స్టీల్ ప్లాంట్ ను కట్టబెట్టాలనే ఆలోచన తక్షణమే విరమించుకోవాలి ఇలాంటి ప్రతిపాదనే గతంలో వచ్చినప్పుడు అప్పటి ప్రధాని తెలుగు తేజం పి వి నరసింహారావు దాన్ని ఆపేశారన్నారు. ఛత్తీస్ ఘడ్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ఆ రాష్ట్రంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదన విరిమంచుకుంటామని ప్రకటించిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని విస్పష్ట ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కార్మికశక్తి పోరాట స్ఫూర్తికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వల్లే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం ముందుకు వెళ్లింది. ఈ సమస్యను పరిష్కరించకుండా ప్లాంట్ ను నిలువనా నాశనం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది ఈ విషయాలను పక్కదారి పట్టించడానికి బిజెపి ఎంపీ జేవీఎల్ నరసింహారావు విశాఖ స్టీల్ను ప్రైవేటీకరణ చేయడం లేదని పూర్వం వైభవం తెస్తామని ప్రకటించడం చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే అద్భుతమైన ఆర్థిక ప్రగతి సందర్భంగా తెలిపారు.

# శ్రీప్రకాష్ విద్యానికేతన్ చిన్నారుల కిడ్స్ డే సంబరాలు

**విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**

విశాఖ ఉడా చిల్డ్రన్ ఎరీనా వేదికగా శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ చిన్నారుల కిడ్స్ డే సంబరాలు అంబరాన్ని తాకాయి పువ్వు పుట్టగానే పరమళిస్తుందని అన్న నానుడి శ్రీ ప్రకాష్ విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనతో మరొకసారి రుజువయింది ఈకార్యక్రమంలో ఉడా చిల్డ్రన ఏరీనా ప్రాంగణంలో విద్యార్థులు దీపాల దీపావళి అనే అంశాన్ని ప్రధానంగా తీసుకొని ప్రదర్శనకై నిలిపిన అందమైన దీపాలలో ముఖ్యంగా క్లేతో తయారు చేసిన నెమలి దీపాలు చిన్న చిన్న కుండలతో తయారుచేసిన దీపాలు గాజులు , స్పూన్సు తో తయారు చేసిన దీపాలు, గ్లిట్టర్ పేపర్స్ తో తయారు చేసిన దీపాలు, ఇయర్ బర్డ్స్ తో తయారు చేసిన దీపాలు గణేష్ దీపాలు సిడి ప్లేయిర్‌తో తయారు చేసిన దీపాలు, కుందన్స్ బీట్స్, లేసులను ఉపయోగించి తయారు చేసిన దీపాలు బాటిల్ దీపాలు, ఫిష్ బౌల్ దీపాలు, చైల్డ్ ఫ్రెండ్లీ దీపాలు లోటస్ దీపాలు డ్రామ్ దియా స్టాండ్‌లు ఫ్లవర్ వాజ్‌లు, వర్ధపదార్థాలతో తయారు చేసిన మొక్కలు వివిధ కొవ్వొత్తుల ఆకృతులు, వెదురు కర్రతో తయారుచేసిన ఫ్లవర్‌వాజ్ మరియు మాస్కులు ప్రేక్షకులను ఎంతగానో అకట్టుకున్నాయి.ఈకార ్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాయిత్రీ విద్యా పరిషత్ స్థాపకులు ప్రొఫెసర్ రాజగణపతి ప్రగాఢ ఫెడియాట్రీషన్ డాక్టర్ రజిని ముఖర్జీ షాడో ఆర్టిస్ట వెంట్‌రిలోకిస్ట ప్రహ్లాద ఆచార్య విచ్చేసిన సభా ప్రాంగణంలో ఉన్న దీపాల ప్రదర్శనను తిలకించి విద్యార్థులను వారి సృజనాత్మక శక్తిని ఎంతగానో అభినందించారు. చల్లని సాయంత్ర సమయాన ముందుగా శ్రీ ప్రకాష్ విద్యార్థులచే ప్రదర్శించబడిన తరంగ్ అతిథులుగా తల్లిదండ్రులకు విద్యార్థులకు వీనుల విందు చేసింది.దివాలి డాజిల్ అనే నృత్యప్రదర్శనతో చిన్నారులు ప్రేక్షకుల మదిని దోచారు. అనంతరం అతిథులకు ధన్యవాదాలు తెలిపుతూ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి ముగిసాయి. కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యానికేతర్ డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ పాల్గొని విద్యార్థుల సృజనాత్మకతను అభినయ ప్రదర్శనలను అభినందించారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

**-1000 రోజుల సందర్భంగా మానవహారం -బంద్ పాక్షికం - మూతపడ్డ విద్యాసంస్థలు**




**విశాఖసిటీ నవంబర్ 8, ప్రభాతవార్త**

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటకరణ ఆపాలని కూర్మన్నపాలెం కూడలిలో చేస్తున్న పోరాటానికి వెయ్యి రోజులు బుధవారంతో పూర్తిఅయింది. ఈ సందర్భంగా నగరంలో వామపక్ష పార్టీలు, అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆర్‌టిసీ కాంప్లెక్స్ వద్ద వున్న గురుజాడ విగ్రహం వద్ద మానవ హారం , నిరసన ధర్నా జరిగింది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకుకోసం మొదలైన పోరాటం 1000 రోజులకు చేరింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేదాకా తగ్గేదే లేదంటూ ఉమ్మడి పోరాట కమిటీ బుధవారం కూడా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కారు. విద్యాసంస్థలు స్వచ్ఛంధంగా మూతపడ్డాయి. ఇలా ఉండగా మానవహారం కార్యక్రమానికి సిఐటియు విశాఖజిల్లా కార్యదర్శి ఆర్‌కె ఎస్‌వి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ గత 1000 రోజుల నుండి పోరాడుతున్న కార్మికులకు ప్రజానీకానికి అభినందనలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ సాధన కోసం 32 మంది యువకిషోరాలు తమ ప్రాణాలను త్యాగం చేసారన్నారు. 57 మంది వామపక్ష పార్టీల ఎమ్మెల్సీలు, ఎంపిలు, తమ పదవులకు రాజీనామా చేసారన్నారు. స్టీల్‌ప్లాంట్ సాధన కోసం రైతులు 26 వేల ఎకరాల భూములను తృణప్రాయంగా ఇచ్చారన్నారు. ఇంతటి త్యాగాలతో సాధించుక్కున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం కారుచౌకగా కార్పొరేట్‌కంపెనీలకు కట్టబెట్టాడానికి ప్రయత్నిస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం రాష్ట్రంలో వున్న ప్రజానీకం, కార్మికులు, విద్యార్థులు, యువజనలు, మహిళలు రైతులు వ్యవసాయకార్మికులు పెద్దఎత్తున ఐక్యంగా పోరాడుతున్నారన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వస్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహారించుకొనే వరకు ఎలాంటిత్యాగాలు కైన సిద్ధంగా వున్నామన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణకోసం బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ జయప్రదంగా జరిగిదన్నారు.విద్యార్థి యువజనలకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు, యువజనలు పోరాటానికి దిగితే ఆ పోరాటం తప్పక విజయం సాధిస్తుందన్నారు. సిఐటియు, ఎఐటియుసి జిల్లా కార్యదుర్శలు ఆర్‌కెఎస్‌వి.కుమార్ , అచ్చుతరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికార వైసీపీ పార్టీ ప్రతిపక్ష తెలుగుదేశం జనసేన పార్టీలు స్టీల్‌ప్లాంట్‌ని అమ్మేస్తామన్నా మోదీ ప్రభుత్వానితో అంటకాగుతున్నాయన్నారు. ఈ పార్టీలకు ఏ మాత్రం చిత్తశుద్ధివున్నా మోదీ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కార్మిక ప్రజా సంఘాలను కలుపుకొని స్టీల్‌ప్లాంట్ రక్షణకోసం పోరాడాలన్నారు. ఈ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో నవంబరు 26 నుండి 28 వ తేదీవరకు మహా ధర్నా 72 గంటల పాటు జరుగుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేవరకూ ఎన్ని రోజులైన ఈ పోరాటాన్ని కొనస్తామన్నారు.

# సూరంపాలెంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ



**రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామంలో బుధవారం మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం జరిగింది. టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చాక చేయబోయే సంక్షేమ పథకాల గురించి ఇంటింటా వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచితంగా గ్యాస్ సిలండర్లు, ఇవ్వడం జరుగుతుందని పెద్ధిరాజు, క్లష్టర్ ఇన్‌చార్జి ముప్పన కేశవ్ వివరించారు. ముప్పన కేశవ్, ఉపాద్యక్షులు కనిగిరి శ్రీనివాస్, వార్డుమెంబర్లు ఈకా అచ్చిరాజు, బి.యల్.ఏ అడిగర్ల అప్పలనాయుడు, అడిగర్ల నాగరాజు, తానారి శ్రీను, చిటికెల మరినయ్య, చిటికెల శ్రీను, కొసిరెడ్డి రామకృష్ణ, యూత్ అద్యక్షులు బారంగి అనుదీప్, జెట్టి మధు, మరిచర్ల శ్రీను, అద్దేపల్లి చిన్న, గంగిరెడ్ల బుజ్జి, చెక్కా లోవరాజు, అద్దేపల్లి శివ, కర్రి రాజుబాబు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్డంగి పంచాయతీలో పథకాల ద్వారా రూ.15 కోట్ల లబ్ధి

**రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం, రేవటిపాలెం, జమ్మిచావిడి గ్రామాల్లో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఇంటింటా సంక్షేమంలో భాగంగా రూ.15 కోట్లు పథకాల లబ్ధి నేరుగా లబ్ధిదారులకు అందటం జరిగిందని, అవినీతికి తావులేని పాలన ఈప్రభుత్వంలో జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉప్పరివీధిలో సిసి రోడ్డు కావాలని, పాఠశాల భవనం ఉన్నా కొనసాగటం లేదని ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. వెంటనే సంబందిత యంఇఒ .2 సూరయ్యరెడ్డితో సమస్యను పరిష్కరించమని సూచించారు. సిసిరోడ్లు మంజూరైనాయన్నారు. జెడ్డంగి.. చిన్నయ్యపాలెం మీదుగా సింగంపల్లి గ్రామం వరకూ రూ.2కోట్లతో బిటి రోడ్డు వేయడం జరుగు తుందని ఎమ్మెల్సీ అన్నారు. అభయహస్తం పథకంలో సొమ్ములు ఇవ్వలేదని ఎమ్మెల్సీకి మొర పెట్టుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పథకంలో ఇళ్ళు, రోడ్డు కావాలని, విద్యుత్ సమస్యలను ప్రజలు అర్జీలను ఇచ్చారు. వానను సైతం లేక్క చేయకుండా కార్యక్రమం సాగింది. చిన్నయ్యపాలెంలో యువకులకు వాలీబాల్ కిట్లను ఎమ్మెల్సీ ఇచ్చారు. మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకటలక్ష్మి, కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, ఆగూరి సుబ్బలక్ష్మి, చీడి శివ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఏపిఓ సురేష్‌కుమార్, సిసి సూర్యనారాయణ, సిడిపిఓ యల్.దేవమణి, హౌసిం గ్ వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, విద్యుత్ ఏఇ చిన్నబాబు, యంఇఓ సూరయ్యరెడ్డి, సిఐ షేక్ బాజీలాల్, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, వైసిపి నేతలు నాగులపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, శింగిరెడ్డి రవి, చింతలపూడి వెంకటరమణ, దొంగర శ్రీనివాస్, చీడెం తమ్మారావు, లవుడు బాబూరావు, పోసిన అప్పారావు, కనిగిరి వీరబాబు, అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, బదిరెడ్డి శ్రీధర్, సచివాలయ ఉద్యోగులు ఆనంద్, ప్రవీణ్, ప్రసన్న, తేజశ్రీ, నాగమణి, కార్యదర్శి పావని, వలంటీరు పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి
# ఓర్వలేక తప్పుడు ప్రచారం

**- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**




**పాడేరు,నవంబర్ 8,ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అభివృద్ధి లేదంటూ టిడిపి తప్పుడు ప్రచారం చేస్తుందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సంక్షేమానికిని వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాదాన్యత ఇస్తుందని పాడేరు ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.బుధవారం రాత్రి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈనెల పల్లెబాట పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు మళ్లీ కావాలనే కొత్త కార్యక్రమంలో ప్రజల్లోకి వెళుతున్నామని 2024 ఎన్నికల్లో వైనాట్ 175 టార్గెట్ లక్ష్యంతో ప్రజల్లోకి వెళుతున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమం ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభించనున్నామన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి నెరవేర్చిన ఘనత సిఎం వైఎస్ జగన్ దేనన్నారు.అబివృద్ధి సంక్షేమ అందిస్తూ ధిగ్విజయంగా ముందుకు వెళుతున్న ఏకైక పార్టీ వైసిపి అన్నారు.విద్య,వైద్య,వ్యవసాయానికి అధిక ప్రాధ్యానత ఇచ్చి బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించిన మా వైసిపి ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు.రైతు భరోసా,చేయూత,అమ్మఒడి ఇలా అన్నారకాల పథకాలు దిగ్విజయంగా అమలు చేస్తూ ప్రజలకు అందిస్తున్నామన్నారు.2019 నుంచి 2023 సంవత్సరం పోల్చుకుంటే తలసరి ఆధాయం దేశంలో ఉన్నఅన్నిరాష్ట్రాల కంటే ఆధ్రప్రదేశ్ రాష్ట్రం మెట్టమొదటి స్థానంలో ఉందన్నారు.సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధ్యానత ఇస్తుందన్నారు.రాష్ట్రంలో ఏ కొసానా అభివృద్ధి కనిపించలేదని టిడిపి చెబుతున్న మాటను తాను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.అవాస్తవం..వాస్తవం లేదన్నారు.వైసిపి ప్రభుత్వం రాష్ట్రముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత మైక్రో స్మాల్‌మీడియం ఎంటర్‌ప్రైజెస్ 2లక్షల,50 వేలు రాష్ట్రంలో స్థాపించబడిందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.దీంట్లో బాగంగా 16లక్షల 57వేల మందికి ఎంఎస్‌ఎంగ ల ద్వారా ఉపాది కల్పించడం జరిగిందన్నారు.ఈజీఆఫ్ డూయింగ్ బిజినెస్ ఆంధ్రప్రదేశ్ నెం-1లో ఉందన్నారు.ఇంర్రస్టీస్ సమ్మిట్‌లో జిందాల్,ఉటిసి,రిలియన్స్,అధానీ గ్రూప్స్ కంపెనీలు పెడుతూ లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అన్నారు.నిరుద్యోగులు ఉండకూడదని పరిశ్రమలు తీసుకువస్తూ ఉపాధి కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్న ఏకైక సిఎం వైఎస్ జగన్ అన్నారు.టిడిపి హాయాంలో రేషలైజేషన్ పేరుతో పాఠవాలలు మూసివేస్తే సిఎం జగన్ నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్ది 11వేల కోట్లు ఖర్చు చేసారన్నారు.ఎవరూ ఊహించని విధంగా విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టి గ్లోబల్‌లాంగ్‌వేజ్‌ను పేద ప్రజలకు అందజేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌దన్నారు.వైద్యరంగంలో ఏజెన్సీ లో గిరిజనులకు శాశ్వత వైద్య అందుబాటులో ఉండేలా పాడేరులో మెడికల్‌కాలేజీ నిర్మాణం చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో నాలుగు ఓడరేవులు,10 కొత్త షిపింగ్ హార్బర్లు,రెండు విమానాశ్రయాలు,17 మెడికల్‌కాలేజీలు,రైతులకు వ్యవసాయ భూ పట్టాలు పంపిణీ, రైతులకు వ్యవసాయ యంత్రాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఇవి అభివృద్ధి కాదా అంటూ టిడిపిని ఎమ్మెల్యేప్రశ్నించారు.అభివృద్ధినరి చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.గడప గడపలో భాగంగా 195 గ్రామపంచాతీల్లో పర్యటించి ప్రతీ గ్రామాన్ని సందర్శించి ప్రతీ తలుపును తట్టి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా స్వయంగా వెళ్లి చూసానని ఎమ్మెల్యేగా తాను ఎంతో గర్వపడుతున్నానన్నారు.పల్లెబాట పేరుతో ప్రతీ పంచాయితీలో పర్యటించి అక్కడ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలతో చర్చించి అక్కడ రాత్రి బస చేసి జెండా అవిష్కరణ చేపట్టనున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు వైసిపి శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మిపిలుపు నిచ్చారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,సర్పంచ్ వంతల రాంబాబు,ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి,లకే రామకృష్ణ పాత్రుడు,పసుపుల సత్యనారాయణ, లింగమూర్తి,దశమూర్తి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు బసవన్నదొర,తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల తనిఖీ



**రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల నాలుగు గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలు, కళాశాల వసతి గృహాన్ని ఇన్‌చార్జి ఏటిడబ్ల్యూఓ కె.వరప్రసాద్ ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. సింగంపల్లి, రాజవొమ్మంగి బాలురు, బాలికల సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలు, తాళ్ళపాలెం ఆశ్రమోన్నత పాఠశాల, కళాశాల వసతి గృహాలను తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలన, స్టోర్ రూమ్‌లో ఉన్న వస్తువుల నాణ్యతలు, విద్యార్థులు పఠనా సామర్థ్యం, మోనూని పరిశీలించారు. సుబ్రమణ్యేశ్వరి, నాగసుశీల, దినకర్, వై.సత్యవతి, ఎల్.చినంజీవి, వార్డెన్లు రాజబాబు,పద్మ, సిబ్బంది బాబు సుధాకర్ పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన 8 స్కూలు ఆటోలపై కేసులు నమోదు



### నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మాధవధార, నవంబర్ 8, ప్రభాతవార్త

నేడు జిల్లాలో స్కూలుకు తీసుకోనుపోవు ఆటోలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక సంఖ్యలో స్కూలు విద్యార్థులను తీసుకోనుపోవుచున్న ఆటోలపై 8 కేసులను నమోదు చేయడం జరిగింది. ఎవ్వరైనా ఆటోలలో అధిక ప్యాసింజర్లను ఎక్కించిన, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకుపోయిన, ప్రమాదకరమైన రీతిలో ప్రయాణీకులను ఎక్కించిన, నడిపిన వారి వాహనాలను సీజు చేస్తామని తెలిపారు. కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థి అదృశ్యం



మాధవధార, నవంబర్ 7, ప్రభాతవార్త

ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన ఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సిద్దార్థ నగర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. కంచరపాలెం పోలీసులకు ఇచ్చిన పిర్యాదు ప్రకారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పోలీస్ వారికీ జుత్తుక్క దుర్గ అనే మహిళ వాళ్ళ కుటుంబంతో భార్య, భర్త, ఇద్దరు పిల్లలతో నివాసం వుంటున్నారు. జుత్తుక్క దుర్గ అనే మహిళ వాళ్ళ కుమారుడు జుత్తుక్క తేజ ఇంటర్మీడియట్ చదువుతూ కొత్తవలసలో గల హాస్టల్లో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు. దసరా సెలవులకు అని కొత్తవలస నుంచి సిద్దార్థ నగర్ ప్రాంతంలో ఉంటున్న వారి నివాసానికి అక్టోబర్ 17వ తేదీ నాడు వచ్చి మరల తిరిగి హాస్టల్‌కు వెళ్లేందుకు నవంబర్ 4న ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రి 8గంటలకు వస్తాను అని చెప్పి ఎప్పటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురి అయ్యి అప్పటి నుంచి తెలిసిన వారికీ అందరిని అడగడం జరిగిందని అయినప్పటికి ఆచూకీ లభించక పోవడంతో పోలీస్ స్టేషన్‌లో జుత్తుక్క దుర్గ అనే మహిళ పిర్యాదు చేసినట్లు పోలీస్ వారు తెలిపారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తప్పిపోయిన వ్యక్తి వయసు 17సం.లు ఉంటాయని, 5 అడుగుల 5అంగుళాలు ఎత్తు, చామన్ ఛాయా రంగు ఆకారం కలిగి ఉంటారని, ఇంట్లో నుంచి వెళ్ళిపోయినప్పుడు బ్లాక్ జీన్స్, బ్లూ టీషర్ట్ చేసుకున్నారని కావున ఎవరికైనా ఆచూకీ లభ్యం ఐతే వెంటనే దగ్గరలో పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేయాలనీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కంచరపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయి నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ వరహానరసింహం విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన



పెదబయలు, నవంబర్ 8, ప్రభాతవార్త

పెదబయలు మండలం అడుగులపుట్ పంచాయితీ సింధుపుట్ గ్రామం నుండి అల్లంపుట్టు వరకు సుమారు 80లక్షలతో 1.5 కిలోమీటరు శంకుస్థాపన చేసిన అరకువాలీ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ వెంట స్థానిక సర్పంచ్ కొర్రా వరహాలమ్మ జడ్పీటీసీ సభ్యులు కూడా బొంజు బాబు రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు వంతాల ఆనందరావు మాజీ జడ్పీటీసీ కొంట్టా సూర్యనారాయణ మాజీ జడ్పీటీసీ జర్సింగి గంగభవాని మండల కన్వినర్ కొర్రా కనకరాజు రుడాకోట్ట సర్పంచ్ కాతారి సురేష్ కుమార్ కుంతుర్ల సర్పంచ్ వంతాల చిన్నారావు మాజీ గోమంగి సర్పంచ్ పాంగి సింహాచలం మాజీ ఎంపీటీసీ సభ్యులు పోయిభ కృష్ణారావు కొర్రా సింహాచలం నాయకులు కూడా అనంతరావు పాంగి జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలోకి వంద కుటుంబాలు చేరిక



పెదబయలు, నవంబర్ 8, ప్రభాతవార్త

పెదబయలు మండలం అడుగులపుట్ పంచాయితీ సర్పంచ్ కొర్రా వరహాలమ్మ, ఆమె భర్త కొర్రా నూక రాజుతో పాటు సుమారు వంద కుటుంబాలు వైఎస్సార్సీపీలోకి ఆహ్వానిస్తున్నట్లు ఎంఎల్ఏ చెట్టి పాల్గుణ తెలిపారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు వంతాల ఆనందరావు జడ్పీటీసీ సభ్యులు కూడా బొంజుబాబు మాజీ ఎంపీపీ జర్సింగి సూర్యనారాయణ మాజీ జడ్పీటీసీ కొంట్టా సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ జర్సింగి గంగభవాని, సర్పంచ్ కాతారి సురేష్ కుమార్, సీకారి సర్పంచ్ గులేల్లి కృష్ణారావు, మండలం కన్వినర్ కొర్రా కనకరాజు, జెసిస్ కన్వీనర్ గంపరాయి అజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోయిభ కృష్ణారావు, నాయకులు కూడా అనంతరావు పాంగి సింహాచలం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ



యలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ తేజ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిఈ వీరయ్యకు కొమ్మాయి గుండం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి కొన్ని సూచనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్త, బెజవాడ నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి పట్టణ శాఖ అధ్యక్షుడు ఎర్రయ్య దొర కోఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తబంద్




యలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా బుధవారం యలమంచిలి ప్రాంతంలో బందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.బాబ్జి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బాలాజీ మాట్లాడుతూ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడాని వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉద్యమం నవంబర్ 8వ తేదీకి వెయ్యి రోజులవుతున్న సందర్భంగా మరొకసారి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలి ఉద్దేశంతో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బందుకు పిలుపుఇవ్వడం జరిగింది. ఎంతోమంది ప్రాణాలు అర్పించి ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర విభజన హామీలను భాగమైన కడప స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఈ అంశాల పైన కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడంలో విఫలం అయ్యారు. దేశంలో కానీ రాష్ట్రంలో కానీ నిరుద్యోగ యువతకి ఉపాధి కావాలంటే ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఉంటేనే జరుగుతుంది కాబట్టి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ విధానాలు ఆపుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసి రావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు చరణ్, ధనరాజు, వరహాలు ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు కేశవ, శ్రీను, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి తులసిరావు సంస్మరణ దినం

యలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త

దివంగత విశాఖ డైరీ మాజీ ఆడారి తులసీరావు సంవత్సరిక దినోత్సవం యలమంచిలిలో వారి నివాసం నందు ఏర్పాటు చేయగా, ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన పలువురు నాయకులు, పెద్దలు తులసి రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి తన తనయుడు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్‌ను, కుమార్తె మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారిను పరామర్శించారు. వీరిలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతమ్మ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బి ప్రసాద్ విశాఖపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, స్థానిక ఎమ్మెల్యే వి రమణ మూర్తి రాజు, విశాఖ డైరీ ఎండి వెంకట్రావు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ,నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, విశాఖ డైరీ డైరెక్టర్లు,ఉమ్మడి జిల్లాలో ఉన్న పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త యలమం చిలి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి వైసిపిలో చేరిన టిడిపి సీనియర్ నాయకులు పెద్దాడ రాము



మాడుగుల, నవంబర్ 8, ప్రభాతవార్త

దేవరపల్లి మండలంలోని ఏ.కొత్తపల్లి అచ్చయ్యపాలెం శివారు గ్రామానికి చెందిన పెద్దాడ రాము ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో గ్రామ సర్పంచ్ చింతలవెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం వైసిపి పార్టీలో చేరారు. గ్రామ, మండల, నియోజకవర్గం స్థాయిలో మంత్రి ముత్యాలనాయుడు చేస్తున్న అభివృద్ధికి, ప్రజా సేవకు ఆకర్షితులై రాము పార్టీలో చేరుతున్నట్టు రాము తెలిపారు. ఈ సందర్భంగా తారువ కార్యాలయంలో రాముకు కండువా వేసి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాము మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా గ్రామల స్వరూపాన్ని మలచిన ముత్యాలనాయుడు నాయకత్వాన్ని అయన కొనియాడారు. ఆయన వెంట పలువురు గ్రామస్థులు, నాయకులు ఉన్నారు.


## ప్రమాద బాధితులకు పరామర్శించిన డిప్యూటీ సీఎం



మాడుగుల, నవంబర్ 8, ప్రభాతవార్త

మాడుగుల మండలం అవురువాడకు చెందిన దేముడమ్మ, రాజులమ్మ, లక్ష్మిలు 2న మాడుగుల మండలం ఘాటీ రోడ్డులో జరిగిన సామాజిక సాధికార యాత్ర అనంతరం తిరుగు ప్రయాణంలో గాయపడి కింగ్ జార్జ్ ప్రభుత్వ ఆసుపత్రిలో శరీర పునర్నిర్మాణ విభాగంలో చికిత్స పొందుతున్నారు. నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వారిని పరామర్శించి పండ్లు అందజేశారు. వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి డిప్యూటీ సూపరిడెంట్, సంబంధిత వైద్యులకు సూచించారు. మంగళవారం వారి కుటుంబ సభ్యులకు వైసిపి పార్టీ తరఫున ఒక్కొకరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

## క్షీర విప్లవ సారథికి నివాళులర్పించిన డిప్యూటీ



మాడుగుల, నవంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ డెయిరీ దివంగత ఛైర్మన్ అడారి తులసీ రావు సంస్మరణ కార్యక్రమం ఎలమంచిలి పట్టణంలోని తులసీనగర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని నివాళులర్పించారు. తులసీరావు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయని మంత్రి కొనియాడారు. ఆయన వెంట అడారి ఆనంద్, అడారి రామకుమారి తదితరులు ఉన్నారు.

## 14 నుంచి జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు



మాడుగుల, నవంబర్ 8, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు మాడుగుల గ్రంథాలయాధికారి వై.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు, పాటల పోటీలు, వ్యాసరచన, గ్రంథాలయ విశిష్టత జాతీయ నాయకుల కృషి, పుస్తక ప్రదర్శన, వంటి వివిధ కార్యక్రమాలు విద్యార్థులకు యువకులకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కాబట్టి ఈ వారోత్సవం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చోడవరం విద్యాసంస్థల బంద్ విజయవంతం



చోడవరం, నవంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకై కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల పిలుపుతో బుధవారం కేజీ టూ పీజీ విద్యాసంస్థల బంద్‌ను చోడవరంలో విజయవంతమైంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర నుంచి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మానవహారం చేపట్టారు. విద్యార్థి, యువజన సంఘ నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌కి సొంతగనులను కేటాయించాలని, స్టీల్ ప్లాంట్‌లో కాళిగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, ప్రభుత్వ రంగ సంస్థల నమ్మకాన్ని ఆపాలని, యువతకి భద్రతతో కూడుకున్న ఉపాధి అవకాశాలను కల్పించాలని, విభజన హామీలలో భాగంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ బంద్‌కు విద్యా సంస్థలు, ప్రజలు అందరూ తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున బందులో పాల్గొని విజయవంతం చేసినందుకు అలాగే ప్రైవేట్ యాజమాన్యాలు ధన్యవాదాలు తెలియజేశారు. పీడీఎస్ఓ జిల్లా నాయకులు సియ్యాద్రి. రుద్రి, ఏ.మౌనిక, బి.రాజేశ్, పద్దు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.వి.నాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా సభ్యులు సుందర్, ఎం.కామేష్, కె.సింహాచలం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు దేవుడు నాయుడు సంఘీభావాన్ని తెలిపారు.

## నరసాపురం ఎమ్మెల్యే ధర్మశ్రీ ఇష్టాగోష్టి



చోడవరం, నవంబర్ 8, ప్రభాతవార్త

చోడవరం మండలం నరసాపురం గ్రామంలో బుధవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్థానిక కార్యకర్తలతో ఇష్టా గోష్టి సమావేశం నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం వార్డుల్లో నెలకొన్న సమస్యలు, చేపడుతున్న పనులు తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ పేరుతో ఇష్టా గోష్టి సమావేశాలు నిర్వహించి సమస్యలపై చర్చిస్తున్నారు. వార్డుల్లో కొత్తగా వచ్చిన సమస్యలను అధికారులు దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకై నర్సీపట్నంలో బంద్ విజయవంతం




నర్సీపట్నం, నవంబర్ 8,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకై ఎస్ఎస్ఎస్ఐ, డివైఎఫ్ఎస్ఐ, ఎఐఎస్ఎస్, ఎవైఎస్ఐ సంఘాల అద్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ నర్సీపట్నంలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ఐ డివిజన్ కార్యదర్శి జి.గీతాకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ఏకైక భారీ పరిశ్రమ, ఉత్తరాంధ్రలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అని, దీనిని అమ్మేయాలని కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థి, యవకులు ప్రజలు సహించరన్నారు. తెలుగు ప్రజలు పోరాడి 32 మంది ప్రాణత్యాగాలతో, 16 వేల మంది రైతుల త్యాగఫలంగా సాధించుకున్న ఈ ప్లాంట్ను రక్షించుకుని తీరతామని, ప్రజలు వ్యతిరేకంగా పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు సరికదా దీనిని అమ్మడం సాధ్యం కాకపోతే మూసివేస్తామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి బెదిరింపులకు పూనుకున్నారన్నారు. ఆలస్యం అవుతున్న కొద్ది ప్రజలు, కార్మికులు నీరస పడిపోయి, ఉద్యమాన్ని వదిలేస్తారని. నరేంద్ర మోడీ ప్రభుత్వం భావించిందని, అయితే వారి అంచనాలకు భిన్నంగా రెట్టించిన ఉత్సాహంతో, పట్టుదలతో కార్మికుల పోరాటానికి విద్యార్థి, యవకలు మద్దతుగా నిలుస్తామన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఇటువంటి సంస్థను కాపాడుకోవడం ద్వారానే రాష్ట్ర యువతకి ఉపాది అవకాసాలు ఉంటాయని, బిజెపి. ప్రభుత్వం పరిశ్రమలను అమ్ముతుంటే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు ఓట్ల రాజకీయాలకు అధికార వైసిపి మొక్కుబడిగా అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులిపేసుకుందన్నారు. కావున విద్యార్థి, యవకలు ఐక్యంగా పోరాటాలతో స్టీల్‌ప్లాంట్ను రక్షించుకొంటామన్నారు. ఈ బంద్ వేములపూడి, కొత్త బయపురెడ్డి పాలెం.. బలిఘట్టం అనేక ప్రాంతాలు చేయడం. జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ఎస్ఐ డివిజన్ సభ్యులు పి.రాజు, ఎ.రాజు, ప్రసాద్, సాయి, రాజేష్, గౌతమ్, కుమార్ వెంకటేష్, కిరణ్, గంగాధర్, భూషణ్, శివ, గణేష్, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నర్సీపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టంనకు చెందిన తమరాన చినబాబు ఏకైక కుమారుడు తమరాన రవితేజ 2017లో బలి ఘట్టం గ్రామంలో గల ఉత్తర వాహిని నదిలో పుణ్య స్థానానికి వెళుతూ బైక్ ప్రమాదంలో చనిపోయాడు. ఈ మేరకు వారి కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు వివ రించడంతో ఎమ్మెల్యే చొరవతో సీఎం సహాయనిధి కింద రూ.2 లక్షలను మంజూరు చేశారు. ఈ మేరకు ఈ చెక్కును బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబానికి అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాను తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై మొగ్గు వద్దు.. చదివే ముద్దు...



హుకుంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

ఆడుతూ పాడుతూ చదువుకునే పసి వయసులో బాల్య వివాహాలపై మొగ్గుచూపి తన బ్రతుకులు బుగ్గిపాలు చేసుకోవద్దని అంగన్వాడి ప్రాజెక్టు పిడి ఎన్.సూర్య కాంతం కోరారు. మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాల బాలికలకు, పెదగరవు హుకుంపేట బాలికల కునిర్వహించిన బాల్యవివాహాల వలన నేడు సమాజంలో జరుగుతున్న స్థితిగతులను మనకు కళ్ళు కట్టినట్టు చూస్తున్నామన్నారు. బాల్య వివాహాల వలన జరుగుతున్న నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర్ బాలికలు బాల్య వివాహాలపై మొగ్గు చూపడం వలన చిన్న వయసులో పెళ్లి జరిగినట్లయితే గర్భం దాల్చిన అమ్మాయి, పుట్టబోయే బిడ్డకి రక్తహీనతతో జన్మించే అవకాశం ఎక్కువగా ఉందని అదే కాక చిన్నతనంలో పెళ్లి కావడంతో మాత శిసుమరణలుకూడా సంభవిస్తున్నాయని అదేకాక ఎక్కువగా గిరిజన ప్రాంతంలో మాతాశిశు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే అత్యవసర సమయంలో దిశ యాప్ ఉపయోగించడం వంట అంశాలే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రత మోస పేరుతో మాటలకు ఎవరు చెప్పిన నమ్మకూడదు అని, చదువుకోవడం వల్ల కలిగే లాభాలను కూడా వివరించారు. అనంతరం దిగుడు పుట్టు, బండ్లమామిడి, తాడేపుట్టు, పెదగరువు అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి గర్భిణీ బాలింతలకు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. టి హెచ్ఆర్ ఇవ్వవలసిన గర్భిణీ బాలింతలకు 10వ తేదీ లోపు ఇవ్వాలని, పిపి, 1పి పిటు ఆక్టివిటీ క్యాలెండర్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు.

## 9న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని మైక్ ప్రచారం



నర్సీపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9న నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని మంగళవారం మైకు ప్రచార రథాన్ని పార్టీ సీనియర్ నాయకులు చిటికెల అప్పలనాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకమై ఈనెల 9న జరిగే బహిరంగ సభకు కదలి రావాలన్నారు. అలాగే నాలుగు మండలాల్లో బహుజన చైతన్య రథం ప్రచారం నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ కన్వీనర్ కొల్లు గంగాధర్, బివిఎఫ్ జిల్లా కన్వీనర్ ఆనంద్, పార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ కిల్లాడ సూరిబాబు, గొలుగొండ మండల నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ నేషనల్ ఒపెన్ కరాటేలో సత్తాచాటిన అల్లూరి జిల్లా యువకులు



హుకుంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

ఫస్ట్ నేషనల్ ఒపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2003 పోటీలలో సత్తాచాటిన అల్లూరి జిల్లా యువకులు హైదరాబాద్‌లోని ఈ నెల 5న మేకల వెంకటేష్ పంక్షన్ హాల్‌లో జరిగిన జాతీయ కరాటే, తైక్వాండో, కుంగ్ ఫూ ఛాంపియన్‌షిప్ 2023 పోటీలలో 8 రాష్ట్రాల నుండి 2000 మంది క్రీడకారులు పాల్గొన్నారు. ఇందులో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రీడాకారులు, కటారి.అరుణ్ బాబు, వంతాల బాలేష్, బడ్నాయిని కృష్ణమూర్తి, బోడ్డ నవీన్ కుమార్, సెగ్గే మహేష్‌బాబు, పూజారి, రామకృష్ణలు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మా విజయం వెనక మా గురువుగారి కష్టం ఉందని మేము ఈ విజయం సాధించడానికి మాస్టర్ రామారావు ఎంతో ప్రోత్సహించారని అలాగే మా తల్లిదండ్రులు ప్రతి స్థాయిలో మాకు మద్దతు ఇచ్చారని అన్నారు. మేము ఇటీవల హైదరాబాదులో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో ఈ బంగారు పతకాన్ని గెలుచుకున్నందున చాలా సంతోషంగా ఉన్నామని మరింతగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

## జగనన్నకు చెబుదాంలో వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి : కలెక్టర్



మునగపాక, నవంబర్ 8, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం (స్పందన)కు వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం మునగపాకలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమాధానంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలియజేయాలన్నారు. అర్జీలను వేగంగా పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం (స్పందనకు) 178 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయని అన్నారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణరాజ్, ఆర్డిఓ ఏ.చిన్నికృష్ణ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులాపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా గోసాల గోవిందరాజు ప్రమాణ స్వీకారం



మునగపాక, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలో నాగులపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా గోసాల గోవిందరాజులు పదవి బాధ్యతలు చేపట్టారు. ముందు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉపసర్పంచ్ భీశెట్టి దానకృష్ణ రెండున్నర సంవత్సరాలు పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా బుధవారం పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావుకి రాజీనామా లేఖను అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీకి చెందిన గోసాల గోవిందరాజును పాలకవర్గ సభ్యులందరూ ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. అనంతరం గ్రామస్తులు అందరూ పార్టీలకు అతీతంగా సాలువా, పూలమాలతో సత్కరించారు. మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్ జామి చిన్నమ్మలు, పిఎసిఎస్ అధ్యక్షులు మళ్ళ ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ కాశీ సురేష్,మాజీ సర్పంచ్ ఎల్లపు వెంకట భాస్కరరావు, పాల కేంద్రం అధ్యక్షులు దొడ్డి బుజ్జి, నాగులపల్లి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పొలమర శెట్టి నాగు, మళ్ళ అప్పలనాయుడు,మాజీ నీటి సంఘం అధ్యక్షులు భీమిశెట్టి వెంకట సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ పి.రాజ నాయుడు, పంచాయతీ వార్డు మెంబర్లు జామి రాజు, దొడ్డి ప్రకాష్,మళ్ళ కోటి, పెంటకోట గంగయ్యమ్మ,కోరిబిల్లి లలిత, రంగాల సూర్యకుమారి, గోసాల లక్ష్మి, రాపేటి లక్ష్మి, కర్రి యశోద, మళ్ళ భాస్కరరావు, రామేశ్వరరావు, పిచ్చుక ఈశ్వరరావు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తోంది

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి.శంకరరావు




పాడేరు, నవంబర్8, ప్రభాతవార్త

గిరిజనులకు ఎల్లవేళలా ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి. శంకరరావు స్పష్టం చేశారు. రెండు రోజుల ఏజెన్సీ పర్యటనలో భాగంగా బుధవారం. పాడేరు మండలం గొండెలి పంచాయతీ లింగాపుట్టు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి గిరిజన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఎన్ జగన్మోహన్ రెడ్డి పర్యటించిన లింగాపుట్టు గ్రామం సందర్శంచడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను నిర్మించడం వలన మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఏ సమస్య వచ్చినా ఎస్టీ కమిషన్ను సంప్రదించాలని సూచించారు.మహిళలు చైతన్యవంతంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. లింగాపుట్టు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గిరిజన ఆరాధ్యదైవం మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక జిల్లా ఆసుపత్రి (పాత)ని సందర్శించారు. అక్కడ వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసారు. నెలనెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. అదే విధంగా శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు నిర్వహిస్తున్న హెచ్.బి. పరీక్షలను పరిశీలించారు.

#### చైర్మన్‌ను కలిసిన జిల్లా కలెక్టర్, పిఓ....

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ పి.ఎం.ఆర్.సి భవనంలో కమిషన్ చైర్మన్ను మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు టి.నర్సింగరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.వెంకటలక్ష్మి, ఎస్టీ కమిషన్ సభ్యులు ఎం.విశ్వేశ్వరరాజు, రామలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, తహశీల్దార్ త్రినాధరావు నాయుడు, తడబారికి సురేష్, విశ్వ పాల్గొన్నార్ను.

## ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి సచివాలయ సమస్యలు




పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిఆర్ శంకర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లకే నాని పాత్రుడు, గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్నటువంటి వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఐటిడిఎ పరిధిలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించేలా, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ ఛానల్ కల్పించేలా మరియు గిరిజన ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులకు ప్రసుతి సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్ త్వరితగతిన అమలయ్యేలా వార్షిక ఇంక్రిమెంట్ బిల్లులను త్వరతగతిన విడుదల అయ్యేలా చూడాలని, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్‌లను రేషనలైజషన్ ప్రక్రియవల్ల గిరిజన ఉద్యోగులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని కోరుతు వినతిపత్రం అందజేశారు, ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్ రావు మాట్లాడుతూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతినా పరిష్కరమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని అల్లూరి జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గణేష్ రంజిత్ రామకృష్ణ మనోహర్ నాగరాజు మాధవి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.శంకర్రావు

## ఘన స్వాగతం పలికిన ఆలయకమిటీ



పాడేరు,నవంబర్8,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మవారినీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.శంకర్రావు బుధవారం దర్శించుకున్నారు. చైర్మన్ పదవి చేపట్టి తొలిసారిగా అమ్మవారి దర్శనానికి వచ్చిన కమిషన్ చైర్మన్ డా.శంకర్రావుకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, ఆలయకమిటీ గౌరవ చైర్మన్, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు, ఆలయ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు సాదర స్వాగతం పలికారు. చైర్మన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం చైర్మన్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాకప్పి ఘనంగా అలయకమిటీ సత్కరించారు. ఆలయ ప్రసాద కమిటీ అధ్యక్షులు ఉప్పల వెంకట రత్నం, కొట్టగుల్లి రామారావు, ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వరరాజు, సోషల్ మీడియా జిల్లా ఇంఛార్జి తడబారికి సురేష్, పాడేరు ఎంపీపీ రత్నకుమారి, కిముడు విశ్వ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు, తహసీల్దార్ వంజంగి త్రినాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణకై విద్యాసంస్థల బంద్




విజయనగరం అర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలో కొనసాగించకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్ విశాఖ కు్కు పోరాటానికి నవంబర్ 8తో వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. ఉదయం 8 గంటల నుంచి పలు పాఠశాలలో కళాశాలలో బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. అనంతరం కోట జంక్షన వద్ద నిరసన, మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగభూషణం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వెంకటేష్ పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి కె.గౌతమి మాట్లాడుతూ విద్యార్థి యువజన సంఘాలు తలపెట్టిన ఈ రాష్ట్రస్థాయి విద్యాసంస్థల బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసేందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 32 మంది బలిదానం, 23 వేల ఎకరాల విస్తీర్ణంలో కేవలం నాలుగు వేల కోట్ల పెట్టుబడితో ప్రారంభమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు 54 వేల కోట్ల తిరిగి చెల్లించి 32 లక్షల టన్నుల నుంచి 74 లక్షల టన్నులకు సామార్థ్యాన్ని పెంచుకుని నేడు మూడు లక్షల కోట్లు విలువ చేసే ఆస్తులతో లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ విశాఖపట్నం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన స్టీల్‌ప్లాంట్‌ను కారుచవకగా తమ అనుయులైన ఆదానీ అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఈ బంద్ సందర్భంగా విద్యార్థి యుజనల్లోకి విస్తృతంగా ప్రచారం చేశారని, ఈ క్రమంలో తమ సంఘాల నుంచి అన్ని రకాలుగా సహకారం ఉంటుందని తెలియజేశారు. అలాగే బంద్ నిర్వహణ నెల రోజుల నుంచి జరుగుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కీనసం చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షులు బూర వాసు, డివైఎఫ్ఐ జిల్లా అద్యక్ష కార్యదర్శులు రుద్రరాజు, హరీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, సౌమ్య, రామకృష్ణ, పి.గౌరీశంకర్, ఎ.సుమన్ తదితర విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మూడు లీటర్ల నాటుసారా స్వాధీనం

కొత్తవలస, నవంబర్ 8 ప్రభాతవార్త



స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలో ఎక్సైజ్ నేరాలకై ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.రాజేశ్వరి ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేంద్రకుమార్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వమించగా మండలంలో గొల్లపేట గ్రామంలో బొబ్బాలి వరలక్ష్మి అనే వమిళ వద్ద నుంచి ఒక లీటరు నాటుసారాను గుర్తించి ఎల్.కోట మండలంలో మార్లాపల్లి గ్రామంలో పి.సంహాచలం అనే మహిళ వద్ద నుంచి రెండు లీటర్లు నాటుసారాను గుర్తించి సదరు మహిళను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి నాటుసారాను సీజ్ చేయడం జరిగింది. సదరు మహిళలను రిమాండ్‌కి తరలించడం జరిగిందని సి.ఐ రాజేశ్వరి తెలిపారు.



## బంద్ సంపూర్ణం

బాడంగి, నవంబర్ 8 ప్రభాతవార్త

విద్యార్థి సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్ జయప్రదం అయ్యింది. మండలంలోని పలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. కోడూరు జడ్పీహెచ్ స్కూల్, షికారుగంజి మోడల్ స్కూల్, రామచంద్రపురం ఎంపిపిఎస్ స్కూల్, పూడువలస ఎంపిపిఎస్ స్కూల్, పిన్నవలస ఎంపిపిఎస్ స్కూల్ నాయకత్వం దగ్గరుండి మూయించారు. ఈ సందర్భంగా కోడూరు హైస్కూల్లో విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జోగి హరికృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్టానికి అన్ని విధాలుగా మోసం చేసిన బీజేపి రాష్ట్రానికి తలమానికంగా విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు పరం చేస్తున్నారని దానికి వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతుందన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే బడుగు, బలహీన వర్గాలైన పేద విద్యార్థులకు భవిష్యత్‌లో ఉద్యోగాలు దొరకడం కష్టమని చెప్పుకొచ్చారు. ఇంత ద్రోహానికి వడిగడుతున్న బీజేపికి మద్దతుగా ఉన్న రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కేంద్రంతో పోరాడి రాష్ట్ర హక్కులకు నిలబడే పార్టీలకే విద్యార్థులు, యువజనులు మద్దతు ఇస్తారన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, చంటి, వాసు, మనీ, మహేష్ పాల్గొన్నారు.

## వైఎస్సార్ శ్రేణులతో ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం

కొత్తవలస, నవంబర్ 8 ప్రభాతవార్త



కొత్తవలసలో నేటి నుంచి జరగబోయే వై ఏపి నీడ్స్ జగన్ పల్లె నిద్ర అనే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంపై ముందుస్తుగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్లె నిద్ర ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన మంచిని ప్రజలకు చాటి చెప్పాలని కోరారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు అవినీతికి తోవ లేకుండా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరారు. ప్రతిరోజు సచివాలయ పరిధిలో జరిగే కార్యక్రమంలో ముందుగా మండల పార్టీ అధ్యక్షుడు వైఎస్సార్ సిపి శ్రేణులతో కలిసి సచివాలయంలో లబ్దిదారుల వివరాలను సేకరిస్తారు. మరుసటి రోజు ఉదయం గృహ సారథులు, గ్రామ,వార్డు వాలంటీర్‌తో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రచారం నిర్వహించాలని గత 2014లో టీడీపీ మ్యానోఫెస్టో, 2019లో వైఎస్సార్ సిపి మ్యానోఫెస్టో చదివి లబ్దిదారుల పట్టికను పూరించాలి. ప్రభుత్వ పాలన తేడా పోల్చి చెప్పి ప్రజాతీర్పు పుస్తకంలోని వారి పేరు నమోదు చేసి వైఎస్సార్ సిపి పరిపాలనలో పది పాయింట్లకి ఎన్ని పాయింట్లు వేస్తారని అడిగి తెలుసుకుని లబ్దిదారులకు మద్దతు నమోదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు నెక్కలి శ్రీదేవి, తూర్పాటి వరలక్ష్మి, ఎంపిపిలు నీలంశెట్టి గోపమ్మ, గేదెల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అద్యక్షుడు గొంపల్లి శివ, ఎల్.కోట మండల పార్టీ అ్యక్షుడు గుమ్మడి సత్యానారాయణ, జెసిఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్, వైస్ ఎంపిపి ఆవాల శ్యామల, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో దోమపోటు నివారణకై రైతులకు అవగాహన

పాచిపెంట, నవంబర్ 8 ప్రభాతవార్త



వరిపంటలో కాండం తొలుచు పురుగు, దోమపోటు నివారణకై రైతులకు అవగాహన మండల వ్యవసాయ అధికారి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంట రకాల్లో ఒకటైన ఆర్జీయల్ 2537 రకానికి కాండం తొలుచు పురుగు, దోమపోటు ఆశించిందని దోమపోటు నివారణకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని లేదంటే దాన్యం నూకలుగా మారే ప్రమాదం ఉందని అలాగే గింజ బరువు కూడా తగ్గి దిగుబడి తగ్గుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని బుధవారం మాతుమూరులో గ్రామ వరి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ వెన్ను వంచే దశలో ఉంటే కాండం తొలుచు పురుగు ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం లేదని తెల్లకంకి గతంలో జరిగిన నష్టానికి చిహ్నమని కాబట్టి పంట కోత దశలో మొదలుకు కోసుకుంటే దుబ్బులలో ఉండే కాండం తోలుచు పురుగు కోసిస్తా దశలను నివారించవచ్చని ఎలాంటి రసాయన మందులు పిచికారి చేయాల్సిన అవసరం లేదని అన్నారు. కానీ దోమపోటు ఆశిస్తే పిల్ల దోమలు తల్లి దోమలు వరి చేను మొదలుకు చేరి రసం పీల్చడం వల్ల వరి పంట సుడులు సుడుగులు ఎండిపోతుందని తప్పనిసరిగా చెస్, ఇమిడా క్లోప్రిడ్ సువాస్ పెక్షలాన్ వంటి మందులలో ఒకదానిని చేను బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలని తేలా తాటికూడ కషాయం, ఎకరానికి పది లీటర్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలో విత్తనశుద్ధికి ఉపయోగించే బీజామృతం తయారీని సిఆర్పీ తిరుపతినాయుడు రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ రీజనల్ యాంకర్ యశోదమ్మ రైతులు పాల్గొన్నారు.

## ఆనంద్ పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా సామాజిక సేవా కార్యక్రమాలు

నెల్లిమర్ల, నవంబరు 8 ప్రభాతవార్త



టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు, ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ కడగల ఆనంద్‌కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందకరమని టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. ఆనంద్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక రామతీర్థం జంక్షన్‌లో అభిమానులు బుధవారం ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని రవిశేఖర్, వనజాక్షి లాంఛనంగా ప్రారంభించారు.తొలుత కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరంతఈ సందర్భంగా వారు మాట్లాడారు. రక్తదానం మహాదానమని అన్నారు. ఎంతో మంది రక్తకొరతతో ప్రాణాలు విడుస్తున్నారని వారి ప్రాణాలను ఆదుకున్నట్లు అవుతుందని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 57 మంది రక్తదానంచేశారు. విజయనగరానికి చెందిన ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది రక్తసేకరణ చేశారు. అనంతరం ఆనంద్ అభిమానులు రవిశేఖర్ చేతుల మీదుగా కొలుసు వీధిలో పేదలకు బియ్యం పంపిణీ చేశారు. సామాజిక ఆసుపత్రిలోనూ, మారుతి ఆసుపత్రిలోనూ రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. కన్యకాపరమేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రవిశేఖర్‌తో పాటు పార్టీ జిల్లా మహిళా అధ్యక్షుడు వనజాక్షి, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,పతివాడ తమ్మినాయుడు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రి,రెడ్డి వేణు, కాళ్ల రాజశేఖర్, కలిశెట్టి శ్రీనివాసరావు, బయిరెడ్డి కళ్యాణ్, మహిళా నాయకురాళ్లు కింతాడ కళావతి, చీకటి సుహాసిని, కోట్ల సునీత, ఈపు మీనాక్షి, నరవ రామలక్ష్మి,ముడిమంచి లక్ష్మి,కాళ్ల సత్యవతి, పొడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పూజిత ఎంపిక

నెల్లిమర్ల, నవంబరు 8 ప్రభాతవార్త



చిత్తూరు జిల్లా తిరుపతిలో వచ్చే నెలలో జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్ -14 కబడ్డీ పోటీలకు మండలంలోని పారసాం ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని జి.పూజిత ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దన్నాన తిరుపతిరావు తెలిపారు. అలుగోలులో జరిగిన కబడ్డీ ఎంపిక పోటీల్లో పూజిత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిందని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పూజితను, ఆమెకు తర్ఫీదు నిచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌ను హెచ్‌ఎం తిరుపతిరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# టీచర్ల బదిలీల్లో భారీ అవినీతి, అవకతవకలు : టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున

విజయనగరం, నవంబరు 8 (ప్రభాతవార్త ప్రతినిధి)




టీచర్ల బదిలీల్లో అవినీతి జరుగుతోందని, విద్యా కానుక కిట్లలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వక ముందు టీచర్లు బదిలీల కోసం కొంత మంది రాజకీయ నాయకుల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలు చేసేవారని నాగార్జున వ్యాఖ్యానించారు. సదరు రాజకీయ నాయకులు ఎంతో కొంత సొమ్ము తీసుకుని బదిలీలు చేయించేవారన్నారు. విద్యా బుద్ధులు నేర్పించే గురువులు ఇలా ఇబ్బంది పడకూడదని, వారి గౌరవానికి భంగం కలగకూడదన్న ఆలోచనతో చంద్రబాబు నాయుడు టీచర్ల బదిలీల్లో కౌన్సెలింగ్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టారని నాగార్జున పేరొ క్నారు. కొన్ని ముఖ్యమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకుని కౌన్సెలింగ్ సిస్టమ్ ద్వారా టీచర్ల బదిలీలను పారదర్శకంగా నిర్వహించారన్నారు. కానీ బొత్స సత్యనారాయణ విద్యా శాఖా మంత్రి అయ్యాక ఈ సిస్టమ్‌ని పూర్తిగా మారే ్చశారని నాగార్జున విమర్శించారు. బొత్స సత్యనారాయణ గతంలో మంత్రిగా పనిచేసిన ఆ యా శాఖలన్నింటిపైనా అవినీతి ఆరోపణలు వచ్చాయని వ్యాఖ్యానిస్తూ ఇప్పుడు కూడా టీచర్ల బదిలీలకు సంబంధించి విద్యా శాఖపై అనేకానేక ఆరోపణలు వస్తున్నాయని నాగార్జున దుయ్యబట్టారు. రెగ్యులర్ కౌన్సెలింగ్ సిస్టమ్‌తో సంబంధం లేకుండా టీచర్ల బదిలీలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. తమకు నచ్చినట్టుగా, తమకు నచ్చిన వారిని బదిలీ చేయిస్తున్నారని ఆక్షేపించారు. సిఫారసు లేఖలకు రేటు పెట్టేశారని, టీచర్ల బదిలీల్లో నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్టుగా అనిపిస్తోందని నాగార్జున ఆరోపించారు. గతంలో ఉపాధ్యాయ సంఘాలు ఆరోపణలు చేసినప్పుడు యాభయ్యో, వందో తీసుకోకూడదా అని సాక్షాత్తూ మంత్రి బొత్స సత్యనారాయణే అన్నారని నాగార్జున పేర్కొన్నారు. సీఎంవో ప్రమేయం లేకుండా టీచర్ల బదిలీలు, డెప్యుటేషన్లు చేస్తున్న విషయం నిజం కాదా అని ఆయన మంత్రి బొత్స సత్యనారాయణను ప్రశ్నించారు. నిజం కాకపోతే విద్యా శాఖపై అనేక ఆరోపణలు వస్తున్నా సంబంధిత శాఖా మంత్రిగా బొత్స ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. అవసరం లేకపోయినా అదనంగా లక్షా డెబ్బయి వేలకు పైగా విద్యా కానుక కిట్లు ఎందుకు కొన్నారని, ఈ కిట్లన్నీ ఎక్కడ ఉన్నాయని, ఆ సొమ్మంతా ఎవరి జేబులోకి వెళ్ళిందని నాగార్జున ప్రశ్నించారు. తమ ప్రశ్నలకి సమాధానం అంటూ ఉంటే వెంటనే స్పందించి అసలు ఏం జరిగిందో, ఏం జరుగుతోందో చెప్పాలని బొత్స సత్యనారాయణను నాగార్జున డిమాండ్ చేశారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్

గజపతినగరం, నవంబర్ 8 ప్రభాతవార్త



చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. మంగళవారం రాత్రి గజపతినగరంలో శివరామ కృష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి పార్టీ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ మినీ మ్యానోఫెస్టోను ప్రజలకు వివరించారు. యువతకు, మహిళ ఇచ్చిన హామీలను ప్రతి ఇంటికి వెళ్ళి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నంనాయుడు, ఎఎంసి మాజీ డైరెక్టర్ కర్రి సత్యనారాయణ, కర్రి ఆదినారాయణ, మిడతన మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు

గుర్ల, నవంబర్ 8 ప్రభాతవార్త



ఈ రాష్ట్రంలో ప్రతీ పేదవాడు ఆరోగ్యంగా ఉండాలని ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని ఎంపిపి పొట్నూరు ప్రమీల పేర్కొన్నారు. సురక్ష కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో మండలంలో పాలవలస ఆమె స్వగృహంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ పేదరికం కాకుండా కార్పొరేట్ వైద్యానికి ఏ ఒక్కరూ దూరం కాకూడదని సంకల్పంతో సీఎం జగనన్న ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని రూపొందించి పేదవాడి కళ్లలో ఆనందం నింపారతి తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలపాలిట దేవుడైతే ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి ఆరోగ్యశ్రీలో మూడు వేల పై చిలుక రోగాలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. సుమారు నెల రోజులు పాటు గుర్ల మండలంలో అన్ని సచివాలయం పరిధిలో చేపట్టిన సురక్ష శిబిరాలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. గుర్ల మండలంలో 10,957 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. మరో 2,247 మంది నేత్ర పరీక్షలు చేయించుకున్నారన్నారు. పేదల కళ్లలో సంతోషం, పేదలపై చిరునవ్వు ఉండాలని చూసి మంచి మనసున్న వ్యక్తి సీఎం జగనన్న అని కొనియాడారు. మండలంలో ఉన్న సర్పంచ్‌లకు, ఎంపిటిసి సభ్యలకు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలు, అధికారులకు, వైద్య సిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రత్యేకమైన దన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 102 సంవత్సరాల వృద్ధునికి సన్మానం

గరుగుబిల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త



తోటపల్లిలో జరిగిన సిలబస్ డెవలప్‌మెంటు వర్క్‌షాప్‌లో 102 సంవత్సరాల వృద్ధుడు రొక్కం సత్యనారాయణ వారి నుంచి పాత తరం వ్యవసాయ పనులు, పర్యవరణ కథలను తెలుసుకుని రచయితలు ఆయనను సన్మానించారు.

## కృషి విజ్ఞాన కేంద్రానికి మా భూములు ఇవ్వం

దత్తిరాజేరు, నవంబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని చినతామరాపల్లి గ్రామానికి ఆనుకుని ఉన్న కొండ వద్ద కృషి విజ్ఞాన కేంద్రానికి మా భూములు ఇవ్వమని గ్రామస్తులు ఇంగిలాపల్లి సచివాలయం వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, కౌతు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, మాజీ ఎంపిటిసి మన్యాల ఎరుకునాయుడు దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వృత్తిదారులని నాశనం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఇప్పటికే సేకరించిన భూముల్లో ఎటువంటి నిర్మాణాలు చెప్పట్లదు. అలాగే సరిపడదానికన్నా మించి తీసుకున్నారు. కాబట్టి ఈ ప్రాంతాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సిద్ధమై మా భూమిని సేకరించకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ భూమ్మీద గొర్రెలు మేకలు మేపుకుని జీవనం సాగిస్తున్నామని నా పొట్ట కొట్టవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ప్రభుత్వం మొండివైఖరి సాగిస్తే ప్రాణత్యాగానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటపోయిన తిరుపతిరావు, శంకరరావు, లక్ష్మణరావు, రాములమ్మ, గౌరమ్మ వృత్తిదారులంతా పాల్గొన్నారు.

## నేడు ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

బొబ్బిలి, నవంబర్ 8 ప్రభాతవార్త

కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై మొదటిసారిగా బొబ్బిలి మండలంలో పారాది సచివాలయం నందు గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎమ్మెల్యే శంబంగి చిన వెంకట అప్పలనాయుడు కార్యక్రమం ప్రారంభిస్తారు సచివాలయంలో గత నాలుగు సంవత్సరాలుగా అన్ని సంక్షేమ పథకాలు డిస్ప్లేబోర్డు ప్రారంభిస్తారు. కాబట్టి అన్ని ప్రభుత్వ అధికారులు మండల అధికారులు తప్ప హాజరు కావల్సింగా ఎంపిడిఒ కోరారు.

## పేద ప్రజల పక్షాన టీడీపీ, జనసేన ఎప్పుడు పోరాడుతుంది

పార్వతీపురం, నవంబర్ 8 ప్రభాతవార్త



పేద ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు ఎప్పుడు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడుతాయని తెలుగుదేశంపార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర అన్నారు. బుధవారం నాడు స్థానిక కొత్తవలసలో జగనన్న కాలనీ లేఅవుట్ అక్రమణకు గురైన ఇళ్ళ స్థలాలను టీడీపీ బృందం పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తవలస గ్రామం జగనన్న కాలనీలో లేఔట్‌లో గుడి, బడి అంగన్వాడీ, సచివాలయంకు ఉంచిన ఖాళీ స్థలంలో అధికార పార్టీ నాయకులు అక్రమ స్థలాలు రూపొందించి నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి కోఆర్డినేటర్ బర్నాల సీతారాం, నాయకుడు డాక్టర్ బాను ప్రసాద్, టీడీపీ జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రఘురాజు పెద్ద సాహసమే చేస్తున్నారు

శృంగవరపుకోట, నవంబర్ 8 ప్రభాతవార్త



వైసిపి పార్టీ విజయం కోసం జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తిరుమలకు పాదయాత్ర చేయడం పెద్ద సాహసమేనని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. బుధవారం బొడ్డవరలో ఎమ్మెల్సీ రఘురాజు చేపట్టిన జయహో జగన్ తిరుమల పాదయాత్ర ప్రారంభ కార్యక్రమంలో కోలగట్ల ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్సీ రఘురాజుకు ముందుగా సంఘీభావం తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ప్రజలు కూడా మళ్ళీ జగనన్నే కావాలని కోరుకుంటున్నారని ఇక ఎమ్మెల్సీస రఘురాజు ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ రఘురాజు నిర్వహిస్తున్న తిరుమల పాదయాత్ర ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా సాగాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ తిరుమల పాదయాత్ర పార్టీ పెద్దలు అంగీకారంతో నిర్వహిస్తున్నానని నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పాల్గొని ఎమ్మెల్సీ రఘురాజుకు సంఘీభావం తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ప్రజలు కూడా మళ్ళీ జగనన్నే రావాలని కోరుకుంటున్నారని ఇక ఎమ్మెల్సీ రఘురాజు ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ రఘురాజు నిర్వహిస్తున్న తిరుమల పాదయాత్ర ఎటువంటి అవంతరాలు లేకుండా ప్రశాంతంగా సాగాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ తిరుమల పాదయాత్ర పార్టీ పెద్దలు అంగీకారంతో నిర్వహిస్తున్నామని నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పాల్గొని ఎమ్మెల్సీ రఘురాజుకు సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్ర రోజుకు 20 కిలోమీటర్ల సాగుతూ 820 కిలోమీటర్ల మే మొత్తం 43రోజులు కొనసాగుతుందని డిసెంబర్ 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజున తిరుమలలో ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్ర ముగుస్తుంది. ఈ పాదయాత్ర ప్రారంభ కార్యమ్రంలో నియోజకవర్గంలో పలువురు వైసిపి ఎంపిపి, జడ్పీటీసీలు వైస్ ఎంపిపిలు సర్పంచ్, కార్యకర్తలు, వార్డుమెంబర్లు బారీ ఎత్తున వైసిపి శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో భారీ బ్యాండు మేళాలు ఏర్పాటు చేశారు. బారీగా ముందుగుండు సామాగ్రిని కాల్చారు.

## సైబర్ నేరగాడు అరెస్టు.. రూ. 2 లక్షల సొమ్ము రికవరీకి చర్యలు

### భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు వెల్లడి

నెల్లిమర్ల, నవంబరు 8 ప్రభాతవార్త



నెల్లిమర్లకు చెందిన ఒక వ్యక్తి బ్యాంకు అక్కౌంటు నుంచి 2 లక్షలు మళ్లించుకుని సైబర్ నేరానికి పాల్పడిన అనంతపురం కు చెందిన పండిటి క్రాంతి కుమార్ ను నెల్లిమర్ల పోలీసులు పట్టుకున్నారు. సదరు నిందితుడి నుంచి సొమ్ము రికవరీకి చర్యలు చేపడుతున్నట్లు భోగాపురం సర్కిల్ ఇనస్పెక్టర్ బివి వెంకటేశ్వరరావు వెల్లడించారు. నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడి వివరాలను వెల్లడించారు. నెల్లిమర్ల కు చెందిన మంచుపల్లి బాలమణి తన బ్యాంకు ఖాతా నుంచి రెండు లక్షలు పోయాయని అక్టోబరు 18వ తేదీన నెల్లిమర్ల పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వివరించారు నిందితుడు క్రాంతికుమార్ జిల్లా కేంద్రం అనంతపురానికి చెందిన వాడుగా గుర్తించి అతన్ని పట్టుకున్నట్లు వివరించారు నిందితుడు పట్టుకోవడంలో నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సామంతుల మోహనరావు, కానిస్టేబుల్ దామోదరరావు కీలకంగా వ్యవహరించారని వెల్లడించారు.ఈ సందర్భంగా వారిద్దర్ని అభినందించారు. కేసు దర్యాప్తులో ఉందని, సొమ్ము శత శాతం వాపసు వసూలు చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటిపిలు ఎవరికీ చెప్పరాదని , ఆన్‌లైన్ లింక్‌ల్లో సమాచారం ఇవ్వరాదని సిఐ వెంకటేశ్వరరావు సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎస్ఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాధికార బస్సుయాత్రకు అనుహ్య స్పందన

సాలూరు, నవంబర్ 8 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో సాధికార బస్సు యాత్రకు నియోజకవర్గ ప్రజల వద్ద నుంచి అనుహ్యస్పందన లభించింది. బుధవారం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అధ్యక్షతన జైపూర్‌రోడ్డులో నిర్వహించిన బహిరంగ సభకు అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి దర్మాన ప్రసాదరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అక్కడికి చేరుకున్న వారికి ప్రజలు పూలవర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వారు మౌనంగా భరించారని జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని ముఖ్యమంత్రి అయ్యాక నవరత్నాలు ద్వారా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నెంబర్ 1 సీఎంగా ప్రజల అభిమానులు చొరగొన్నారన్నారు. సామాజిక సాధికార బస్సుయాత్ర ద్వారా ఈ విషయాలను ప్రతీ ఒక్కరికీ తెలియాలని దేశంతో సాధికార బస్సుయాత్ర ఉద్దేశ్యమన్నారు. దర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఎస్.టి, ఎస్.టి, బి.సి వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందని ఈ ప్రభుత్వంలో వారు అనేక పదవులు పొందారని ఏ పార్టీ అని చూడకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగనో ్మహన్‌రెడ్డి ప్రభుత్వమని స్పష్టం చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ సామాజిక సాధికార బసుస యాత్ర కార్యక్రమానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలందరికీ దనవ్యవాదాలని అలాగే మళ్ళీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసి ఆశీర్వదించానలి కోరారు. టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎం.పి మాధవి, ఎమ్మెల్యేలు పుష్పశ్రీవాణి, అలజంగిజోగారావు, జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, స్వాతిరాణి, పరిషత్‌రాజు, వైకాపా నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోరాట కమిటీ నాయకులపై కేసు కొట్టివేత

పార్వతీపురం, నవంబర్ 8 ప్రభాతవార్త

2016లో జరిగిన బోడికొండ అక్రమ గ్రానైట్ తవ్వకాలు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కంపెనీ యాజమాన్యం పార్వతీపురం రూరల్ పోలీస్‌స్టేషన్లో పోరాట కమిటీ నాయకులు గిరిజనులు 31 మందిపై పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి దాదాపు ఏడు సంవత్సరాలు ఈ కేసు స్థానిక కోర్టులో నడిచింది. అయితే బుధవారం ఈ కేసును న్యాయం స్థానం కొట్టి వేయడం జరిగింది. పోరాట కమిటీ నాయకులు తరపున న్యాయవాదులు శాంతిరాజు మన్మదరావు, కృష్ణ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు పాలక రంజిత కుమార్, పోలా రమణి వెలగాడ కృష్ణ తదితరులు మాట్లాడుతూ గిరిజన ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# విశాఖలో సేనాపతి వేట

విశ్వనటుడు కమల్‌హాసన్-ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య 'భారతీయుడు 2' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి.. కమల్ సేనాపతి లుక్, నాటి సేనాపతికి ఏమాత్ర తీసిపోకుండా ఉంది.. లుక్ తోనే సినిమాకు సగం హైప్ వచ్చేసిందని అంటున్నారు.కాగా స్టోరీతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తున్నారు? అనేది ఆసక్తిగా మారింది.తాజాగా ఈసినిమా నుంచి ఓ వర్కింగ్ స్టిల్‌ను శంకర్ అభిమానులతో పంచుకున్నారు. సెట్స్‌లో శంకర్ , కమల్‌కు సీన్ వివరిస్తున్న



సమయంలో తీసిన ఫొటో ఇది..ఇందులో సేనాపతి లుక్‌లో కమల్ కన్పిస్తున్నారు. తెల్లటి పంచె, చొక్కా భుజాన టవల్ ధరించి ఉన్నారు. పక్కనే శంకర్ సీన్‌ను వివరిస్తున్నారు. ఫొటోతోపాటు శంకర్ ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. సేనాపతిని తిరిగి తీసుకురావటానికి మీతో మళ్లీ పనిచేసే అవకాశం రావటం అద్భుతంగా ఉందన్నారు. మీరు మమ్మల్ని అలరిస్తూనే ఉంటారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈచిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్ వచ్చేవారం నుంచి మొదలు కానుందని తెలిసింది.. విజయవాడ, విశాఖ ప్రాంతాల్లో రెండు వారాలపాటు ఈ షెడ్యూల్ జరగనుంది. ఇందులో కీలకసన్నివేశాలను చిత్రీకరించనున్నారు. కమల్‌తోపాటు ప్రధాన తారాగణ మంతా ఇందులో పాల్గొననుంది. ఏడాది చివరికి షూటింగ్ పూర్తిచేయటానికి ప్లాన్ చేస్తున్నారు.. వచ్చే ఏడాదిలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు.

# సంక్రాంతికి ధనుష్ కెప్టెన్ మిల్లర్

నేషనల్ అవార్డు విన్నర్ సూపర్‌స్టార్ ధనుష్, హై బడ్జెట్ మూవీ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మాణేశ్వరన్ దర్శకత్వం వహిస్తునాననరు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీచిత్రం . ఇప్పటికే విడుదలైన ఈసినిమా టీజర్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అయ్యింది.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని 2024 సంక్రాంతికి విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో గుబురుగడ్డం, మ్యా సీ హెయిర్ షేడ్స్‌తో టెర్రిఫిక్‌గా కన్పిం చారు ధనుష్.. 1930-40 బ్యాక్‌డ్రాప్‌లో పెద్ద బడ్జెట్‌తో ఈచిత్రం





రూపొందుతోంది.. డాక్టర్ శివరాజ్‌కు మార్, సందీప్‌కిషన్ పవర్‌ఫుల్ రోల్స్‌లోనటించారు. ప్రియాంక అరుళ్‌మోహన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగ రాజన్ నిర్మిస్తున్నారు. టి.శరవణన్, సాయి సిద్ధార్థ సహనిర్మాతలు., ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ, భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

ఆన్‌లొకేషన్ పిక్: విష్ణు మంచు



న్యూజిలాండ్‌లోని అందమైన లొకేషన్లలో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప' మూవీని చిత్రీకరిస్తున్నారు. ఈసందర్భంగా లొకేషన్ నుంచి తీసిన విష్ణు మంచు ఫొటో ఇది.





# ఫ్యాషన్ ఐకాన్

టాలీవుడ్ తాజా సంచలనం శ్రీలీల.. ఆమె ఇటీవల భగవంత్ కేసరి చిత్రంతో బ్లాక్‌బస్టర్ అందుకుంది.. దీంతో ఆమె స్టార్ హవా కొనసాగిస్తోంది.. ఈచిత్రం అపారమైన పశంసలను అందుకుంది.. అంతేకాదు ఇపుడుఈ భామ దాదాపు అరడజను కొత్త ప్రాజెక్టులను దక్కించుకుంది.. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. భగవంత్ కేసరి విజయంవెలుగులోశ్రీలీల ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఫొటోతో అందరి దృష్టికి ఆకర్షించటంతో చర్చనీయాంశమైంది. ఆమె అందం, ఆలంకరణ శైలి, ఆమె అభిరుచిని చాటేలా ఉన్నాయనే కామెంట్లు వచ్చాయి. ఆధునిక, ప్రేమగల చక్కదనం ఆకర్షణీయమైన సమ్మేళనాన్ని సృష్టిస్తోది.. ఆమె యవ్వల ఉల్లాసాన్ని నిజమైన బబుల్ గర్ల్‌గా కన్పిస్తోంది. అంతేకాదు మేకింగ్‌లో ఫ్యాషన్ ఐకాన్‌గా వెలుగుతోంది.

# 'రౌద్ర రూపాయనమః..'

విభిన్నమైన టైటిల్‌తోఆకట్టుకుని, వినసొంపైన పాటలతో అంచనాలు రేకెత్తిస్తున్న చిత్రం రౌద్ర రూపాయనమః.. బాహుబలి ప్రభాకర్ ప్రధాన పాత్రలోనటించారు. ఈచిత్రాన్ని రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రూపొందుతోంది.. రావుల రమేష్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్స్ పనులు జరుగుతున్నాయి. ఈచిత్రం నుంచి పబ్ సాంగ్‌ను తెలంగాణ



మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ లాంచ్ చేశారు.. అనంతరం తలసాని మాట్లాడారు . టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. పాటలను కూడ చూశానని, యువతను ఉర్రూతలూగించే విధంగా ఉందన్నాయని తెలిపారు. ఈచిత్రం విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ శివ ప్రకాష్, నిర్మాత రావుల రమేష్, నటుడు వెంకట్, దర్శకుడు పాలిక్, మోహన సిద్ధిఖి తదితరులు మాట్లాడారు.

## గోవాలో సంతోషం అవార్డుల ప్రదానం



ఈ ఏడాది గోవాలో సంతోషం ఫిలిం అవార్డుల ప్రదానం జరుగుతుందని అధినేత సురేష్ కొండేటి తెలిపారు. డిసెంబర్2న గోవాలో ఈ వేడుక జరుగుతుందన్నారు. ఈఏడాది తొలిసారిగా ఓటిటి అవార్డులను ప్రవేశపెట్టింది సంతోషం..అని ఈ వేడుక కూడ ఈనెల 18న జరుగుతోందని తెలిపారు.తమ సంస్థ 20 సంవత్స రాలు అవార్డులు కొనసాగిద్దామని అనుకున్నామని, 20 సంవత్స రాలు దగ్గర అయ్యిందన్నారు. ఇంకో మూడు సంవత్స రాలు కచ్చితంగా అవార్డులను అందిస్తామన్నారు. నాగార్జున, చిరంజీవి, బాలకృష్ణవంటి స్టార్ హీరోలు ఇచ్చిన ప్రోత్సా హం మరువలేనని తెలిపారు.

# స్వీట్ మెలొడీగా 'స్పార్క్'



'స్పార్క్ ది లైఫ్..అన మూవీకి సంబంధించి అప్‌డేట్స్ గత కొద్దిరోజులుగా సోషల్ మీడియా లో హడావుడి జరుగుతోంది.. రాబోయే సినిమాల్లో మంచి హైప్ క్రియేట్ చేస్తున్న మూవీస్‌లో ఇదొకటి.. ఈనెల 17న ఈచిత్రం రాబో తోంది.. టీజర్‌ను కూడ ఇటీవల విడుదల చేశారు. పోస్టర్స్‌తోనే కాకుండా సాంగ్స్‌తోకూడ సినిమాకు బజ్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు. గ్లామరస్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా, రుక్సా ర్ హీరో యిన్లుగా నటిస్తు న్నారు.. రీసెంట్‌గా ఈసినిమాకు సంబంధించిన మరోసాంగ్‌ను విడుదల చేశారు. రాధేశా... అనే ఈ పాటను హేషమ్ అబ్దుల్‌వహాబ్‌కంపోజ్ చేశారు. హీరో, హీరోయిన్లపై చూపించే ప్రేమతో ఆటు ఆమె కృష్ణుడి కోసం వెతికే గోపికల కన్పి స్తోంది. లిరికల్ సాంగ్‌లో మెహ్రీన్‌తో పాత్ర హైలెట్ అయ్యింది. సినిమా టీజర్‌తోనే స్పార్క్ సినిమా ఒక డిఫరెంట్ కంటెంట్‌తో రాబోతున్నట్టు తెలుస్తోంది.. విక్రాంత్ ఇందులోపూర్తి స్టైలిష్ పాత్రలో కన్పించనున్నారు. కాలేజీ విదానయర్థి నుంచి ప్రత్యేక ఏజెంట్‌గా అతను ఎలా మారా డు.. అనే కాన్సెప్ట్‌తో సినిమా ఉంటుందని సమాచారం.. యాక్షన్‌తోపాటు మెహ్రీన్ ఫిర్జాదా , రుక్సా ర్‌లతోచేసిన మ్యాజికల్ రొమాన్స్ హైలెట్ అవుతుందని తెలిసింది. .

# బాలకృష్ణ కొత్త చిత్రం ప్రారంభం

నటసింహ నందమూరి బాలకృష్ణ తన అద్భుతమైన 46 ఏళ్ల సినీ ప్రయాణంలోయాక్షన్ ఎంటర్‌టైనర్‌లు, భారీ బ్లాక్‌బస్టర్ విజయాలకు పర్యాయపదంగా మారారు.. తనదైన విలక్షణ శైలితో ఎన్నో గుర్తుండిపోయే అత్యంత శక్తివంతమైన పాత్రలకు ప్రాణం పోశారనాయన. ఆయన తెరపై గర్జించినపుడల్లా చిరకాలం నిలిచిపోయే బాక్సా ఫీసు రికార్డులు ఆయన సొంతమయ్యాయి.. ఇపుడు బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో మరో భారీ యాక్షన్ చిత్రంతోరాబో





తున్నారు.ఇటీవల సంవత్స రాల్లో తెలుగు పరిశ్రమలో వరుస సినిమాలు నిర్మిస్తూ దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈయాక్షన్ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించాలని నిర్ణయించింది. ఎన్‌బికె 109 చిత్రీకరణ బుధవారం నుంచి ప్రారంభమైనట్టు తెలుపుతూ మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'అలా నిన్నుచేరి' ప్రీరిలీజ్ ఈవెంట్

దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణలు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం అలా నిన్నుచేరి.. ఈమూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పిస్తు న్నారు. అన్నిరకాల అంశాలను జోడించి ఈ మూవీని మారేష్ శివన్ తెరకెక్కించారు. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు.. చంద్రబోస్ పాటలు రాశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తు న్నారు. ఈచిత్రం ఈనెల 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నిర్మాత కొమ్మాలపాటి సాయిసుధాకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే కథ అన్నారు. లక్ష్యం, ప్రేమమధ్య జరిగే సంఘర్షణ





ఉంటుందన్నారు. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కించారని తెలిపారు. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ, సాయిసుధాకర్‌కు ఇదితొలి చిత్రమన్నారు. సినిమా చూశానని బాగా వచ్చిందన్నారు. తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. సాయి రాజేష్ మాట్లాడుతూ, మొదటి సినిమాకే ఇంత మంచి టీం దొరికిందన్నారు. నవంబర్ 10న ఈచిత్రం రాబోతోందని, అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సృజన , దర్శకుడు మారేష్ శివన్, దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రామకృష్ణ, ఆండ్రూ, సంగీత దర్శకుడు సుభాస్ ఆనంద్ తదితరులు మాట్లాడారు.

# 'జపాన్' నుంచి టచ్చింగ్.. టచ్చింగ్. ఫుల్‌సాంగ్ రిలీజ్

హీరో కార్తీ తన 25వ చిత్రం 'జపాన్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి టచ్చింగ్, టచ్చింగ్.. పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేశారు..ఈ పాటలోకార్తీ, అనుఇమ్మాన్యుయేల్ కెమిస్ట్రీ ఫ్యాషనేటింగ్‌గా ఉంది..



వీరిద్దరి డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి.. గ్రాండ్ సెట్స్, విజువల్స్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉన్నాయి.. ఈచిత్రం కార్తీకి క్రేజీక్యారెక్టర్, ఎక్స్‌ట్రార్డినరీ మేకోవర్‌తోకార్తి పూర్తి భిన్నమైన అవతార్‌లో అలరించనున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. దీపావళి కానుకగా ఈనెల 10న ఈచిత్రం ఘనంగా విడుదలకానుంది.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# ఎపిటోరియా ఫార్మా అభివృద్ధికి సహకరించాలి

## సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్ఆర్ యుఎన్‌బి రాజు






రణస్థలం, నవంబరు 8ప్రభాతవార్త

దాదాపు మూడున్నర దశాబ్దాలుగా జీవనాధార ఔషధాల తయారీలో ప్రముఖ పాత్ర పోషిస్తూ ఫార్మా రంగంలో దిగ్గజంగా సుస్థిర స్థానాన్ని సంతరించుకున్న పైడిభీమవరం అరబిందో ఫార్మా తమ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నిర్ణయానుసారంగా బిజినెస్ ట్రాన్స్ ఫర్ యొక్క విధి విధానాలకు అనుగుణంగా ఈ ఏడాది అక్టోబర్ 1నుండి పరిశ్రమ యొక్క యాక్టివ్ ఫార్మా ఇంగ్రీడియంట్ (ఎపిఐ) విభాగాలు ఎపిటోరియా ఫార్మా ప్రైవేటు లిమిటెడ్ మనుగడలోకి వచ్చినట్లు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్ఆర్ యుఎన్‌బి రాజు తెలిపారు. బుధవారం ఆయన కాంట్రాక్టర్లు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిటోరియా ఫార్మా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నూటికి నూరు శాతం మాతృ సంస్థ అయిన అరబిందో ఫార్మా యొక్క ఆధీనంలో నిర్వహించబడునని తెలిపారు. పరిశ్రమ రూపాంతరం చెందిన పరిస్థితులను భవిష్యత్‌లో ప్రపంచ వ్యాప్తంగా బల్క్ డ్రగ్ పరిశ్రమల ఎదుగుదల అవకాశాలకు ప్రత్యేకించి ఎపిటోరియా ఫార్మా ప్రైవేటు లిమిటెడ్ అభివృద్ధికి అనుసరించవలసిన విధివిధానాలను ఆయన వివరించారు. గత అనేక సంవత్సరాలుగా పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తున్న కాంట్రాక్టర్లును ఆయన అభినందించారు. ప్రస్తుత మార్పుకు అనుగుణంగా అవిర్భవించిన ఎపిటోరియా ఫార్మా ప్రైవేటు లిమిటెడ్‌కు, గతంలో అరబిందో ఫార్మా యాజమాన్యం మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ విషయాల్లో ఎటువంటి మార్పులు ఉండబోవనే విషయాలను అవగాహన చేసుకొని గత మాదిరిగానే వివిధ చట్టాలకు లోబడి క్రమశిక్షణతో కూడిన చెల్లింపులు వగైరా తగిన జాగ్రత్తలు తీసుకొని చట్టపరంగా ఎటువంటి నిభేద ఇబ్బందులు లేకుండా వ్యవహరించి పరిశ్రమ సర్వతోముఖాభివృద్ధిలో అన్ని విధాల భాగస్వాములు కావాలని ఆయన కోరారు. పరిశ్రమ యాజమాన్యం యొక్క సూచనలు, సలహాలను అనుసరించి చట్టపరంగా నిర్వర్తించవలసిన విధివిధానాలను కూడా సమయానుకూలంగా అమలుపరుస్తూ పరిశ్రమ అభివృద్ధి అన్ని విధాల సహకరిస్తామని కాంట్రాక్టర్లు, ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెచ్ఆర్, ఆర్అండ్ అడ్మిన్ కమలాకర్‌రెడ్డి, హెచ్ఆర్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా ఉపాధి పనులు గుర్తింపు మేలు : సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు

ఆమదాలవలస, నవంబర్ 8 ప్రభాతవార్త



ఉపాధిహామీ పనులు గ్రామ సభల ద్వారా గుర్తించి వాటిని కూలీలు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని కట్యాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. బుధవారం గ్రామంలో 2024-25 సంవత్సరంనకు గాను ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను, మదుములు, చెక్‌డ్యాంలు, చెరువుల చపటాలు గుర్తించి వాటి పనులు నిమిత్తం చర్చించి పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. ఈ పనులను వెంటనే గుర్తించి ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

# సభ్యుల అంతర్గత అప్పులకే అధిక ప్రాధాన్యత : ఏపిఎం పైడి కూర్మారావు



ఆమదాలవలస, నవంబర్ 8 ప్రభాతవార్త

మహిళా స్వయంశక్తి సంఘాల గ్రేడింగ్‌లో సభ్యుల మధ్య అంతర్గత అప్పులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం మునగవలస గ్రామ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలస్థాయిలో 1174 సంఘాలు నెలవారి చేసుకున్న పొదుపు నిల్వలు బ్యాంకు ఖాతాలలో 12 కోట్ల 61 లక్షల రూపాయలు ఉన్నట్లు ఇప్పటి వరకు కేవలం 843 సంఘాలు మాత్రమే 4 కోట్ల 17లక్షలు రూపాయలు పొదుపు నుంచి అప్పుగా వినియోగించుకుంటున్నట్లు వివరించారు. ఇంకా 8 కోట్ల రూపాయలు సభ్యులు తమ అవసరాలకు వినియోగించుకోకుండా, బ్యాంకు ఖాతాలోనే నిల్వ ఉంచుకుని అనవసరంగా అప్పులు వాడుకుని అధిక వడ్డీలు చెల్లిస్తున్నారని ఈ విషయం అందరూ గమనించాలని తెలిపారు. మునగవలస పంచాయతీలో సంఘాలు తక్కువ పొదుపును వినియోగించుకున్నారు. కారణం ఏమిటని ఆరా తీశారు. బ్యాంకు నుంచి ఏమైనా సమస్యలు ఉన్నాయి అని సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామసంఘం ప్రతినిధులు అందరూ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ శిక్షణ పొంది ఉన్నారు. అయినప్పటికీ సొంత నిధులను సంఘాలు సక్రమంగా వినియోగించుకునేటట్లు మన సిబ్బంది ఫెసిలిటేట్ చేయడంలో విఫలమవుతున్నట్లు సూచించారు. స్వయంశక్తి సంఘాలలో గ్రామ సంఘాలలో సొంత నిధులను పూర్తిగా వినియోగించుకున్న తర్వాత మాత్రమే ఉన్నతి, సిఐఎఫ్, శ్రీనిధి, తదితర తక్కువ వడ్డీకి వచ్చిన రుణాలను మాత్రమే వాడుకుని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ పథకాలతో పాటు వీధి వ్యాపారస్తులు, చిల్లర వర్తకులకు వడ్డీ లేకుండా ప్రభుత్వం అందిస్తున్న జగనన్న తోడు రుణాలను కూడా సద్వినియోగపర్చుకునేటట్లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మహిళా రైతులందరినీ రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటు చేయించి, వారికి బ్యాంకు అనుసంధానం కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరసీ టీం మెంబర్స్, విఓఏ రమణమ్మ, ఎఫ్‌పిఓ సిసి రామప్పడుతో పాటు స్వయంశక్తి సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

# మురికినీరు సమస్యపై టెక్కలి సబ్‌కలెక్టర్‌కు సిర్ల వినతిపత్రం

కొత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త



కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారి మార్గంలోని అలికాం-బత్తిలి ఏబి ప్రధాన రహదారిలో గత సంవత్సరం కాలం నుంచి నిలిచిపోయిన మురికినీరు సమస్యపై స్థానిక నివాస ప్రజలతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల గత సంవత్సర కాలం నుంచి ప్రధాన రహదారిపై మురికినీరు పారుదల నిరాటంకంగా కొనసాగుతున్నా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తుండడం తప్ప పరిష్కార మార్గాలు కనుచూపు మేరలో కనిపించలేదని సబ్‌కలెక్టర్ ముందు సిర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఒకానొక సమయంలో మురికినీటి సమస్యతో సాంఘిక సంక్షేమ వసతి గృహం (ఎస్సీ బాలుర హాస్టల్) విద్యార్థులు కొన్ని రాత్రులు కంటి మీద కునుకు లేకుండా గడిపిన పరిస్థితులు నెలకొన్నాయని సబ్‌కలెక్టర్‌కు సిర్ల వివరించినట్లు తెలిసింది. ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజల ఆరోగ్యాల పట్ల కనీస ఆలోచన కూడా లేకపోవడం శోచనీయమన్నారు. అలాగే మురికినీరు ఖానా మూసివేతపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్థానిక నివాస ప్రజల రోదన అరణ్యరోదనగానే మిగులుతుంది తప్పా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రధాన రహదారిపై నిత్యం మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. అనంతరం సిర్ల ప్రసాద్ కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో టెక్కలి డివిజన్ సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ వెంట స్థానిక నివాస ప్రజలు పైడిరాజు రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ నిర్మాణ పనులు పరిశీలించిన వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ

కొత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీలో జరుగుతున్న జగనన్న కాలనీ నిర్మాణ పనులను బుధవారం స్థానిక వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పరిశీలించారు. ఇళ్ల పట్టాల్లో లబ్ధిదారులు నిర్మాణ పనులను శరవేగంగా జరుగుతుండడంతో నిర్మాణ పనుల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల లబ్ధిదారులు జగనన్న మాకు ఇళ్ళు పట్టాలు ఇచ్చి ఎంతో మేలు చేశారని ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు ఆయన స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. పేదల సిఎం ఎవరిని అడుగగా జగనన్న అని లబ్ధిదారులు ముఖ్యమంత్రిని కొనియాడారన్నారు. అలాగే బోరు ఉన్నా కరెంట్ సరఫరా లేకపోవడంతో నీటి సమస్య ఉందని పలువురు గ్రామస్తులు లోతుగడ్డ తులసి వరప్రసాదరావు దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిసింది. వెంటనే లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు స్పందిస్తూ హౌసింగ్ ఏఈతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు కర్లెమ్మ హౌసింగ్ కాలనీల్లో నీటి సమస్యను సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరడం విశేషం. కార్యక్రమంలో లోతుగెడ్డ వెంట సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పుచ్చ అప్పారావు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, శమ్మాన ఉదయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# ఖండ్యాం శ్రీవిద్యపీఠంలో భీమరథ శాంతి


రేగిడి, నవంబర్ 8 ప్రభాతవార్త



మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన శ్రీవిద్యోపాసకులు, సహస్ర చండి మహా యజ్ఞ బిరుదాంకితులు అంపోలు రుద్రకోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో శ్రీవిద్య పీఠంలో భీమరథ శాంతి కార్యక్రమం మకర కుండల బిరుదాంకితులు అంపోలు రాంప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో రుద్రకోటేశ్వర శర్మ శిష్య బృందం 15 మంది రుత్వికులతో కలిసి పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రకోటేశ్వర శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, పంచగవ్య ప్రాసన, తదితర కార్యక్రమాలతో భీమరథ శాంతి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే గురువారం రుద్రాభిషేకం, సూర్య నమస్కారములు, అస్వత్త ప్రదక్షిణ, మహావిద్య పారాయణ, సప్తశతి పారాయణ, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే శుక్రవారం మృత్యుంజయ సప్తశతి హోమం, నవగ్రహ హోమం, నారాయణహోమం, తదితర హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరగుతుందని మహా పుర్ణాహుతి కార్యక్రమంతో శుక్రవారం ముగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు, భక్తులు పాల్గొన్నారు.

# మరువాడ, మేఘవరంలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ, మేఘవరం పంచాయతీలో టీడీపీ శ్రేణులు బుధవారం భవిష్యత్తు గ్యారెంటీ, బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించబోయే పథకాలకి ప్రమాణపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డి అప్పన్న, జీరు భీమారావు, కర్రి విష్ణుమూర్తి, సూరాడ ధనలక్ష్మి, దాసురాజు, పరపటి రాజశేఖర్‌రెడ్డి, సూరాడ భీమారావు, కర్రి రామిరెడ్డి, సూరాడ ధనరాజు, శ్రీరంగం రాజులు, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేక ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన జెడ్పీటీసీ

సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని హనుమంతు నాయుడుపేట, యామలపేట, ఆకాశ లకవరం, లింగుడు ప్రాంతాల్లో వర్షాలు పడక సాగునీరు అందక పాడైపోయిన పంట పొలాలను జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి, వైసీపీ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ఇప్పటి వరకు పంట కోసం ఎంత పెట్టుబడి పెట్టారని అడిగి తెలుసుకున్నారు. పంట నష్టాలను అంచనా వేయాలని వ్యవసాయ సహాయకులు సూచించారు. ఈ పంచాయతీల్లో సుమారు వేయి ఎకరాలు పైబడి వరి పంట తిండి గింజలు కూడా దక్కని పరిస్థితి వచ్చిందని జెడ్పీటీసీ అన్నారు. ఈ పంట నష్టంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి రైతులకు పరిహారం అందేలా కృషి చేస్తానని జెడ్పీటీసీ రైతులకు పరిహారం అందేలా కృషి చేస్తానని జెడ్పీటీసీ రైతులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు జీరు బాబురావు, నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, భావనపాడు సర్పంచ్ బుడ్డా మోహన్‌రెడ్డి, హెచ్‌ఎన్‌పేట సర్పంచ్ పాల మహేష్‌రెడ్డి యామలపేట సర్పంచ్ ముదిలి సంజీవ్, మోహన్, శంకర్‌రెడ్డి రైతులు అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నివగాంలో బాల్య వివాహాల నిషేదిత పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

కొత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలం నివగాం గ్రామ సచివాలయంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ మీసాల వనిత అధ్యక్షతన బాల్య వివాహాల నిషేదిత పర్యవేక్షణ కమిటీని జిల్లా కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పాతపట్నంకు చెందిన బాపూజీ సేవా సంస్థ (బ్రెడ్స్) ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ జి.జగన్నాధం నేతృత్వంలో ఏర్పాటు చేయడమైంది. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ జగన్నాధం కమిటీ యొక్క విధులు, బాధ్యతలు గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా గ్రామంలో బాలికలను వివాహం చేస్తామనే ఉద్దేశ్యం ఉంటే బాలిక యొక్క వయస్సు తల్లిదండ్రులు ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర పాఠశాలలో బాలిక యొక్క స్కూల్ అడ్మిషన్ రిజిష్టర్ ప్రకారం పుట్టిన తేదీని మన గ్రామ సచివాలయం సిబ్బందికి, స్థానిక సర్పంచ్‌కు, సచివాలయం సెక్రటరీకి లేదా మహిళా పోలీస్‌కు చూపించి బాలికకు 18 ఏళ్లు నిండిన తర్వాత వివాహానికి అర్హత అవుతారని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండని యెడల ఎన్ని రోజులు, నెలలు ఇంకా చాలవో తెలుసుకుని ఆ తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలని సూచించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం బాల్య వివాహాల నిషేద చట్టం 2006 ప్రకారం జిఓ ఎంఎస్ నెంబర్ 31 ప్రకారం బాల్య వివాహాలు జరిగినా, జరిపించినా లేదా ప్రోత్సహించినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సర్పంచ్ వనిత సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో నివగాం సర్పంచ్ మీసాల వనిత మండల కోఆర్డినేటర్ గువ్వాడ జగన్నాధం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పొదుపు పథకాలు

ఇచ్ఛాపురం, నవంబర్ 8 ప్రభాతవార్త



భారత ప్రభుత్వ తపాలా శాఖ ఇంటింటికి పొదుపు పథకాలు తీసుకెళ్లడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ పి.శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన ఇచ్ఛాపురం పోస్టాఫీసును సందర్శించారు. గత నెల 25 నుంచి ఈ నెల 30 వరకు ఇంటింటా పొదుపు పంట అనే నూతన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికి ఒక పోస్టల్ ఖాతా ఉండాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, టెర్మ్ డిపాజిట్లు, నెలవారీ వడ్డీ పథకం, సీనియర్ సిటిజన్ సేవింగ్‌పథకం, మహిళా సమ్మాన్ పథకం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు, కిసాన్ వికాస్ పత్రాలతో పాటు తపాలా జీవిత బీమా కూడా ఉందని చెప్పారు. అధిక వడ్డీకి ఆశ పడి ప్రైవేటు సంస్థలను ఆశ్రయించి మోసపోవద్దని చెప్పారు. సబ్‌పోస్టుమాస్టర్ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

# తిరుపతి బ్రహ్మోత్సవాలకు ఇచ్ఛాపురం కళాకారులు

ఇచ్ఛాపురం, నవంబర్ 8 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుచనూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఇచ్ఛాపురం కళాకారులు ఎంపికయ్యారు. వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు శిల్పారామం, వాహన సేవ కార్యక్రమంలో ఈనెల 11, 12 తేదీల్లో ప్రదర్శన ఇవ్వనున్నారు. డాన్స్ మాస్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, అకాడమీ చైర్మన్ చిన్నా గురుస్వామి, శృతిపట్నాయక్‌ల ఆధ్వర్యంలో శైలు, కావ్య, పూజశ్రీ, యోగేశ్వరి, విజయలక్ష్మి, శ్వేతారాణి, ప్రీతి, జాగృతి, ప్రణవి, నిహారిక, దీపిక, సంజన, సింధు, లిఖిత, నిషా, అఖిల, రమ్యశ్రీ, దీక్షిత, మధుశ్రీ, రాహిత్య, మౌనిక, మనీష, స్వాతి, నిహారిక, తదితరులు ప్రదర్శనకు తరలి వెళ్లారు.

# రాష్ట్రషస్థాయి తైక్వాండో పోటీలకు హైస్కూల్ విద్యార్థులు

ఇచ్ఛాపురం, నవంబర్ 8 ప్రభాతవార్త



కడప జిల్లా రైల్వే కోడూరులో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 11 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో రేవంత్, గిరి, జయరాం, 14 విభాగంలో జీవన్‌కుమార్‌లు ఎంపికయ్యారు. వీరికి హెచ్‌ఎం నెయ్యిల విశ్వనాథం, పిఇటిలు శారద, గణేష్, జోగేష్, జయలక్ష్మి, కామరాజు తదితరులు అభినందించారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు చాకిపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

టెక్కలి, నవంబర్ 8 ప్రభాతవార్త



నెల్లూరు, కాకినాడ జిల్లాల్లో ఈ నెల 9 నుంచి 11 నెట్‌బాల్, సాఫ్ట్ టెన్నిస్ గేమ్‌లు జరుగుతాయి. సాఫ్ట్‌టెన్నిస్ కాకినాడ జిల్లా పిఠాపురంలో జరగబోయే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కు ఇద్దరు విద్యార్థులు అండర్ 14 విభాగంలో జలుమూరు విశ్వనాథం 6వ తరగతి, ఎం.శ్రావణి 7వ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరగబోయే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెట్ బాల్ అండర్ 17 విభాగంలోపోటీలకు జిల్లా ఉన్నత పాఠశాల చాకిపల్లి నుంచి జలుమూరు జగన్ 9వ తరగతి ఎంపికైనందుకు హెచ్‌ఎం ఎం.అనురాధ మరియు ఉపాధ్యాయులు పి.జగదీశ్వరరావు, కె.దాలయ్య, కె.నారాయణరావు, పి.చిన్నారావు, పి.రుణి, బి.ఆనందరావు, కె.సుధారాణి, సిహెచ్.భారతి, టి.వైకుంఠరావు, ఎస్.దుర్గారావు, ఎం.మోహిని, వ్యాయామ ఉపాధ్యాయుడు బాడాన నారాయణరావు, పీఈటీ ఎస్.రమేష్, క్రాంతి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# లివిరి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

భామిని, నవంబర్ 8 ప్రభాతవార్త



మండలం లివిరి గ్రామ సచివాలయం పరిధిలోని లివిరి గ్రామంలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ఎస్టిమేట్ కమిటీ చైర్మన్ మరియు పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో తన ప్రజా సంకల్ప పాదయాత్రలో, మేనిఫెస్టోలో ప్రజలకు సంక్షేమ పథకాలు పట్ల ఇచ్చిన హామీలను తన పాలన ద్వారా నెరవేర్చి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు విషయంలో గాని, గ్రామాల అభివృద్ధి విషయంలో కాని ఎటువంటి అవసరాలు ఉన్నా కూడా ఆరా తీయమని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సిఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టి ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను ఈ కార్యక్రమం ద్వారా ప్రజల గడప వద్దకే పంపించి ప్రజల అవసరాలను గుర్తించి ఆ అవసరాలకు పరిష్కారం చూపే విధంగా అడుగులు వేయాలని సిఎం ప్రజాప్రతినిదులకు సూచించినట్లు లివిరి గ్రామ ప్రజలకు శాసనసభ్యులు కళావతి గ్రామంలో గడపగడపకు వెళ్లేటప్పుడు తెలియజేశారు. తన దృష్టికి లివిరి గ్రామ ప్రజలు తీసుకొచ్చిన అవసరాలను ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కళావతితతో పాటు భామిని మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు తోట సింహాచలం, వైస్ ఎంపీపీ బోనగడ్డ ధర్మారావు, జెడ్పీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి ప్రసాదరావు, మండల జెసిఎస్ కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, కాపు కార్పోరేషన్ డైరెక్టర్ మేడిబోయిన చలపతిరావు, భామిని పిఎసిఎస్ చైర్మన్ గెల్లంకి రమేష్, ఎంపీటీసీ పొట్నూరు ఉషారాణి, గ్రామ సర్పంచ్ బౌరి సౌదామని, మడపాన కేశవరావు, బెవర భార్గవనాయుడు, పత్తిక సింహాచలం, పాలక ఉషారాణి, తొగరాపు శ్రీను, ఉలక జనార్ధన్, టంకాల శ్రీను, అనిల్, పతివాడ షన్ముఖరావు, పతివాడ పగడాలమ్మ, చెంగాల ఫాల్గుణరావు, బొమ్మాళి సంజీవ్, పోల చంద్రభూషణ్, లివిరి గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న ట్రాలీ లారీ కంటైనర్

## మద్యం మత్తులో కంటైనర్ డ్రైవర్

వీరఘట్టం, నవంబర్ 8 ప్రభాతవార్త



పూటుగా మద్యం తాగి భారీ వాహనాన్ని నడుపుతూ వచ్చి నిబంధనలకు విరుద్ధంగా వెళ్లి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్న సంఘటన బుధవారం మండల కేంద్రం వీరఘట్టంలోని హైస్కూల్ ఎదురుగా చోటు చేసుకుంది. రెండు వాహనాలు ఢీకొన్న ప్రమాద సంఘటన చూసిన వారికి మాత్రం పెద్ద ప్రమాదమే జరిగిందని ఊహించుకున్నప్పటికీ ఎవరికీ ఎటువంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వీరఘట్టం మీదుగా పార్వతీపురం వైపు వెళ్తున్న ట్రాలీ లారీ కంటైనర్ పార్వతీపురం నుంచి వీరఘట్టం వైపు వస్తున్న లారీని ఢీకొట్టింది. అప్పటికే కంటైనర్ వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ పూటుగా మద్యం సేవించడంతో ఈ ప్రమాదం సంభవించింది. అదృష్టవశాత్తు ఆ ప్రాంతంలో రెండు వాహనాలు ఢీకొన్న చోట ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయ్యింది. మద్యం తాగిన డ్రైవర్‌ని వాహనం నుంచి స్థానికులు కిందకు దించినప్పటికీ ఆయనలో ఎటువంటి స్పృహ లేకపోయింది. ఈ సమాచారాన్ని స్థానిక పోలీసులకు చేరవేయడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే భారీగా ఇరువైపులా వాహనాలు రాకపోకలు స్తంభించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. అయితే పోలీసులు కలుగ జేసుకుని వాహనాలు ముందుకు వెళ్లేందుకు వీలు కల్పించారు.

### భారీ వాహనాలు నియంత్రించాలి..

విజయనగరం జిల్లా పారాది వద్ద ఇటీవల వంతెన మరమ్మతులకు గురి కావడంతో పెద్దపెద్ద వాహనాలను వీరఘట్టం మీదుగా దారి మళ్లించారు. అయితే అప్పటి నుంచి వీరఘట్టం మండల ప్రజలు రోడ్డు మీదకు రావాలంటేనే తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కాలాన్ని వెల్లబుచ్చుతున్నారు. వీరఘట్టం మీదుగా భారీ వాహనాలు రాకుండా నియంత్రించాలని మండల ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఈ భారీ వాహనాలు కారణంగా ఇటీవల వేసిన రహదారులు కూడా పూర్తిగా పాడవుతున్నాయి. గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు కలుగజేసుకుని భారీ వాహనాలను నియంత్రించాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అంతేకాకుండా మెయిన్‌రోడ్డు గుండా భారీ వాహనాలు వెళ్లడంతో పెద్దఎత్తున దుమ్ము, దూళి చెలరేగి రోడ్డుకి ఇరువైపులా ఉన్న ప్రజల ఆరోగ్యాలు పూర్తి పాడవుతున్నాయని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శరవేగంగా నిర్మాణ పనులు జరుగుతున్న ఆర్టీసీ కాంప్లెక్స్

రాజాం, నవంబర్ 8 ప్రభాతవార్త



రాజాం రైతు బజార్ సమీపంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ సమక్షంలో 10 ప్లాట్‌ఫారంలతో సుమారు కోటి 80 లక్షల నిధులతో గతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం విధితమే. కాని కొన్ని నెలలు గడిచినా శంకుస్థాపనకే తప్ప ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదు. ఇటీవల రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ పనులు ఊపందుకుని శరవేగంగా జరుగుతున్నాయి. ఈ విషయాన్ని కాంట్రాక్టర్ శ్రీనివాసరావును వివరణ కోరగా ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని నెల రోజుల్లో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ బోడ్రోతు శ్రీనివాసరావు ఛాలెంజ్ చేశారు. జరుగుతున్న ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఆర్టీసీ ఈడీ సి.రవికుమార్, ఈఈ కె.వెంకటరాజు దగ్గరుండి పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# రేపు జిల్లా కలెక్టర్ పర్యటన

సంతకవిటి, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలో విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం మండల పర్యటనకు వస్తున్నట్లు తహశీల్దార్ రాజారావు తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. మండలంలో గల అన్ని శాఖల అధికారులు సిబ్బంది విధిగా హాజరు కావాలని సూచించారు. అలాగే సమస్యలపై చెప్పుకునేందుకు ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బ్రెడ్స్ ఆధ్వర్యంలో డ్రమ్ములు పంపిణీ

మెళియాపుట్టి, నవంబర్ 8 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో గొట్టిపల్లి, ఇలైపురం పంచాయతీల్లో బ్రెడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వారు సర్పంచ్ గొట్టిపల్లి ఆరుద్రమ్మ బ్రెడ్స్ కార్యకర్త ఎస్.అప్పన్న ఆధ్వర్యంలో గొట్టిపల్లి చిన్న సన్నాపురం రైతులకు జీడి, మామిడి మొక్కలు నీళ్ల పోయుటకు ఉచితంగా డ్రమ్ములు అందజేశారు. ప్రతి ఒక్క రైతు మొక్కలు చనిపోకుండా పెంచి వాటిపై ఆదాయం ఎక్కువ సంపాదించి మీ యొక్క జీవన విధానం మెరుగుపడేలా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జి.ఆరుద్ర, బ్రెడ్స్ కార్యకర్త ఎస్.అప్పన్న మరియు రైతులు పాల్గొన్నారు.

# టెక్కలి నుంచి తిరుపతికి పాదయాత్రతో బయలుదేరిన గురునాథ్ అన్న

టెక్కలి, నవంబర్ 8 ప్రభాతవార్త




టెక్కలి నుంచి తిరుపతికి పాదయాత్రతో బుధవారం బయలుదేరిన గురునాథ్ అన్న, గురునాథ్ అన్న ఇంటి దగ్గర మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కిల్లి రామ్మోహన్‌రావు, చింతాడ మంజు, గణపతి, శ్రీధర్‌రెడ్డి, బర్ల కార్తీక్, నూనెల సోమేష్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు పాల్గొన్నారు.

9-11Pg10:Layout 1 1/1/02 6:08 AM Page 1



# నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ విజయం



## 160 పరుగుల తేడాతో గెలుపు

## ఫోర్లతో విరుచుకు పడిన మలన్

హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త: మెగా టోర్నీలో వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన ఇంగ్లాండ్ జట్టుకు ఎట్టకేలకు ఓ విజయం దక్కింది. నెదర్లాండ్స్‌పై ఇంగ్లాండ్ విజయం సాధించింది. 160 పరుగుల తేడాతో గెలిచింది. బట్లర్ సేన నిర్దేశించిన 340 పరుగుల ఛేదనలో నెదర్లాండ్స్ 37.2 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. తెలుగు మూలాలు ఉన్న నెదర్లాండ్స్ మిడిలార్డర్ బ్యాటర్ తేజ నిడమనూరు 34 బంతుల్లో 41 పరుగులతో నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో మోయిన్ ఆలీ, అదిల్ రషీద్‌లు తలా మూడు వికెట్లు పడగొట్టారు. భారీ ఛేదనలో నెదర్లాండ్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగ లేదు. ఐదో ఓవర్లోనే ఆ జట్టు ఓపెనర్ మ్యాక్స్ ఔడౌడ్ 5 పరుగులతో వికెట్ కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ కొలిన్ అకర్‌మన్ డకౌట్ అయ్యాడు. వెస్లి బరెసి 37 పరుగులు, సిబ్రండ్ 33 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు.

ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. అయితే బరెసి రనౌట్ అవడంతో నెదర్లాండ్స్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. మహారాష్ట్రలోని పూణే వేదికగా బుధవారం జరిగిన వన్డే వరల్డ్ కప్ 40వ లీగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోరు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్, స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ సెంచరీతో నెదర్లాండ్స్ ఎదుట భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ వచ్చిన ఇంగ్లండ్ ఏడో ఓవర్లోనే తొలి వికెట్‌ను కోల్పోయింది. ఓపెనర్ జానీ బెయిర్ స్టో 15 పరుగులతో మరోసారి విఫలమయ్యాడు. కానీ మరో ఓపెనర్ డేవిడ్ మలన్ మాత్రం ఫోర్లతో విరుచుకుపడ్డాడు. వాన్ బీక్ వేసిన రెండో ఓవర్లోనే హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన మలన్ ఆర్యన్ దత్ వేసిన మూడో ఓవర్లో కూడా రెండు బౌండరీలు సాధించాడు. వాన్ బీక్ వేసిన 8వ ఓవర్లో మూడు బౌండరీలు బాదాడు. 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన మలన్ రెండో వికెట్‌కు జో రూట్ 35 బంతులు, 28 పరుగులు, 1 ఫోర్ చచేసి 85 పరుగులు జోడించాడు. డేవిడ్ మలన్ 74 బంతుల్లో 87 పరుగులు, 10 ఫోర్లు, 2 సిక్సర్లు చేశారు. అలాగే స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ 84 బంతుల్లో 108 పరుగులు, 6 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ కొట్టి 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి ఇంగ్లండ్ జట్టు 339 పరుగుల భారీ స్కోరు చేసింది. మలన్, స్టోక్స్‌తో పాటు, చివర్లో క్రిస్ వోక్స్ 45 బంతుల్లో 51 పరుగులు, 5 ఫక్షర్లు, ఒక సిక్స్ చేయడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేయగలిగింది. 20 ఓవర్లలో 130 పరుగులు, రెండు వికెట్లతో ఉన్న ఇంగ్లడ్ స్కోరు తర్వాత గాడితప్పింది. వాన్ బీక్ వేసిన 21వ ఓవర్లో తన ట్రేడ్ మార్క్ షాట్ రివర్స్ స్కూప్ ఆడబోయిన రూట్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు.హ్యారీ బ్రూక్ 11 పరుగులతో పాటు, కెప్టెన్ జోస్ బట్లర్ 5 పరులుతో అలా వచ్చి ఇలా వెళ్లారు. మోయిన్ ఆలీ 4 పరులు చేసి అదే దారిలో నడిచాడు. వరుసగా వికెట్లు కోల్పోవడంతో స్టోక్స్ కూడా ఆచితూచి ఆడాల్సి వచ్చింది. మరోపక్క 192 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను బెన్ స్టోక్స్ ఆదుకున్నాడు. ఏడో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్‌తో కలిసి ఏడో వికెట్‌కు 81 బంతుల్లోనే 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన స్టోక్స్ ఆ తర్వాత రెచ్చిపోయి ఆడాడు. ఆర్యన్ దత్ వేసిన 45వ ఓవర్లో 4,6,6,6తో 80 పరుగుల్లోకి వచ్చాడు. బస్ డే లీడె వేసిన 47వ ఓవర్లో 4, 6 కొట్టి 90 పరుగుల్లోకి వచ్చిన స్టోక్స్ మరుసటి ఓవర్లో బౌండరీ కొట్టి వరల్డ్ కప్‌లో తన మొదటి సెంచరీని సాధించాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్టోక్స్ తర్వాత 50 పరుగులు చేయడగానికి 20 బంతులే తీసుకోవడం గమనార్హం. వోక్స్ కూడా లీడె వేసిన 49వ ఓవర్లో 6, 4 కొట్టి 44 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. డచ్ బౌలర్లలో లీడె మూడు వికెట్లు తీయగా వాన్ బీక్, ఆర్యన్ దత్‌లు తలా రెండు వికెట్లు తీశాడు.

# ఐపిఎల్ బాటలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్

హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగాగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తన వైపునకు తిప్పుకునన ఐపీఎల్ విజయవంతం కావడానికి ఫ్రాంచైజీలు తమ సొంత నగరాలలో ఆడటమేనన్నది జగమెరిగిన సత్యం.

ఈనేపథ్యంలో భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి బంగారు బాతుగుడ్డులా మారిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) బాటలోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పయనించేందుకు సిద్ధమైంది. 16 సీజన్లుగా దేశ వ్యాప్తంగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తనవైపునకు తిప్పుకున్న ఐపీఎల్ విజయవంతం అయింది. గత ఏడాది ఐపీఎల్‌లో 10 జట్టు పాల్గొనగా హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగుళూరు, ఢిల్లీ, లక్నో, కోల్‌కతా, మొహాలీ, జైపూర్, అహ్మదాబాద్‌తో పాటు, రాజస్థాన్ ఆడిన పలు మ్యాచ్‌లో అస్సాంలోని గువహతిలో కూడా జరిగాయి. ఇప్పుడు ఇదే ఫార్ములా (హోం అండ్ అవే)ను డబ్ల్యూపీఎల్‌లో కూడా తీసుకువచ్చేందుకు బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో మొదలు కాబోయే రెండో సీజన్‌లో ముంబైతో పాటు, బెంగుళూరులో కూడా మ్యాచ్‌లను నిర్వహించే దిశగా బీసీసీఐ పావులు కదుపుతోంది.



# భారత్‌తో ఢీ కొట్టేది ఎవరు?

## ఆసక్తికరంగా మారిన ఫైనల్స్

## చివరి దశకు చేరిన వన్డే వరల్డ్ కప్

హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త: వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్‌తో తలపడేది ఎవరనేది ఆసక్తికరంగా మారింది. చివరి దశకు చేరిన వరల్డ్ కప్‌లో ఇప్పటికే రెండు జట్లు సెమీస్‌కు అర్హత సాధించగా, మరో రెండు బెర్తుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. వరల్డ్ కప్‌లో భారత్, దక్షిణాఫ్రికా ఇప్పటికే సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. లీగ్ దశలో 8 మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అయితే ప్రత్యర్థిగా ఎవరు ఎదురుపడతారనేది సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. మిగిలిన రెండు సెమీస్ బెర్తుల కోసం నాలుగు జట్లు పోటీలో నిలిచాయి. వాటి పరిస్థితిని అంచనా వేస్తే ఆస్ట్రేలియా సెమీస్‌కు చేరుకుంది. అయితే ఏ స్థానమనేది మిగిలిన మ్యాచ్‌లు, జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంది. ఇక వరల్డ్ కప్‌లో భారత్ తర్వాత మొదట్లో సాధికారికంగా ఆడిన జట్టు కివీస్. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో గెలిచి సెమీస్ వైపు పరుగులు తీసింది. కానీ ఆ తర్వాతే



న్యూజిలాండ్ బోల్తా పడింది. మళ్లీ నాలుగు ఓటములను చవిచూసి సెమీస్ బెర్తు కోసం పోరాడాల్సిన పరిస్థితిని తెచ్చుకుంది. ప్రస్తుతం 8 మ్యాచ్‌ల్లోన నాలుగేసి విజయాలు, ఓటములతో ఎనిమిది పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. చివరి మ్యాచ్ శ్రీలంకతో ఈ నెల 9వ తేదీన తలపడనుంది. ఇందులో గెలిచినా సెమీస్‌కు చేరుతుందనే నమ్మకం లేదు. పాక్, ఆఫ్గన్ తమ ఆఖరి మ్యాచ్‌ల్లో ఓడితేనే కివీస్ నాకౌట్ దశకు చేరుకుంటుంది. కివీస్‌కు ఓటమి ఎదురైతే మాత్రం సెమీస్‌పై ఆశలు వదులుకోవాల్సి ఉంటుంది. నెట్‌రన్‌రేట్ ప్రకారం బెర్త్ దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. పాకిస్తాన్ విషయానికి వస్తే ఇప్పటి వరకూ పాక్ జట్టు ఆడిన తీరును చూసిన తర్వాత సెమీస్ రేస్‌లో నిలుస్తుందని ఎవరూ భావించ లేదు. అందుకే పాక్‌ను ఎవరి అంచనాలకు అందని జట్టుగా భావిస్తుంటారు. ప్రస్తుత వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ 8 మ్యాచ్‌లలో 4 విజయాలు, మనో 4 ఓటములతో 8 పాయింట్లు సాధించింది. గత మ్యాచ్‌లో కివీస్‌పై అద్భుత విజయంతో నెట్‌రన్‌రేట్‌ను కూడా మెరుగుపరచుకుంది. తన చివరి మ్యాచ్ అయిన ఈ నెల 11వ తేదీన ఇంగ్లాండ్‌తో పాక్ తలపడనుంది. ఫామ్ పరంగా ఇంగ్లాండ్ అంత గొప్పగా ఏమీ లేదు. పాక్ భారీ విజయం సాధిస్తే మాత్రం సెమీస్‌లో బెర్తు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ ఓడినా చోటు కలిగివే చాన్స్ కూడా ఉన్నాయి. ఇతర జట్ల ఫలితాలు, రన్‌రేట్ కీలకంగా మారుతుంది. కాగా ఆఫ్ఘనిస్తాన్ విషయానికి వస్తే సంచలన విజయాలతో ఆఫ్గన్ జట్టు వరల్డ్ కప్ సెమీస్ రేసును రసవత్తరంగా చేసింది. ఇంగ్లాడ్‌ను ఓడించిన తర్వాత కివీస్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసిన ఆఫ్గన్ జట్టు వేగంగా పుంజుకుంది. వరుసగా పాకిస్థాన్, శ్రీలంక, నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీస్ రేస్‌లోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 3 ఓటములతో 8 పాయింట్లను సాధించింది. అయితే ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పొందింది. న్యూజిలాండ్, పాకిస్థాన్‌తో పోలిస్తే సెమీస్ అవకాశాలు ఆఫ్గన్‌కే కాస్త ఇబ్బందికరం. ఇక దక్షిణాఫ్రికాతో ఈ నెల 10వ తేదీన ఆఫ్గన్ జట్టు ఆడనుంది. ఇప్పటికే సంచలన విజయాలు సాధించిన ఆఫ్గన్ అలాంటి ప్రదర్శననే పునరావృతం చేసి ఒక్క మ్యాచ్ గెలిచినా సెమీస్‌కు చేరే అవకాశం దక్కుతుంది. ఆఫ్గన్ చివరి రెండు మ్యాచ్‌లను గెలిస్తే మాత్రం పాక్, న్యూజిలాండ్ ఇంటిముఖం పట్టాల్సిందే. కానీ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో భారత్ తొలి స్థానాన్ని ఎవరూ ఆక్రమించే అవకాశలు లేవు. రెండు, మూడు స్థానాల కోసం దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య తీవ్ర పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయి. నాల్గవ స్థానంలోకి ఎవరు వస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఇక సెమీస్‌లో తొలి స్థానంలో ఉన్న జట్టు నాలుగ స్థానంలో ఉన్న జట్టుతో ఆడనుంది. రెండో స్థానంలో ఉన్న జట్టు మూడో స్థానంలో ఉన్న జట్టుతో తలపడనుంది.

# వాణిజ్యం

# అదానీ ప్రాజెక్టులోకి యుఎస్ నిధులు

న్యూఢిల్లీ, నవంబరు 8: శ్రీలంక రాజధాని కొలంబోలో అదానీ గ్రూప్ అభివృద్ధి చేస్తోన్న నౌకాశ్రయానికి రుణం అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. అగ్రరాజ్యానికి చెందిన ఆర్థికాభివృద్ధి సంస్థ 'ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డిఎఫ్‌సి)' 533 మిలియన్ డాలర్లు ఇవ్వనుంది. భారత్‌లో అతి పెద్ద పోర్టుల నిర్వహణ సంస్థ 'అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ (ఎపిసెజ్)', శ్రీలంకకు చెందిన జాన్ కీల్స్ హోల్డింగ్స్, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కలిసి 'కొలంబో వెస్ట్ ఇంటర్నేషనల్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్(సిడబ్ల్యుఐటి)' అనే కన్సార్థియాన్ని ఏర్పాటు చేశాయి. సిడబ్ల్యుఐటియే పోర్టు అభివృద్ధిని చేపడుతోంది. తాజాగా అమెరికా డిఎఫ్‌సి ఈ సంస్థకే నిధులు అందచేయనుంది. ఇలా అదానీ గ్రూప్ చేపట్టిన ఓ ప్రాజెక్టుకు అమెరికా నిధులు అందచేయడం ఇదే తొలిసారి. దక్షిణాసియాలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవడం కోసమే అమెరికా ఈ నిర్ణయం తీసుకుందని నిపుణులు విశ్లేషిస్తుండడం విశేషం. కొలంబో పోర్టులోని డీప్‌వాటర్ షిప్పింగ్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధికి అమెరికా నిధులు అందచేస్తోందని, 'ఎపిసెజ్' ప్రకటించింది. శ్రీలంకలో ప్రైవేట్ రంగ వృద్ధికి ఈ నిధులు దోహదం చేస్తాయని పేర్కొంది. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు కావాల్సిన విదేశీ మారక నిల్వలూ సమకూరుతాయని తెలిపింది. స్మార్ట్, గ్రీన్‌పోర్టుల వంటి సుస్థిర మౌలిక వసతుల అభివృద్ధిలో అమెరికా, శ్రీలంక, భారత్‌ల సమన్వయం దీనితో మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడింది.



అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో కీలక ప్రాజెక్టులకు డిఎఫ్‌సి ఆర్థిక పరిష్కారాలను అందచేస్తుంటుంది. ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, మౌలిక వసతులు, వ్యవసాయం, చిరు వ్యాపారాలు, ఆర్థిక సేవలరంగానికి కావాల్సిన ఆర్థిక సాయం చేస్తుంటుంది. హిందూమహాసముద్రంలో కొలంబో పోర్టు అతిపెద్ద, అత్యంత రద్దీ నౌకాశ్రయం. 2021 నుంచి ఈ పోర్టు సామర్థ్యంలో 90శాతం వినియోగంలో ఉంది. తాజా ప్రాజెక్టు పూర్తయితే, 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతు రేవు అందుబాటులోకి వస్తుంది. ఫలితంగా 24వేల టిఇయుల భారీ కంటైనర్ వెసెల్స్ కూడా ఆగేందుకు సదుపాయాలు ఉంటాయి. డిఎఫ్‌సి నిధులను ఎపిసెజ్ సిఇఒ కరణ్ అదానీ స్వాగతించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీలంక వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో గణనీయ మార్పు వస్తుందని తెలిపారు.

## భారత్ వృద్ధి రేటింగ్‌ను సవరించిన ఫిచ్..



న్యూఢిల్లీ, నవంబరు 8: మాంద్యం పరిస్థితులు ప్రపంచాన్ని అంధకారంలోకి నెట్టేసినా, ఇండియా ఓ బ్రైట్ స్పాట్‌గా దూసుకుపోతోంది. అగ్రరాజ్యాలు కూడా వృద్ధిబాటలో డకౌట్ అవుతున్న వేళ భారత్ మాత్రం పరుగులు పెడుతోంది. ఇప్పటికే పలు సంస్థలు ఇండియా వృద్ధిపై సానుకూల దృక్పథాన్ని కనబరిచాయి. తాజాగా భారత్‌పై ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ తన అంచనాలను విడుదల చేసింది. భారత్ మిడ్-టర్మ్ వృద్ధి అంచనాలను రేటింగ్ సంస్థ ఫిచ్ అప్‌డేట్ చేసింది. గతంలో ఇచ్చిన 5.5 శాతం వృద్ధి రేటుకు మార్పులు జోడించింది. 70 బేసిస్ పాయింట్ల మేర పెంచి 6.2శాతానికి తీసుకెళ్లింది. అయితే ఇదే సమయంలో పొరుగు దేశం చైనా రేటింగ్‌ను మాత్రం దారుణంగా కట్ చేసింది. ఇండియా, మెక్సికోల వృద్ధిరేటు పట్ల తమకు నమ్మకం ఉందని ఫిచ్ ప్రకటించింది. దీంతో ఈ దేశాల రేటింగ్‌ను గణనీయంగా అప్‌గ్రేడ్ చేసింది. మెరుగైన మూలధన వ్యయం, లేబర్ రేషియో ఆధారంగా తన ఔట్‌లుక్‌ను మార్చుకున్నట్లు నివేదికలో పేర్కొంది. ఉపాధి రేటు, కార్మిక ఉత్పాదకత అంచనాలు, పని వయస్సు జనాభాలో పెరుగుదల ఇందుకు కారణాలుగా చెప్పింది. ఇదే సమయంలో వివిధ దేశాల రేటింగ్‌ను ఫిచ్ తగ్గించింది. చైనా వృద్ధి అంచనాను 5.3శాతం నుంచి 4.6శాతానికి, రష్యా 1.6నుంచి 0.8, దక్షిణ కొరియా 2.3 నుంచి 2.1, దక్షిణాఫ్రికా మునుపటి అంచనాను 1.2శాతం నుంచి ఒక శాతానికి కట్ చేసింది. సానుకూల సర్దుబాట్లు ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా ఏర్పడిన అనిశ్చితి, మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావం వెరసి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లను ప్రభావితం చేసినట్లు పేర్కొంది.

## ఎస్ఎఆర్ టెలివెంటర్స్ లిస్టింగ్ అదుర్స్

ముంబై, నవంబరు 8: ఎస్ఎఆర్ టెలివెంటర్స్ ఐపిఒ ఇన్వెస్టర్లకు తొలిరోజే భారీ లాభాలను అందించింది. వాస్తవంగా కంపెనీ ఇష్యూ ధర కంటే 91శాతం ప్రీమియం రేటు అయిన 105 రూపాయల వద్ద ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో స్టాక్ అరంగేంట్రం చేసింది. వాస్తవానికి కంపెనీ తన షేర్ ధరను ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం రూ.55గా నిర్ణయించింది. అయితే లిస్టింగ్ ముందు కూడా కంపెనీ షేర్ ధర 96శాతం గ్రేమార్కెట్ ప్రీమియం కలిగి ఉంది.గ్రేమార్కెట్ అంచనాలకు అత్యంత దగ్గరగా బలమైన ప్రవేశాన్ని ఎస్ఎఆర్



టెలివెంటర్స్ నమోదు చేసింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన ఇన్వెస్టర్ల సంపద అమాంతం రెండింతలైంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి 24.75 కోట్ల రూపాయలను సమీకరించింది. నవంబరు 1న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరచుకున్న ఐపిఒ నవంబరు 3న ముగిసింది. దీని కోసం కంపెనీ ప్రైస్ బ్యాంకు రూ.52-55గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఎస్ఎఆర్ టెలివెంటర్ ఇష్యూ 2678 సార్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. ఇష్యూ సైజు 32.28 లక్షల షేర్లు మాత్రమే ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్ల నుంచి 86.38 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 715 సార్లు, రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 222 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాల కంటే 77 రెట్లు దరఖాస్తులను అందుకుంది. తాజాగా సమీకరించిన సొమ్మును కంపెనీ 5జి/4జి టవర్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం ఉపయోగించనుంది. అలాగే రుణాల చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని చూస్తోంది.

## గోల్డ్ బాండ్లలో పెట్టుబడితో భారీ రిటర్న్స్!

న్యూఢిల్లీ, నవంబరు 8: ఆర్‌బిఐ తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్లలో తొలి విడతలోనే ఇన్వెస్ట్ చేసిన వారికి అదిరిపోయే లాభాలు రానున్నాయి. దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని 2015 నవంబర్‌లో ఆర్‌బిఐ తీసుకొచ్చిన విషయం విదితమే. 8యేళ్ల కాలపరిమితితో వస్తున్న ఈ బాండ్ల గడువు ఈ యేడాది నవంబరు 30తో ముగియనుంది. ప్రస్తుతానికి బాండ్ల మెచ్యూరిటీపై ధరలను నిర్ణయించనప్పటికీ, ప్రస్తుత బంగారం ధర వద్ద లెక్కిస్తే మంచి ప్రతిఫలం లభించే అవకాశం ఉంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ ఈ గోల్డ్ బాండ్లను జారీచేస్తుంటుంది. ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ తేదీలను ప్రకటిస్తుంది. గ్రాము ధర నిర్ణయించేందుకు సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇప్పుడు మెచ్యూరిటీ విషయంలోనూ సూత్రం వర్తించనుంది. 2015 నవంబర్‌లో తొలి విడత గోల్డ్ బాండ్లను జారీచేసినప్పుడు గ్రాము ధరను రూ.2,684గా నిర్ణయించారు. ప్రస్తుతం అంతర్జాతీయ ధరలు అధికంగా ఉన్నాయి. దీపావళి సాధారణంగానే దేశీయంగా బంగారం ధరలు అధికంగా ఉంటాయి. ఆ లెక్కన 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారం ధర గ్రాము రూ.6వేలు పైనే ఉండనుంది. నవంబరు 30న మెచ్యూర్ అయ్యే బాండ్లకు గాను ఆర్‌బిఐ నెలాఖరును ధర నిర్ణయించనుంది. ఆ లెక్కన దాదాపు డబుల్ కంటే ఎక్కువే రిటర్న్లు రానున్నాయి. సావరిన్ గోల్డ్ బాండ్లలో 8 యేళ్ల క్రితం ఓ లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసి ఉంటే, ప్రస్తుత అంచనా ప్రకారం రూ.2.20 లక్షలపైనే ప్రతిఫలాన్ని అంచనా వేయొచ్చు. అంటే దాదాపు 120 శాతం ప్రతిఫలం లభిస్తుంది. యేడాదికి వార్షిక సమ్మిళిత వృద్ధిరేటు 10శాతానికిపైనే గిట్టుబాటు అవుతుంది. దీనికి గోల్డ్ బాండ్లపై ఇచ్చే వడ్డీ అదనం. యేటా 2.50 శాతం నామమాత్రం వడ్డీని బాండ్ల కొనుగోలుపై ఆర్‌బిఐ చెల్లిస్తుంది. అంటే సగటున 12-13 శాతం వృద్ధితో ప్రతిఫలం పొందొచ్చు. ఒకవేళ గోల్డ్ బాండ్లలో ఇన్వెస్ట్ చేయాలంటే షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపు పొందిన స్టాక్ ఎక్చేంజీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన తేదీలను ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, నవంబరు 8: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా దాదాపు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 33.21 పాయింట్లు పుంజుకుని 64,975.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.80 పాయింట్లు పెరిగి 19,443.50 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.28 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఐటిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్తాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



సెప్టెంబరు త్రైమాసికంలో ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ఏకీకృత నికర లాభం ఆరింతలు పెరిగి రూ.850.9 కోట్లకు చేరింది. ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.1,474.7 కోట్ల నుంచి రూ.3,256 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు బుధవారం 5.01శాతం పెరిగి రూ.830.60 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో జెన్‌సోల్ ఇంజినీరింగ్ స్టాండలోన్ నికర లాభం రెండింతలకు పైగా పెరిగి రూ.16కోట్లకు చేరింది. క్రితం యేడాదితో పోలిస్తే ఆదాయం రూ.80.29 కోట్ల నుంచి రూ.201 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు 3.80శాతం పెరిగి రూ.827 వద్ద నిలిచింది.

## ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్

న్యూఢిల్లీ, నవంబరు 8: దేశంలో సేంద్రియ ఉత్పత్తులను పండించే వారి కోసం నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్‌ను ప్రారంభించినట్లు కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా బుధవారం ఎన్‌సిఒఎల్‌లో భాగంగా ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్‌ను అమిత్ షా విడుదల చేశారు. త్వరలో ఇది భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా నమ్మకమైన బ్రాండ్‌గా మారుతుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఒఎల్ లోగో, వెబ్‌సైట్‌ను విడుదల చేసి, ఐదు సహకార సంఘాలకు ఎన్‌సిఒఎల్ ధ్రువ పత్రాలను అందచేశారు. 'భారత్ ఆర్గానిక్స్ బ్రాండ్ ద్వారా సేంద్రియ పద్ధతిలో పండించిన కందిపప్పు, శనగ పప్పు, పంచదార, రాజ్మా, బాస్మతి బియ్యం, సోనామసూరి బియ్యంలను విక్రయిస్తారు. డిసెంబర్ నాటికి ఈ బ్రాండ్ కింద మరో 20 ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొస్తాం. మదర్ డెయిరీ సఫల్ అవుట్‌లెట్లతో పాటు, ఆన్‌లైన్‌లో భారత్ ఆర్గానిక్స్ ఉత్పత్తులను కొనుగోలు చేయొచ్చు. క్రమంగా ఈ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తాం. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన లాభాల్లో 50శాతం నేరుగా వాటిని పండించిన వారి ఖాతాలకు బదలీ అవుతాయి' అని అమిత్ షా తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో 749 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2020 నాటి డేటా ప్రకారం సేంద్రియ వ్యవసాయం చేసే దేశాల్లో భారత్ నాలుగో స్థానంలో ఉంది. భారత్‌లో 27 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2022-23 గణాంకాల ప్రకారం భారత్‌లో యేటా 29 లక్షల టన్నుల సేంద్రియ ఉత్పత్తులను పండిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.